శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవాలయం

రవ్వలకొండ,బనగానపల్లి-518124,ఆంధ్రప్రదేశ్



# శ్రీ పావన నరసింహ విశిష్ట మణిమాల

రచనా సహకారం
విశిష్ట

సమర్పకులు
బాలిశెట్టి పావన నరసింహమూర్తి
ఆలయ వ్యవస్థాపకులు & అర్చకులు

శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవాలయం
రవ్వలకొండ,బనగానపల్లి-518124,ఆంధ్రప్రదేశ్

# శ్రీ పావన నరసింహ విశిష్ట మణిమాల

రచనా సహకారం
విశిష్ట

First Edition: July2020

**Sri Balisetty Pavana Narasimha Murthy**
**Publisher**

All Rights @ Publisher

**Powered by**
**Pothi**
**www.pothi.com**

# శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవాలయం
## రవ్వలకొండ,బనగానపల్లి-518124,ఆంధ్రప్రదేశ్

# శ్రీ పావన నరసింహ విశిష్ట మణిమాల


| వ.నం. | విషయము | పుట నం. |
|---|---|---|
| 1 | శ్రీ పావన నరసింహ స్వామి విశిష్ట ప్రాత:కాల ప్రార్థన | 4 |
| 2 | శ్రీ పావన నరసింహ స్వామి మేలుకొలుపు | 5-7 |
| 3 | శ్రీ పావన నరసింహస్వామి విశిష్ట క్షమాపణ ప్రార్థన | 8 |
| 4 | రవ్వలకొండ శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి స్వాతి మనోభీష్ట విశిష్ట పూజావ్రతం | 9-55 |
| 5 | రవ్వలకొండ శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి -విశిష్ట సగుణమంజరి | 56-74 |
| 6 | శ్రీ పావన నరసింహ స్వామి విశిష్ట నామావళి | 75-80 |
| 7 | శ్రీ పావన నరసింహ- విశిష్టాష్టకం | 81 |
| 8 | శ్రీపావన నరసింహ విశిష్టామృతము (ప్రథమ భాగము) | 82-106 |
| 9 | శ్రీ పావన నరసింహ స్వామి విశిష్ట స్తుతి మాల | 107-121 |
| 10 | శ్రీనృసింహా నవగ్రహ విశిష్టా మణిపూస | 122-126 |
| | | |

# శ్రీ పావన నరసింహస్వామి విశిష్ట ప్రాత:కాల ప్రార్ధన

**( ఉదయము లేస్తూనే పడకపైననే యీ ప్రార్ధన చేసుకోవాలి)**

**సమస్త సృష్టికి ఆధారభూతమైన శ్రీహరి అవతారా! రవ్వలకొండ పావన నరసింహా! చెంచులక్ష్మీ సమేతా!**

**గడచిన దినము వరకు నన్ను నా కుటుంబాన్ని సర్వ ఆపదముల నుండి కాచి కాపాడినందుకు సదా కృతజ్ఞతాభివందనములు.**

**నాకు యీ జీవితాన్ని యిచ్చిన దయామయా! యీ నూతన దినము నీ సేవలో తరించునట్లు, నా విధి నిర్వహణలో ఏలాంటి ఒడిదుడుకులు, ఆటంకములు లేకుండ సాఫీగా మా జీవితం సాగునట్లు, సర్వవేళల నీ దర్శన భాగ్యము అనుగ్రహించు తండ్రీ!**

**సమస్తా లోకా సుఖినోభవంతు**

**ఓం శాంతి: శాంతి: శాంతి:**



# శ్రీ పావన నరసింహ స్వామి మేలుకొలుపు

మేలుకో మేలుకో మేలుకో

ఓం నరహరి మేలుకో శ్రీ నరహరి మేలుకో

జయజయ నరసింహా మేలుకో

మేలుకో శ్రీ నరహరి మేలుకోవయ్యా

మేలుకో మా నరహరి మేలుకోవయ్యా

రవి రేడు నీకోసమే వేగిరమై

ఇల ఉదయించేను మేలుకో

బవబంద సంసార సాగరము ఈదంగా

రవ్వలకొండ వాసా మేలుకో  రవ్వలకొండ వాసా మేలుకో

ఓం నరహరి శ్రీనరహరి జయజయ నరహరి

ఓం నరహరి శ్రీనరహరి జయజయ నరహరి

మహా ప్రళయ వేళ నావపై దాటింప

మీనావతార మేలుకో

నీ కరుణ వీక్షణాల ధరణి పులకించగా

శ్రీకూర్మ రూపా మేలుకో

ఓం నరహరి శ్రీనరహరి జయజయ నరహరి
ఓం నరహరి శ్రీనరహరి జయజయ నరహరి

జగము నేలుకోవాలి నీలీల చూపాలి
ప్రహ్లాద వరదా మేలుకో
జగము మేలుకోరాలి ఇల మేలుకోవాలి
నరహరి మేలుకో శ్రీహరి మేలుకో

ఓం నరహరి శ్రీనరహరి జయజయ నరహరి
ఓం నరహరి శ్రీనరహరి జయజయ నరహరి

సృష్టి స్థితి లయ కారణా నీచెంత చేరాము
పరమాత్మ స్వరూప మేలుకో
నీ మూర్తి సేవకై నీ ముంగిట నిలిచాము
మహాశక్తి రూపా మేలుకో

ఓం నరహరి శ్రీనరహరి జయజయ నరహరి
ఓం నరహరి శ్రీనరహరి జయజయ నరహరి

అనంతము నీవు అనంతమై నీవు
అనంత రూపా మేలుకో

జగమంత వెలగంగా నీ శోభా

శోభనాద్రి మేలుకో శోభనాద్రి మేలుకో

ఓం నరహరి శ్రీనరహరి జయజయ నరహరి

ఓం నరహరి శ్రీనరహరి జయజయ నరహరి

భక్తులను పలురీతుల కాపాడను

భక్త వరదా మేలుకో

భక్తులు నీతో భాషింప సిద్ధమవ్వంగా

భక్త హృదయా మేలుకో

ఓం నరహరి శ్రీనరహరి జయజయ నరహరి

ఓం నరహరి శ్రీనరహరి జయజయ నరహరి

చెంచులక్ష్మీ సమేత నిను చూడగా

నేలమఠం బ్రహ్మాన్న కొండ చేరాడు

యాగంటి బసవయ్యా రంకె లేశాడు

అర్ధనారీశ్వరుడు వేడుకతొవున్నాడు

వేడుకతో వున్నాడు

ఓం నరహరి శ్రీనరహరి జయజయ నరహరి

ఓం నరహరి శ్రీనరహరి జయజయ నరహరి

# శ్రీ పావన నరసింహస్వామి విశిష్ట క్షమాపణ ప్రార్థన

**(ప్రతిరోజు నిద్రించే సమయములో ఈ ప్రార్థన చేయాలి)**

**రవ్వలకొండ శ్రీ చెంచులక్ష్మీ సమేత పావన నరసింహస్వామీ!**

**ఉదయము మొదలు రాత్రి పరుండు వరకు ఎన్నో కార్యాలు మంచో చేడో చేసివుంటాను తండ్రీ! అందులో తెలిసో తెలియకో కొంత అకృత్యము జరిగివుంటుంది.పరిహారంగా ఈ దాసుడిని నీ విశిష్ట నామావళీ పఠనము చేయునట్లు శిక్షించి క్షమించు స్వామీ!**

**ఈ దేహము నీవు యిచ్చినదే, యిందులో నయనము ప్రదానము. చూడరాని దృశ్యాలు చూసివుంటాను. అలగే చేవులతో వినరాని మాటలు విని వుంటాను.కాళ్ళు,చేతులతో కూడా చెడు జరిగివుంటుంది తండ్రీ! ఈ దోష పరిహారము కొరకు నీ విశిష్ట సగుణ మంజరి పారాయణము చేయునట్లు దండించు స్వామీ!**

**రజో,తమోగుణాల వల్ల కోపతాపలవలన అనరాని మాటలు యీ నోటితో పలికివుండవచ్చును తండ్రీ! సత్వగుణాలు నాలో పెంపొందేలా నీ విశిష్టామృతము గ్రోలునట్లు దీవించు స్వామీ!సర్వదోష నివారణకు ప్రతి రోజు నీ దివ్యమంగళ దర్శనముతో పాటు ప్రతి స్వాతి నక్షత్రము నీ విశిష్ట మనోభీష్ట పూజ గావించునట్లు అనుగ్రహించు తండ్రీ! నరసింహా!**

**సమస్తా లోకా సుఖినోభవంతు**

**ఓం శాంతి: శాంతి: శాంతి:**

# రవ్వలకొండ

శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మీ సమేత పావన నరసింహస్వామి

# స్వాతి మనోభీష్ట పూజా వ్రతం

యాపర్ల లక్ష్మీనారాయణ రెడ్డి బాలిశెట్టి నరసింహమూర్తి



శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పావననరసింహస్వామి స్వయంభూ పుణ్యక్షేత్రము

పావన నరసింహస్వామి కాలని,రవ్వలకొండ,బనగానపల్లె-518124 కర్నూలు జిల్లా (A.P)

# పూజా విదానము

1. ప్రతి నెలలొ వచ్చు స్వాతి, స్వామివారికి ప్రీతికరమైనది. కావున స్వాతి రోజు ప్రారంబించడము మంచిది. స్వాతి రోజు వీలుకాని వాళ్ళు మీకు ఇష్టమైన రోజు ప్రారంభించుకోవచ్చును.

2. ఈ పూజను మీరే మీ ఇంటిలో స్వయంగా ఆచరించ వచ్చును.

3. ఈ పూజను ఎవరైన చేయవచ్చును. కుల మత తారతమ్యాలు లేవు. లింగభేదము లేదు. దంపతులు ఇద్దరికి వీలుకానపుడు ఇద్దరిలో ఎవరో ఒకరు యీ పూజా కార్యక్రమము చేయవచ్చును. పెళ్ళికానివారు కూడ అర్హులు. వృద్ధులు, పురుషులు, స్త్రీలు,16 సంవత్సారాల వయస్సు దాటిన పిల్లలుకూడ ఆచరించవచ్చును.

4. పూజ నిర్వహించుకునే రోజు మాత్రము మధ్యము, మాంసము, జూదము,వీలైతే వినొదకార్యక్రమలకు (సినిమా,టి.వి.మొదలగునవి) దూరంగా ఉండాలి.అలగే దాంపత్య సుఖానికి దూరంగా వుండాలి.

5. ప్రతి పూజకు ఒక పుస్తకము ( జిరక్స్ కాపీ అయిన పరవా లేదు) తప్పనిసరిగా దానము చేయాలి.మీకు కుదురితే ఎక్కువ పుస్తకాలు కూడ దానము చేయవచ్చును.

6. ఈ పూజను మీ మనొభీష్టము నెరవేరే వరకు ఆచరించ వలెను. . తప్పకుండ మీ సంకల్పము నెరవేరుతుంది.

7 . ప్రతి స్వాతికి ఒక అధ్యాయము తప్పక పారాయణం చేయాలి. మీకు కుదిరితే అన్ని అధ్యాయలు పారాయణం చేయవచ్చును. అలా 11 స్వాతులు యీ పూజ కార్యక్రమము నిర్వహించాలి.

8 . ఈ పూజ ఎలా? ఆచరించుకోవాలో తెలిసికొనుటకు ఈ క్రింది వారిని సంప్రదించవచ్చును.

యాపర్ల పద్మావతి

ప్లాటు నం: బి-59,స్కంద హిల్స్ ,దిన్నె దేవరపాడు పోస్టు

కర్నూలు - 518002 : 9885626478

## పూజకు కావలసిన పూజా సామాగ్రి

1.పూజా పుస్తకము

2.స్వామివారి పటము

3.మీ కులదేవతల పటాలు/ప్రతిమలు కూడ ఉంచుకోవచ్చును.

4.శుభమైన వస్త్రము (దేవతల పటాలు,పూజా సామాగ్రి పెట్టుకొనుటకు)

5.పటాలకు సరిపడు పూలమాల మరియు విడిపూలు

6.దక్షిణ

7.ధీపం కుందు,వత్తులు,నూనె,అగరత్తులు మరియు కర్పూరము

8.టెంకాయ మరియు అరటి పండ్లు

9.దానము యివ్వడానికి ఒక పుస్తకము.

10.నైవేధ్యము (మీకు ఇష్టమైన ఏదైనా సరే)

# పూజ ప్రారంభము

ఇక పూజ ప్రారంబించుకుందాము. ముందుగా పైన తెల్పిన ప్రకారము పూజకు కావలసిన సామగ్రి సిద్ధంగా వున్నాయో లేవో ఒకసారి తనిఖీ చేసుకోవాలి. తర్వాత ముందుగా శుభ్రమైన వస్త్రము పరచి పటాలను ఉంఛండి. పటాలకు కుంకుమ లేదా చందనము బొట్లు పెట్టండి. పూలమాల వేసి,ధీపము వెలగించండి. అగరబత్తీలు కూడా వెలిగించండి. విడిపూలు అష్టోత్తరశతనామావళికి సిద్ధముగా ఉఒచుకోండి.అరటి పండ్లు పెట్టండి. నైవేధ్యము సిద్ధముగా ఉంచుకోండి . ఇప్పుడు పూజ ప్రార్ధనతో ప్రారంభించుకుందాము.

## ప్రార్థన

శుక్లాం భరదరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం,

ప్రసన్న వదనం ద్యాయేత్ , సర్వ విఘ్నోప శాంతయే .

అగజానన పద్మార్కం, గజానన మహర్నిశం ,

అనేక దంతం భక్తానాం, ఏకదంతం ఉపాస్మహే

(తెల్లని వస్త్రములతో అంతటా వ్యాపించిన వాడై, చంద్రుని వంటి ప్రకాశం కలవాడై,నాలుగు భుజములు(చేతులు) కలవాడై, ప్రసన్నమైనటువంటి ముఖముకలవాడిని ధ్యానించుచున్నాము. నాయకత్వం లేని మాకు నాయకుడిపై మమ్ములను నడిపించు. కొన్ని కోట్లజీవరాశులు భక్తితో ఏక దంతుడవైన నిన్ను ఉపాసన చేయుచున్నాము)

శ్లో|| ఏకేన చక్ర మపరేణ కరేణ శంఖ –
మన్యేన సిన్దు తనయా మవ లంబ్య తిష్ఠన్
వామేతరేణ వరదాభయ పద్మచిహ్నం –
లక్ష్మీ నృసింహ ! మమ దేహి కరావలమ్బమ్ ||

(ఓ దేవా! చతుర్భుజుడవగు నీవు ఒక చేత శంఖమును, ఒకచేత చక్రమును, ఒక చేత లక్ష్మీ దేవిని ధరించి, ఒక కుడి చేతితో అభయము నిచ్చుహస్తముద్రను దాల్చి యుందువు. అట్టి మహనీయుడవగు నృసింహ దేవా! చేయూతనోసగి నన్ను కాపాడుము)

శ్లో|| సంసార యోగి సకలే ప్సిత నిత్యకర్మ
సంప్రాప్య దుఃఖ సకలన్ద్రియ మృత్యునాశ -
సఙ్కల్ప సింధు తనయాకు చ కు ఙ్క మాఙ్క !
లక్ష్మీ నృసింహ ! మమ దేహి కరావలమ్బమ్ ||

( ఓ దేవా! లేనిపోని కోరికలకు సంసారమే కారణము. ఆ కోరికలు నేరవేరుటకై నిత్యమూ ఏవో చేయవలసి వచ్చుచున్నది. అందువలన నీవు సంకల్పించినచొ అవి అన్నియు నశించును. లక్ష్మీ దేవి యొక్క కుచ కుంకుమచే చిహ్నితమగు వక్ష స్థలముకల నృసింహదేవా! నా సంసార బాధలను పోగొట్టి నన్ను రక్షింపుము.)

సత్యజ్ఞాన శివస్వరూప మమలమ్ క్షీరాబ్ధి మధ్యస్థితం
యోగారూఢ మతిప్రసన్న వదనమ్ భూషా సహస్రోజ్వలమ్|
త్ర్యక్షం చక్ర పినాక సాభయ వరాన్విభ్రాణమర్కచ్ఛవిమ్
ఛత్రీభూత ఫణీన్ద్ర మిన్దు ధవళమ్ లక్ష్మీనృసింహం భజే||

## సంకల్పం

మీరు దేని విషయమై ఈ పూజచేయుటకు సంకల్పించుకున్నారో -ఆ కోరికలు భక్తి,శ్రద్ధలతో స్వామికి విన్నవించుకోవాలి.మీ సంకల్పము నెరవేరేవరకు ప్రతి స్వాతికి యీ సంకల్పమే విన్నవించుకోవాలి. సంకల్పము మార్చకండి. వీలైతే ఒక పేపరుమీద రాసి వుంచుకోండి

## ధ్యానము

స్వామివారిపై దృష్టిని కొద్దిక్షణాలు నిలిపి కళ్ళుమూసుకొని స్వామివారిని రెండు నిమిషాలు ధ్యానము చేయాలి. తర్వాత మెల్లగా కళ్ళు తెరచిస్వామిని దర్శించుకొని నమస్కరించాలి.

స్వామి అష్టోత్తర శతనామావళి శ్రద్ధతో ఆచరించాలి. ప్రతి నామానికి ఒక పుష్పము(పూలు లేని యడల ఒక అక్షింత) స్వామివారి పాదాలపైన మాత్రమే ఉంచాలి. పూజ ముగిసిన తర్వాత యీ పూలను పారవేయకుండ మీ గృహము నందు దుష్టశక్తులు రాకుండ చల్లుకోండి

# శ్రీ నరసింహ స్వామి అష్టోత్తర శతనామావళి

**(ప్రతి నామానికి ఒక పువ్వు స్వామివారి పాదాల చెంతనుంచాలి)**

**ఓం నారసింహాయ నమః**

**ఓం మహాసింహాయ నమః**

**ఓం దివ్య సింహాయ నమః**

**ఓం మహాబలాయ నమః**

**ఓం ఉగ్ర సింహాయ నమః**

**ఓం మహాదేవాయ నమః**

**ఓం స్తంభజాయ నమః**

**ఓం ఉగ్రలోచనాయ నమః**

**ఓం రౌద్రాయ నమః**

**ఓం సర్వాద్భుతాయ నమః || 10 ||**

**ఓం శ్రీమతే నమః**

**ఓం యోగానందాయ నమః**

**ఓం త్రివిక్రమాయ నమః**

**ఓం హరయే నమః**

**ఓం కోలాహలాయ నమః**

**ఓం చక్రిణే నమః**

**ఓం విజయాయ నమః**

**ఓం జయవర్ణనాయ నమః**

ఓం పంచాననాయ నమః

ఓం పరబ్రహ్మణే నమః || 20 ||

ఓం అఘోరాయ నమః

ఓం ఘోర విక్రమాయ నమః

ఓం జ్వలన్ముఖాయ నమః

ఓం మహా జ్వాలాయ నమః

ఓం జ్వాలామాలినే నమః

ఓం మహా ప్రభవే నమః

ఓం నిటలాక్షాయ నమః

ఓం సహస్రాక్షాయ నమః

ఓం దుర్నిరీక్షాయ నమః

ఓం ప్రతాపనాయ నమః ||30 ||

ఓం మహాదంష్ట్రాయుధాయ నమః

ఓం ప్రాజ్ఞాయ నమః

ఓం చండకోపినే నమః

ఓం సదాశివాయ నమః

ఓం హిరణ్యక శిపుధ్వంసినే నమః

ఓం దైత్యదానవ భంజనాయ నమః

ఓం గుణభద్రాయ నమః

ఓం మహాభద్రాయ నమః

ఓం బలభద్రకాయ నమః

ఓం సుభద్రకాయ నమః || 40 ||

ఓం కరాళాయ నమః

ఓం వికరాళాయ నమః

ఓం వికర్త్రే నమః

ఓం సర్వర్త్రకాయ నమః

ఓం శింశుమారాయ నమః

ఓం త్రిలోకాత్మనే నమః

ఓం ఈశాయ నమః

ఓం సర్వేశ్వరాయ నమః

ఓం విభవే నమః

ఓం భైరవాడంబరాయ నమః || 50 ||

ఓం దివ్యాయ నమః

ఓం అచ్యుతాయ నమః

ఓం కవయే నమః

ఓం మాధవాయ నమః

ఓం అధోక్షజాయ నమః

ఓం అక్షరాయ నమః

ఓం శర్వాయ నమః

ఓం వనమాలినే నమః

ఓం వరప్రదాయ నమః

ఓం అధ్భుతాయ నమః || 60 ||

ఓం భవ్యాయ నమః

ఓం శ్రీవిష్ణవే నమః

ఓం పురుషోత్తమాయ నమః

ఓం అనఘాస్త్రాయ నమః

ఓం నఖాస్త్రాయ నమః

ఓం సూర్య జ్యోతిషే నమః

ఓం సురేశ్వరాయ నమః

ఓం సహస్రబాహవే నమః

ఓం సర్వజ్ఞాయ నమః

ఓం సర్వసిద్ధ ప్రదాయకాయ నమః || 70 ||

ఓం వజ్రదంష్ట్రయ నమః

ఓం వజ్రనఖాయ నమః

ఓం మహానందాయ నమః

ఓం పరంతపాయ నమః

ఓం సర్వమంత్రైక రూపాయ నమః

ఓం సర్వమంత్ర విధారణాయ నమ:

ఓం సర్వతంత్రాత్మకాయ నమః

ఓం అవ్యక్తాయ నమః

ఓం సువ్యక్తాయ నమః

ఓం భక్త వత్సలాయ నమ: || 80 ||

ఓం వైశాఖ శుక్ల భూతోత్థాయ నమః

ఓం శరణాగత వత్సలాయ నమః

ఓం ఉదార కీర్తయే నమః

ఓం పుణ్యాత్మనే నమః

ఓం మహాత్మనే నమ:

ఓం దండ విక్రమాయ నమః

ఓం వేదత్రయ ప్రపూజ్యాయ నమః

ఓం భగవతే నమః

ఓం పరమేశ్వరాయ నమః

ఓం శ్రీ వత్సాంకాయ నమః || 90 ||

ఓం శ్రీనివాసాయ నమః

ఓం జగద్వ్యాపినే నమః

ఓం జగన్మయాయ నమః

ఓం జగత్పాలాయ నమః

ఓం జగన్నాధాయ నమః

ఓం మహాకాయాయ నమః

ఓం ద్విరూపభ్రుతే నమః

ఓం పరమాత్మనే నమః

ఓం పరజ్యోతిషే నమః

ఓం నిర్గుణాయ నమః || 100 ||

ఓం నృకేసరిణే నమః

ఓం పరతత్త్వాయ నమః

ఓం పరంధామ్నే నమః

ఓం సచ్చిదానంద విగ్రహాయ నమః

ఓం లక్ష్మీనృసింహాయ నమః

ఓం సర్వాత్మనే నమః

ఓం ధీరాయ నమః

ఓం ప్రహ్లాద పాలకాయ నమః || 108 ||

ఓం లక్ష్మీనరసింహ అష్టోత్తర శతనామావళి సంపూర్ణం

# పారాయణం

*అష్టోత్తర శతనామావళి పూర్తి అయిన తర్వాత ఇక్కడ స్వామి వారి స్వాతి కథలు పారాయణం చేయాలి. ప్రతి స్వాతికి ఒక కథ చొప్పున పారణం చేయవచ్చు. లేదా మీ వీలును బట్టి అన్ని కథలు కూడ పారాయణము చేయవచ్చును. కాని ప్రతి స్వాతీకి ఒక కథను శ్రద్ధగ,ఏకాగ్రతతో చేయండి. ఫలితం త్వరగా లభిస్తుంది.

*స్వాతి పారాయణం పూర్తి అయిన తర్వాత ఈ పూజా కార్యక్రమము తప్పకుండచేయాలి మరియు పాఠించాలి. అప్పుడే పూజాఫలము దక్కుతుంది.

# సంకీర్తన

" ఓం నమో నారాయణాయ"

అనే మంత్రాన్ని రెండు నిమిషాలు జపించుకోవాలి

(భగవన్నామ స్మరణ చేసేటపుడు భావం భగవంతునిపై ఉండేలా చూసుకోవాలి. నామమునకు తగిన రూపం ప్రత్యక్షం కావాలి. అంతేకాని నోటితో నామము పలుకుతూ మనసులో ఏవో ఆలోచనలు చేస్తుంటే అది స్మరణ అనిపించుకోదు. ఇలా ఎంత సమయం చేసినప్పటికీ ఏ కొంచెం కూడా ప్రయోజనం లేదు. రేడియో ఉంటుంది చూడండి, దానికో టేపు వేస్తే చక్కగా పాడుతూ ఉంటుంది. అంత మాత్రమున ఆ పాటలకు భగవంతుడు కదలి వస్తాడా!? మనం నేడు రేడియో మాదిరిగానే చేస్తున్నాం కనుకనే అనుగ్రహాన్ని అందుకోలేకపోతున్నాం. భగవంతుడు బాహ్య ఆడంబరములకు లొంగేవాడు కాదు. ఆయనకు భావమే ప్రధానం. భావం సరిగా ఉన్నపుడే ఆయన పలుకుతాడు. ప్రార్థనకు సమాధానమిస్తాడు.)

నైవేధ్యము

నైవేధ్యము స్వామివారికి సమర్పించి టెంకాయ కొట్టండి

# నీరాజనము (హారతి)

ఈ హారతి పాటతో యీ రోజు పూజకార్యక్రమము సమాప్తము అవుతుంది. మనస్సును ప్రశాంతముగా ఉంచుకొని భగవన్నామతో మీమీ దైనందిన కార్యక్రమాలు చేసుకోండి. తప్పక మీ మనోభీష్టం ఫలిస్తుంది

(కర్పూరముతోగాని నూనెవత్తులతోగాని హారతి యివ్వవచ్చును)

మంగళం జయమంగళం

మంగళం శుభమంగళం

శ్రీనరసింహునికి జయమంగళం

మా తండ్రీ శ్రీ నరహరికి శుభమంగళం

మా అమ్మ చెంచులక్ష్మికి నిత్యమంగళం

నిత్యం కొలిచే దైవం శ్రీ  హరికి

మంగళం జయమంగళం

మంగళం శుభమంగళం

ఉగ్రనరసింహునిగ అవతరించితివి

హిరణ్యకశిపున్ని తుదముట్టించితివి

ప్రహ్లాదున్ని బ్రోచితివి భక్తుల మనసు దోసితివి

నిత్యం కొలిచే దైవం శ్రీ హరికి

మంగళం జయమంగళంమంగళం శుభమంగళం

చెంచులక్ష్మిని చేపట్టితివి

చెంచులక్ష్మిసమేతుడవైతివి

రవ్వలకొండపై కొలువైతివి

నిత్యం కొలిచే దైవం శ్రీ హరికి

మంగళం జయమంగళం

మంగళం శుభమంగళం

స్వామిని పూజించే చేతులే చేతులు

శ్రీమూర్తిని దర్శించే కన్నులే కన్నులు

శ్రీహరి కథలు విన్న చెవులే చెవులు

నిత్యం కొలిచే దైవం శ్రీ హరికి

మంగళం జయమంగళం

మంగళం శుభమంగళం

శ్రీనరసింహునికి జయమంగళం

మా తండ్రీ శ్రీ నరహరికి శుభమంగళం

మా అమ్మ చెంచులక్ష్మికి నిత్యమంగళం

నిత్యం కొలిచే దైవం శ్రీ హరికి

మంగళం జయమంగళం

మంగళం శుభమంగళం

*ఎవరైతే యీ పూజ ఆచరించాలనుకుంటారో వారికియీ పూజాపుస్తక దానము చేయండి

*అన్ని దానలలోకెల్ల విధ్యాదానము,అన్నదానము గొప్పది.

# 1 వ మనోభీష్ట వ్రత పూజ కథ

మానవ సృష్టి జరిగి ఎన్నో లక్షల సంవత్సరాలు అయ్యింది.రాతి యుగము నుంచి ఇప్పటి వరకు మానవాభివృద్ధి ఎంతో జరిగింది. మానవ మేదస్సును పరిపూర్ణముగా వినియోగించుకుంటున్నాడు. ఎంత ప్రగతి సాధిస్తున్నాడో అంతే పతనానికి దారి తీస్తున్నాదు. కారణం ఒక్కటే-అంతా నాకే కావాలనుకోడం, ప్రక్కవాడి పతనాన్ని కోరుకోవడం, స్వార్థం, ద్వేషం, అసూయను జయించలేక పోవడం. నేను ఎందుకు పుట్టానో తెలుసుకోడానికి ప్రయత్నము చేయకపోవడం. ఆకాశములో ఏర్పడిన మేఘాలు,ఆ ఆకాశాన్ని కప్పివేసినట్లు,నిప్పునుంచి వచ్చిన నివురు ఆ నిప్పునే కప్పివేసినట్లుగా, భగవంతునిచే సృష్టింపబడిన యీ సమస్త సృష్టియే ఆ భగవంతునుని కనిపించకుండచేస్తున్నది. ఆ భగవంతుని చెంతకు పోకుండా అడ్డుపడుతున్నాయి. వీటిని గుర్తించి వాటిని తెంచుకొని భగవంతుని చెంతకు చేరుటకు మనం ప్రయత్నము చేయాలి.ముందుగా మాయతో కప్పివేయబడిన యీ విశ్వాన్ని తెలుసుకోవాలి.అప్పుడే భగవంతుని తత్వం గ్రహించ వీలగును.

భగవంతుని తత్వాన్ని తెలుసుకోడానికి మనం ఏమి చేయాలి.సత్యాన్ని గ్రహించాలి. సత్యాన్ని ఆశ్రయించాలి- సత్యాన్ని ఆచరించుటకు పూనుకోవాలి. మన ధర్మాన్ని చక్కగా ఆచరించాలి. నీకు కాని దానికి ప్రాకులాడకూడదు. మనం తోటి వారికి ఆదర్శప్రాయంగవుండాలి. అపుడే భగవంతుని తత్వం చక్కగా తెలుసుకోవీలవుతుంది.

సమస్త సృష్టికి ఆధారభూతుడైన ఆ భగవంతుడు సమస్తము ఆవరించివున్నాడు. సమస్తము ఆవరించివున్న ఆయనను ఇక్కడ,ఎక్కడ,అక్కడ కాకుండ నీలోనే వెతుకు. నిన్ను తెలుసుకో-నిన్ను నీవు ఎప్పుడైతే తెలుసుకుంటావో-ఆ భగవంతుడు నీలోనే కనిపిస్తాడు. అలాగే ప్రతివాడిలోను భగవంతుడిని దర్శించడానికి ప్రయత్నము చేయాలి.

మానవ జన్మ లక్ష్యం బ్రహ్మజ్ఞానాన్ని సంపాదించడం, జన్మను సార్ధకత చేసుకోవడం. విశ్వమంతా బ్రహ్మం ఉంది. బ్రహ్మం తప్ప మరేమీ లేదు. అయినా , అది ఎక్కడ చూసినా కనిపించదు, వినిపించదు. బ్రహ్మం = సత్యం = జ్ఞానం = అనంతం.. ఇదీ ఉపనిషత్తులు ఇచ్చిన అర్థం. బ్రహ్మం అంటే సత్యం. సత్యం అంటే జ్ఞానం. జ్ఞానం అంటే అనంతం. అంటే.. ఇవేవీ వేర్వేరు కాదు. అన్నీ ఒకటే.

మీ జీవితంలో ఏమి జరుగుతున్నా కృతజ్ఞతతో మెలగండి. కష్టంగా ఉంటే దుష్కర్మల బరువు తొలగించ బడుతోందని, సుఖంగా ఉంటే సత్కర్మల అడ్డు పక్కకు జరుగుతున్నది అని గ్రహించండి. రెండూ దైవీకృప కారణంగానే మీ జీవితంలో జరుగగలవని అర్థం చేసుకుంటే కృతజ్ఞతతో ఉండడం సాధ్యం అవుతుంది.

ప్రేమ, సత్యం, అందం, మేధస్సు మరియు సామరస్యాన్ని ప్రదర్శించే ఆత్మ యొక్క కోణాలకు మీరు శ్రద్ధ వహిస్తే, ఆ అంశాలు మీ జీవితంలో విస్తరిస్తాయి.

మానవులు ధర్మ, అధర్మ విచక్షణ లేకుండా చేసిన కర్మల ఫలితములు తప్పించు కోవడానికి వీలు లేదు. ప్రతి విషయములోనూ ధర్మమునకు వ్యతిరేకముగా పనిచేసి, ధర్మాన్ని ఎన్ని రకాలుగా మడతలు పెట్టినా ధర్మము మడతలు పడదు. కాలము మడతలలో జీవి చేసిన తప్పులన్నీ ఇమిడి ఉంటాయి.

మనము అన్నదంతా పడవలసినదే. అధర్మముగా తిన్నదంతా కక్కవలసినదే. ఇందులో సత్యమున్నదని గ్రహించి ఆచరించేవారు బుద్ధిమంతులు.

అపుడే మానవునిగా జన్మించినందుకు సార్థక మరియు భగవంతునున్ని చేరుకోడానికి మార్గము సుమగము అవుతుంది.



# 2 వ మనోభీష్ట వ్రత పూజ కథ

శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాధారం గగన సదృశం మేఘవర్ణం శుభాంగం |
లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైకనాథం ||

(శాంతమే ఆకారంగాకలవాడు, పాము ( పక్క) పై పడుకున్నవాడు, పద్మం నాభియందు కలవాడు, దేవతలకు ప్రభువు, విశ్వానికి ఆధారం, [ పాఠాంతరం- విశ్వమే తన ఆకారంగా కలిగినవాడు], ఆకాశంవంటి (రంగుకల) వాడు, మేఘంవంటి రంగుకలవాడు, శుభమైన శరీరం కలవాడు, లక్ష్మికి ఇష్టుడు, కమలాలవంటి కన్నులుకలవాడు, యోగులచేత హృదయంలో పొందవలసిన గమ్యంగా ధ్యానం చేయబడేవాడు, వ్యాపించటం స్వరూపంగా కలవాడు, సంసారభయాన్ని తొలగించేవాడు, అన్నిలోకాలకూ అధిపతికి (విష్ణువుకు) నమస్కరిస్తున్నాను. )

హిందూ మత సంప్రదాయంలో త్రిమూర్తులుగా కొలువబడే ముగ్గురు ప్రధాన దేవుళ్ళలో విష్ణువు ఒకడు. బ్రహ్మను సృష్టికర్తగాను, విష్ణువును సృష్టి పాలకునిగాను, శివుని సృష్టి నాశకునిగాను భావిస్తారు. శ్రీవైష్ణవం సంప్రదాయంలో విష్ణువు లేదా శ్రీమన్నారాయణుడు సర్వలోకైకనాధుడు, పరబ్రహ్మము, సర్వేశ్వరుడు.

అటు వంటి శ్రీ మహావిష్ణువు నివాసమున్న వైకుంఠానికి జయ విజయులు ద్వారపాలకులుగా వున్నారు. శ్రీ మహా విష్ణువును దగ్గరగా వుండి అణునిత్యము సేవిస్తుండేవారు.

సనక,సనందన,సనాతన,సనత్కుమారులు బ్రహ్మ యొక్క మానస పుత్రులు. ఒకసారి వీరు మహవిష్ణువును దర్శించాలని వైకుంఠానికి బయలుదేరారు. వయస్సులో పెద్దవారైనప్పటికి చిన్న వారిగా కనిపిస్తారు. వీరు వైకుంఠ ద్వారము వద్దకు చేరుకుని లోపలికి ప్రవేశించబోయారు. ద్వారపాలకులైన జయవిజయులకు సనక ,సనందనాదులు చిన్న వారిగా అగుపించారు. దానితో వీరి ప్రవేశానికి అడ్డు నిలిచారు. స్వామివారి దర్శనము చేయడానికి వీలులేదని,స్వామివారు వేరే పనులందు నిమగ్నమైవున్నారని తెల్పారు. దానిని అగౌరముగా తలచి ఆ మునులు ఆగ్రహించి జయవిజయులను భూలోకంలో మర్త్యులై సంచరించమని శాపము యిచ్చారు.

దానితో జయవిజయులు శ్రీమహావిష్ణువుకు విన్నవించుకున్నారు. వారి శాపం విన్న విష్ణువు "నేను సర్వాంతర్యామిని,అందరు నాతో గడపటానికి సమయము కలదు"అని వారి చేసిన పనికి విచారించి,మహావిష్ణువే స్వయముగా ద్వారము చెంతకు వెళ్ళి ,ఆ మునులను దగ్గరవుండి లోపలికి తీసుకువచ్చి ఉచితాసనముపై కూర్చోబెడతాడు. తర్వాత శాపం ఉపసంహరించుకోమని కోరతారు. దానికి సనక సనందానాది మునులు శాపము వెనక్కి తీసుకునే శక్తి మాకు

లేదని,దానికి రెండు మార్గాలు సూచిస్తారు. వారికి పడ్డ శిక్ష గురించి ఏమి నిర్ణయించాలో ఆయనకే వదిలి వేస్తారు.

అప్పుడు మహా విష్ణువు వారిరువుర్నీ పలుమార్లు విష్ణుభక్తులుగా జనియించి తిరిగి వైకుంఠానికి వస్తారో లేక మూడు సార్లు మహావిష్ణువు ఆగర్భ శత్రువులుగా, ఆయనకు సమానంగా శక్తివంతులుగా జన్మించి ఆయన చేతిలోనే మరణం పొంది వైకుంఠానికి వస్తారో తేల్చుకోమంటాడు. అందుకు వారు ద్వితీయ మార్గాన్నే ఎంచుకుంటారు.

దాని ప్రకారమే వారు కృతయుగంలో హిరణ్యాక్ష హిరణ్య కశిపులుగా, త్రేతాయుగం లో రావణ కుంభకర్ణులుగా, ద్వాపర యుగం లో శిశుపాల దంతవక్త్రులు గా జన్మించి తిరిగి విష్ణు సాన్నిధ్యం పొందుతారు. కలియుగంలో వారికి శాపవిమోచనం కలిగింది. కాబట్టి చాలా విష్ణు దేవాలయాల్లో జయ విజయులు ద్వారపాలకులు గా చెక్కి ఉండటాన్ని గమనించవచ్చు.

భగవంతుడు సర్వశక్తిమంతుడే అయినా, తనకు తానూ మనకు జ్ఞానాన్ని ఇవ్వలేడు. ప్రకృతిలో మనకు కావాల్సిన గమ్యంతో బాటు ఆ గమ్యం చేరుకోడానికి కావలసిన గమనాన్ని కూడా ప్రకృతిలోనే ఉంచాడు. ఎలాగయితే ఆకలి తీర్చుకోడానికి కావలసిన ఆహారాన్ని ప్రకృతిలోనే ఉంచి ఆ ఆహారాన్ని సంపాదిచడానికి కావలసిన వ్యవసాయాత్మికా బుద్ధిని, ఆ బుద్ధితో వాడుకోడానికి కరణములు మనకు ఇచ్చాడో అదేవిధంగా ఆత్మజ్ఞానాన్ని జగత్తులో తన శక్తిగా ఉంచి అది అందుకోడానికి బుద్ధిని ఇచ్చి జ్ఞానాన్నివేదముల రూపంగా మనకు ఇచ్చాడు. తెలుసుకోవాలన్న

ఇచ్చాశక్తినిచ్చి గురుముఖతః ఆ జ్ఞానాన్ని నేర్చుకోమన్నాడు. అన్ని ఇచ్చి ఉద్ధరేదాత్మనాత్మానం నాత్మానమవసాదయేత్ అని మనలను మనమే ఉద్ధరించుకోమన్నాడు. మన ప్రయత్నం లేకుండా మనకు జ్ఞాన ప్రాప్తి వస్తుందని ఎక్కడా అనలేదు.కాబట్టి సగుణ భక్తి జ్ఞానాన్ని ఇవ్వలేదు. అధ్యాత్మిక సాధనే జ్ఞానాన్నిస్తుంది

ఎవరైతే, మిత్రులపట్ల మరియు శత్రువుల పట్ల ఒక్కలాగే ఉంటారో, గౌరవము-అపమానముల ఎడ, చలి-వేడిమి పట్ల, సుఖ-దుఖః ముల పట్ల సమబుద్ధితో ఉంటారో, మరియు చెడు సాంగత్యము ను విడిచి ఉంటారో; దూషణ మరియు పొగడ్తని ఒక్కలాగే తీసుకుంటారో, మౌనముగా చింతన చేస్తుంటారో, తమకు లభించిన దానితో తృప్తిగా ఉంటారో, నివాసస్థానము పట్ల మమకారాసక్తి లేకుండా ఉంటారో, ఎవరి బుద్ధి స్థిరముగా భగవంతునియందే లగ్నమై ఉన్నదో, ఎవరైతే భగవంతుని యందు భక్తితో నిండిపోయి ఉన్నారో, అటువంటి వ్యక్తులు భగవంతునికి చాలా ప్రియమైనవారు.

ఎవరు, ఏమిటో తెలుసుకోవాలి. భగవంతుడు ఒకరి సొత్తుకాదు. సర్వంతర్యామి . భగవంతుడు అందరివాడు. అలగే తప్పుచేస్తే శిక్ష అనుభవించక తప్పదని ఈ కథ వలన తెలుస్తున్నది.

శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పావననరసింహస్వామి స్వయంభూ పుణ్యక్షేత్రము
పావన నరసింహస్వామి కాలని,రవ్వలకొండ,బనగానపల్లె-518124 కర్నూలు జిల్లా (A.P)

# 3 వ మనోభీష్ట వ్రత పూజ కథ

జయ విజయులు శాపం వలన కశ్యపుడు,ధితి లకు హిరణ్యాక్షుడు, హిరణ్యకశిపులుగా జన్మిస్తారు. ఘోర తపస్సు చేసి బ్రహ్మతో ఎన్నో వరాలు పొందుతారు. వర మధ,బల పరాక్రమాల గర్వముతో పెట్రేగి పోతారు. దేవతలు వీరిని చూచి గద్దను చూచిన పాముల్లా పారిపోయేవారు. హిరణ్యాక్షుడు భూమిని చాపగా చుట్టి పాతాళములో పడదోయబోతే శ్రీ మహావిష్ణువు వరాహవతారము దాల్చి,భూమిని తన కోరలతో పట్టి జలముపై నిలిపాడు. భూమిని ఎందుకు జలములో పడవేయాలనుకున్నాడు? శ్రీ మహావిష్ణువు హిరణ్యాక్షునికి వైరి. నారదుని వలన విష్ణువు యజ్ఞవరాహ రూపములో పాతాలములో దాగివున్నాడని తెలిసి భూమిని అలాచేయబోయాడు. హిరాణ్యాక్షుడు గధా యుద్ధప్రవీణుడు. శ్రీ మహావిష్ణువే యీ రూపములో వచ్చాడని గ్రహించి, వరాహమూర్తిని అంతము చేయాలని తన గధాయుధముతో దాడికి దిగుతాడు. వారిరువురి మధ్య భీకరపోరు జరుగుతుంది. చివరికి శ్రీవరాహుడు తన కోరలతొ చీల్చి చంపుతాడు.ఇంతటితో హిరణ్యాక్షుని కథ ముగుస్తుంది. విష్ణువు తన సేవకునికి యిచ్చిన మాట వరాహవతారుడై తీర్చినాడు. ఈ విషయము తెలిసిన హిరణ్యకశిపుడు చాలా విచారిస్తాడు. తన సోదరుని మరణానికి కారణమైన విష్ణువుపై ప్రతీకారము తీర్చుకోవలనుకుంటాడు. మరణంలేని వరం పొందటానికి బ్రహ్మ గురించి తపస్సు చేయడానికి వెళతాడు. అహంకారంతో,బల,వర

గర్వముతో హిరణ్యాక్షుడు రెచ్చిపోయాడు.చివరికి ఏమైంది-అంతము కాక తప్పలేదు. మన దగ్గర శక్తి వున్నంతవరకు చక్రము తిప్పగలము. తర్వాత అయిన భగవంతునికి శరణాగతి కావలసిందే. లేకుంటే పతనము తప్పదు. భగవంతుడు తనమాయచే జగత్తును కప్పి వుంచాడు. అది మాయ అని తెలిసే అవకాశం మానవమాత్రుడికి వుండదు. ఉదాహరణకు కాంతా కనకాల మాయ. ఆ పొరను తప్పించుకోవడం సాధ్యం కాదు. అందువలన ఆయన దర్శనము సాధ్యం కాదు. ఒక కొలనులో ఒక వ్యక్తి, దిగి, నీరు త్రాగుదామని చూడగా, అందులో పాచితో కూడిన నీరు దర్శనం యిచ్చింది. వెంటనే అతడు, తన చేత్తో పాచిని త్రోసివేసి, నీళ్లు త్రాగుతున్నాడు. ఆ పాచిక్రింద నీళ్ళు, స్పటికంలా స్వచ్ఛంగా వున్నాయి. అలాగే, ఆ సచ్చిదానంద స్వరూపమే, మాయ అనే పాచితో కప్పబడి వున్నట్లు, నాకు కనబడింది. పాచిని తొలగించగలిగితే, స్వచ్ఛమైన నీరు లభిస్తుంది.

పరమాత్మునిపై నమ్మకం ఉన్నవారికి అతనితో సంబంధం స్వతహాగా ఏర్పడి ఉంటుంది. నమ్మకము అంటే నా ఉద్దేశ్యము – " జీవితంలో ఏదైతే జరిగిందో అంతా మంచే జరిగింది, జరగబోయేది కూడా మరింత మంచిగా ఉంటుంది" అన్న నమ్మకము.

ఈ నమ్మకము పెరగాలంటే నీలోని అహంకారాన్ని తొలగించి బుద్ధిని స్వచ్ఛంగా ఉంచుకో. ఇతరుల ప్రభావంలోకి నీవు రాకు.

భగవంతుని సంతానముగా భావించి అతను చెప్పేది విను, నిర్లక్ష్యంగా వినద్దు. శ్రద్ధతో, ప్రేమ, సమర్పణ భావంతో విను. తర్వాత, నీతో నీవు

ఆలోచించు కునేటప్పుడు లేక మాట్లాడుకునేటప్పుడు భగవంతుడు ఏమి చెప్పాడు అని ఆలోచించుకో.

పరమాత్మతో నీ సంబంధం ఎంత గాఢంగా ఉంటుందో అంత శక్తిని పొందుతావు. భయము నాశనమవుతుంది. నీ జీవితంలో ప్రతీదీ సహజంగా కనిపిస్తుంది. నువ్వు స్వచ్ఛంగా, తెలివైనవాడిగా, మంచిగా తయారవుతావు.

అంతకరణ శుద్ధి చేసుకుని శ్రీ నరసింహస్వామిని నిండు మనసుతో సేవించండి .దానితో శాశ్వతమైన పరమాత్మ పాప్తి కలుగుతుంది .మనసులోగల అసాధారణ కోరికలు తీరతాయి .చివరకి మీరు పూర్తిగా నిష్కాములవుతారు .

శ్రీనరసింహస్వామి కథలు చిత్తశుద్ధి కలిగిస్తాయి .పరమార్థ ప్రాప్తిని పొందవచ్చు .



# 4 వ మనోభీష్ట వ్రత పూజ కథ

శ్రీ మహావిష్ణువు మూడవ అవతారమైన శ్రీవరాహ రూపములో హిరణ్యాక్షున్ని సంహరిస్తాడు. ఆ వార్త విన్న హిరణ్యకశిపుడు విచారించి,కోపోద్రిక్తుడై విష్ణువును అంతము చేస్తానని శపథం చేస్తాడు. హిరణ్యకశిపుడు తన శపథం నేరవేర్చుకోడానికి తపస్సు చేస్తాడు. ఇతని తపోతీవ్రతకు భూమండలం అదిరిపడింది. ఇతని తీవ్రమైన తపస్సుకు బ్రహ్మ చలించిపోతాడు. ప్రత్యక్షమై వరము కోరుకోమంటాడు. అప్పుడు హిరణ్యకశిపుడు "నాకు పగలుగాని,రాత్రిగాని,భూమి మీద, సముద్రములో, ఆకాశములో,గాలిలో గాని,లోకంలోని ఏ జాతివల్లగాని చావు వుండరాదు" అని బ్రహ్మను వరం కోరతాడు. బ్రహ్మ తధాస్తు అని జీవిస్తాడు.తపసు చేసే సమయానికి హిరణ్యకశిపుని భార్య లీలావతి(కయాధువు) గర్బవతి.ఈమె హరిభక్తుడైన ప్రహ్లాదునికి జన్మనిస్తుంది.

హిరణ్యకశిపుడు ముందే రాక్షసుడు. బ్రహ్మ యిచ్చిన వరగర్వముతో విచక్షణ మాయమైంది. అన్ని లోకాలపై దండెత్తి, అన్ని లోకాలను ఆధీనం చేసుకున్నాడు. హరిపై ద్వేషము మరింత పెరిగింది. తనరాజ్యములో తన పేరు తప్ప హరినామం వినిపించరాదని శాసించాడు. రాక్షస ప్రతాపముతో సాధుజనులను,మునులను హింసించేవాడు. హరినామము ఎవరి నోట వినిపించరాదని శాసిస్తూనే,తనే హరినామాన్ని అందరికన్న ఎక్కువసార్లు తలచుకునేవాడు.తమ్ముడిన్ని చంపిన విష్ణువును చంపితేకాని తనకు

మనశ్శాంతి లేదని విష్ణువునే సదా స్మరిస్తూ అతన్నే అన్వేషిస్తూ అన్ని లోకాలనూ చుట్టుముడుతున్నాడు హిరణ్యకశిపుడు.

మనం ఒకరిని ఎక్కువగా తలచుకుంటున్నామంటే,వారిపట్ల ప్రేమైనా వుండాలి లేదా ద్వేషమైనా వుండాలి. ప్రేమించేవారిని ఎక్కువ తలచుకుంటే వారిపై ప్రేమ పెరుగుతుంది. అలాగే అవతల వారి ప్రేమనుకూడ పొందటానికి అవకాశము వుంటుంది. ద్వేషించే వారిని తలుచుకున్న కొద్దీ మనలోని ఆవేశం మరింత పెరుగుతుంది. మన జీవితం వారిని ద్వేషించడంతోనే ముగిసిపోతుంది. అనర్థం జరిగిపోతుంది. మనం ఎదుటివారిపై పెంచుకున్న ద్వేషం మనల్నే మంటగలుపుతుంది. మనల్ని మన నుంచి మనకు తెలియకుండానే దూరం చేస్తుంది. మనల్ని నిలువునా చీల్చేస్తుంది. వీలైతే ప్రేమను పెంచుకోవాలి. వీలైనంత పంచాలి. కానీ ద్వేషాన్ని పెంచుకుంటే ద్వేషమే మనల్ని మింగేస్తుందనడానికి హిరణ్యకశిపుని చరితం నిలువెత్తు నిదర్శనం. వారిపై ద్వేషం పెంచుకోవడంలోనే జీవితం అంతా గడిపేసాడు హిరణ్యకశిపుడు.పగలూ, ప్రతీకారాలూ, ద్వేషాలూ, పంతాలూ మనిషిలోని మనసునూ, కుటుంబాలనూ, సమాజాన్నీ, ప్రపంచాన్నీ కలిచివేస్తాయని తెలియజెప్పే గుణపాఠమే హిరణ్యకశిపుని జీవితం. ద్వేషం జీవితంలో అసంతృప్తిని మిగిలిస్తే, ప్రేమ జీవితానికి నిండుదనాన్ని అందిస్తూ ఆత్మతృప్తిని కలిగిస్తుంది.

హరినామం చేయండి- శుభాలు పొందండి

# 5 వ మనోభీష్ట వ్రత పూజ కథ

హిరణ్యకశిపుడు సోదరుని మరణానికి కారణమైన విష్ణుపై ద్వేషము పెంచుకున్నాడు. విష్ణువున్ని అంతము చేయాలన్న సంకల్పముతో తపస్సు చేయాడానికి వెళ్ళాడు. ఆ సమయంలో హిరాణ్యకశిపుని భార్య లీలావతి గర్భవతి. లీలావతి తన భర్తకు ఎన్నోసార్లు మంచిగా వుండమని చెప్పింది. కాని ఆ మాటలు పట్టికునేవాడు కాదు. ద్వేషము,పగ ప్రతికారము అణువణువు నింపుకున్నాడు.అదే లక్ష్యం, ధ్యేయముగా చేసుకొని,లోకకంటకుడుగా మారాడు.

హిరణ్యకశిపుడు లేడని తెలుసుకున్న ఇంద్రుడు లీలావతిని అపహరించుకు పోతుంటే,నారద మహర్షి చూస్తాడు . ఇది తగదని,ఆమె గర్భవతి అని నచ్చచెప్పి తన ఆశ్రమానికి తీసుకుపోతాడు. నారాయణ మంత్రము ఉపదేశిస్తాడు.లీలవతికి చెప్పేమాటలు,ఆమె గర్భములోని శిశివు వింటున్నాడని గ్రహిస్తాడు. అప్పటి నుంచి విష్ణు గీతలు భోదించడం మొదలు పెడ్తాడు. అలా గర్భములోవున్న శిశువును విష్ణు భక్తుడయ్యేలా తయారుచేస్తాడు.కొంత కాలనికి లీలావతి మగబిడ్డకు జన్మనిస్తుంది. ఆ బిడ్డకు ప్రహ్లాదుడని నామాకరము చెస్తారు.

బ్రహ్మచే వరాలు పొంది అంతపురానికి వచ్చిన హిరణ్యాకశిపుడు ,లీలవతి నారాదమహర్షి ఆశ్రములో వుందని, కొడుకుపుట్టాడని సంతోషిస్తాడు. వెంటనే ఆశ్రమానికి వెళ్ళి నారాదమహర్షికి నమస్కరించి

కృతజ్ఞతలు తెల్పి,భార్యను,కొడుకును తీసుకువచ్చి సంబరాలు చేసుకుంటాడు. తర్వాత లోకాలను జయించడానికి హిరణ్యకశిపుడు తన బలగముతో దండయాత్రలు సాగిస్తుంటాడు. ప్రహ్లాదుడు హరినామ సంకీర్తనలతో హరిపై మరింత భక్తిని పెంచుకున్నాడు.

భక్తి అంటే ఏమిటి?

భక్తి అంటే సేవ అని అర్థం. మోక్షాన్ని పొందేందుకు ఉపయోగించే సాధనమే భక్తి. పరమాత్మను సేవించడం,పరమాత్మను సాటి మనిషిలో దర్శించడం భక్తి. మనలోని చేడు గుణాలను సంస్కరించడం. మానవత్వాన్ని పెంచి పరతత్వంపైపు నడిపించే మహత్తర శక్తే భక్తి. బయంతో కొందరు, ఇంట్లోని ప్రోద్బల్యము వలన కొందరు,కోరికలు తీర్చుకొనుటకు కొందరు భక్తి మార్గమును ఎంచుకుంటుంటారు. ధర్మబద్ధంగా వుండటానికి ఊతమిస్తుంది భక్తి.అందువలననే భక్తి భారతీయ మనుగడలో అంతర్భాగమయింది. మంత్రాలు తంత్రాలు అవసరము లేదు. మన శక్తికొలది మనకు తెలిసిన రీతిలో భగవంతున్ని సేవిద్దాము. సాలెపురుగు,పాము,ఏనుగు ఏ మంత్రము నేర్చుకున్నాయి. తమతమ శక్తానుసారము పరమేశ్వరుని పూజించి మోక్షాన్ని పొందలేదా! ఎవరైతె తాత్కాలిక సుఖాలకు ఆశపడరో,ఎవరైతే అశాశ్వితమైన యీ దేహం కోసం ప్రాకులాడరో లేదా ఆరాటపడరో, ఎవరైతే తల్లిదండ్రులను, కుటుంబసభ్యులను,బంధువులను,సాటి మనషులనూ గౌరవిస్తారో వారే నిజమైన భక్తి పరాయణులు.

భావితరాలకు మంచి జీవనాన్ని అందించేలా పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, సర్వప్రాణులలో భగవంతున్ని దర్శిస్తూ సనాతన ధర్మాన్ని కాపాడడమే నిజమైన భక్తి.

ఒక్కోసారి భక్తి కూడా అహంకారాన్ని కలిగిస్తుందని మనకు చరిత్ర చెబుతుంది.నేనే భగవంతుని మీద అపార భక్తిని కలిగిఉన్నవాడిని అనే తలంపు చేటు తెస్తుంది. తామసగుణంతో భక్తిని పెంచుకోగూడదు. సత్వగుణాన్ని పెంచుకుంటూ భక్తిమార్గంలో వెళ్లేవారికి అన్నీ శుభాలే కలుగుతాయి. భగవంతుని తత్వాన్నిగురించి తెలుసుకొంటూ ఉండాలి. ప్రకృతి నేర్పించే త్యాగ గుణాన్ని అలవర్చుకోవాలి. త్యాగమే మహోన్నత గుణమని తెలుసుకొంటే పరమాత్మ తత్వం సులభంగా బో ధపడుతుంది.

హరినామ సంకీర్తన చేద్దాము -భక్రి మార్గములో నడుద్దాము



# 6 వ మనోభీష్ట వ్రత పూజ కథ

ప్రహ్లాధునికి విష్ణువుపై భక్తి రోజురోజుకు పెరుగుతున్నది. అణుక్షణం నారాయణ మంత్ర జపము చేస్తున్నాడు. ఇంత భక్తిని చూచి ఇంద్రుడే ఆశ్చర్యపోయాడు. లోకాలన్ని జయించాడు హిరణ్యకశిపుడు. విష్ణువు ఏలోకములో కూడ కనిపించ లేదు. పిరికిపందలా పారిపోయాడని బావించాడు. తిరిగి తన రాజ్యానికి తిరిగి వచ్చాడు.

హిరణ్యకశిపుని నలుగురు కుమారులలో ప్రహ్లాదుడు చక్కటి రూపుకలవాడు. స్పురద్రూపి. కాని తండ్రి నిరొధిని ఆరాదిస్తున్నాడు. ఆ విషయము తెలుసుకున్న హిరణ్యకశిపుడు ,ఎట్లైన సరే ప్రహ్లాదుని మనస్సు మరల్చాలనుకున్నాడు. దానికి తగ్గ విధ్య వేర్పంచాలని,శుక్రాచార్యలవారి కుమారులు చండమార్కులను పిలిపించాడు. తన కుమారునునికి విష్ణువుపై భక్తిని మరల్చేలా విధ్యాబుధ్ధులు నేర్పించమని చెప్పి ప్రహ్లాదుని అప్పగించాడు.

గురువుల దగ్గర విద్యనభ్యస్తునే, హరినామ స్మరణచేసేవాడు. గురువులు భొదించిన ప్రతి విషయాన్ని ఏకాగ్రతతో నేర్చుకునేవాదు. అయితే హరినామ జపాన్ని మాత్రము విడవలేదు. కొంత కాలము తర్వాత ప్రహ్లాదుని గురుకులమునుంచి పిలిపించాడు. నాయన నీవు ఏమి నేర్చుకున్నావో చెప్పమన్నాడు. అప్పుడు ప్రహ్లాదుడు,తండ్రీ చక్రహస్తుని గురించి నేర్పని చదువు చదువు కాదు అని విష్ణు మహిమల గురించి చెప్పసాగెను. హిరణ్యకశిపుడు గురువులపై కోపగించి, రాక్షసవిద్యలు

నేర్పమనిమరల ప్రహ్లాదునుని చండమార్కులకు అప్పగించి తీవ్రముగా హెచ్చరించిపంపుతాడు. గురువులు "ప్రహ్లాద! మేము ఏమి భోదించాము,నీవు నీ తండ్రిగారి దగ్గర చెప్పేదేమిటి" అని దండించారు. గురువులారా, అయస్కాంతము ఇనుమును లాగినట్లు నా మనస్సు హరిపైకి పోవుతున్నది" అని సమాదానము యిచ్చాడు.'హరియే నా సర్వస్వము. హరియే నా దైవము. అన్యులను ఆరాదించను. మీరు నేర్పించిన విధ్యలన్నిటిని నేర్చుకుంటాను. కాని హరిని చేరే ఆధ్యత్మిక విధ్యే నాకు కావాలీఅని ప్రహ్లాధుడు గురువులకు స్పష్టంగా తన అభిప్రాయాన్ని తెలియజేశాడు. చండమార్యులు ఏమి చేయాలో పాలుపోలేదు. ఏమైతే అది అయివుందని బావించి తమ విధ్యలన్నిటిని నేర్పుతారు.

అన్ని విధ్యలలో శ్రేష్ఠమైనది ఆధ్యాత్మిక విధ్య అని భగవద్గీతలో శ్రకృష్ణ భగవానుడు చెప్పాడు. నేను ఎవరూ అని తెలుకోవడమే ఆధ్యాత్మిక విధ్య. తెలుసుకోడంతోపాటు చూడగలగాలి. అపుడు ప్రతిదీ నేనే అని చూడగలవు.అపుడే ప్రతివారిలోను భగవముని ధర్శిగలరు. ఏ ఒక్కరు ఇతర వ్యక్తి కంటే తక్కువ కాదు,ఎక్కువకాదు. అందరూ సమనమే. ఆధ్యాత్మికతకు కులం,మతం,రంగు,రుచి,వాసన లేదు.ఈ సత్యాన్ని ఎప్పుడైతే మనం గ్రహిస్తామో,అప్పుడే పరమాత్మకు దగ్గర కాగలము.

ఈ జగత్తులో ఒక వస్తువు వున్నదంటే,దాని సృష్టి కర్త తప్పని సరిగా ఉంటాడు. ఆయనే భగవంతుడు. సర్వ సృష్టికి ఆధారమైనవాడు, చరాచరా జగత్తును సృష్టి చేసినవాడు కూడా ఆయనే . ఆయనే శ్రీమహావిష్ణువు.

పంచభూతాల సమ్మేళనమే ఈ ప్రపంచము.ఈ అయిదు సమ తుల్యముగా వుంటేనే మనిషి మనుగడ సాపిగా సాగుతుంది. లేదంటే ఎన్నో కష్టాలకు గురికావలసివస్తుంది. పంచభూతాలను ఆరాధిస్తే ఆ పరమాత్మను ఆరాధించడంతో సమానమని మన పూర్వులు విశ్వసించారు.

ఎన్ని శాస్త్రాలు చదివినా, ఎన్ని కళల్లో ఆరితేరినా మనిషి సంపూర్ణుడు కాలేడు. అరవై అయిదో కళగా అతడు ఆధ్యాత్మిక విద్య నేర్చుకోవాలి. అదే చింతనతో జీవితాన్ని సాగించాలి. ఆ విద్య ఉదర పోషణకు సంబంధించినది కాదు. అది విజ్ఞాన తృష్ణకు చెందినది. ఆ జ్ఞానాన్ని, వికాసాన్ని పెంపొందించుకొని లౌకిక, పారలౌకిక ధర్మాల్ని పాటించడానికి ఆధ్యాత్మిక విద్య దోహదపడుతుంది. లోక కల్యాణం కోరేవారి ఆశయ సాధనకు ఆ విద్యే ప్రాణంపోస్తుంది. కంటికి కనిపించని దివ్యశక్తి ఆరాధన అది. సాకార, నిరాకార విధానాల్లో ఎలా చేసినా ఆ సాధన పరమార్థం నెరవేరినట్లే!



# 7 వ మనోభీష్ట వ్రత పూజ కథ

ప్రహ్లాదుడు విధ్యను గురుకులంలో సాగిస్తూనే హరినామ సంకీర్తనలు చేయడం మానలేదు. కొంతకాలము జరిగిన తర్వాత హిరణ్యకశిపుడు ,ప్రహ్లాదుని గురుకులము నుంచి పిలిపించాడు. తన తొడపై కూర్చోబెట్టుకొని ఆప్యాయత నిండిన స్వరముతో 'కుమార! ఏ విధ్యలు నేర్చుకున్నావు ' అని అడిగాడు. దానికి ప్రహ్లాదుడు 'చదువులలోని మర్మములెల్ల చదివాను. అన్నిటికి విష్ణుభక్తియే తరుణోపాయమని చెప్పాడు. ఆ సమాదానానికి హిరణ్యకశిపుడు మహా కోపముతో గురువులపైపు తిరిగి ' నేను ఏమి నేర్పమన్నాను - మీరేమి భోదించారు.నా కొడుకుని తీసుకు వెళ్లి నీతి పాఠాలు బాగా నేర్పుతాము అన్నారు. ద్రోహబుద్ధితో అతనికి శత్రువు విష్ణుమూర్తి కథలు నూరిపోశారా. ఇలా మండిపడుతున్న హిరణ్యకశిప మహారాజుతో ప్రహ్లాదుని గురువులు అయిన చండమార్కులు వినయంగా ఇలా చెప్పారు. “ఓ రాక్షసరాజా! మా వల్ల ఏ తప్పు జరగలేదు. నీకు వ్యతిరేకంగా మేము ఎప్పుడూ ప్రవర్తించము. నీ పుత్రుడికి మేము విరోధి కథలు చెప్పము, చెప్పలేదు. మరి ఎవరూ అంత సాహసం చేసి చెప్పలేదు. నీ పాదాల మీద ఒట్టు. మీ వాడికి సహజంగా అబ్బిన బుద్ధే తప్ప ఒకరు చెప్తే వచ్చింది కాదు. కాబట్టి ప్రస్తుతం దీనికి ప్రతిక్రియ జాగ్రత్తగా శీఘ్రమే ఆలోచించు.ఇలా శుక్రాచార్యుని పుత్రులు చండామార్కులు అనేటప్పటికి, ఆ రాక్షసరాజు హిరణ్యకశిపుడు వారిపై కోపం విడిచి పెట్టాడు. తన కొడుకుతో ఇలా అన్నాడు “ప్రహ్లాదా!

నువ్వేమో చిన్న పిల్లాడివి. ఈ విషయాలు మీ ఉపాధ్యాయులు చెప్ప లేదు. మరి నా కడుపున పుట్టిన నీకు ఇలాంటి బుద్ధులు ఎలా వచ్చాయి? నీకు ఇవన్నీ ఎవరు చెప్పారు? వాళ్లెవరో నాకు చెప్పు." ఇలా అడుగుతున్న తండ్రితో ప్రహ్లాదుడు ఇలా అన్నాడు."అజ్ఞానం అనేది అసలైన కారు చీకటి, దాని మాయకు చిక్కి సంసారులు అనేకులు, కోరికల వలలో పడి సంసారం సాగిస్తూ ఉంటారు. చస్తూ, పుడుతూ, మరల చస్తూ, పుడుతూ ఇలా ఈ సంసారచక్రంలో తిరుగుతూనే ఉంటారు. అలాంటి వారికి విష్ణుభక్తి అంత సులువుగా పుట్టదు. ఇంకొకరు బోధించినా కలగదు; ఏమి ఆశ చూపించినా, ఎంతటి దానాలు చేసినా అంటదు; ఆఖరుకి అడవులలోకి పోయినా ఫలితం ఉండదు; అంత తొందరగా శ్రీహరి మీదికి మనసు పోతుందా? చెప్పు. హరిభక్తి లభించాలి అంటే ఎన్నో జన్మల పుణ్య ఫలాలు ఫలించాలి. తండ్రీ! రాక్షసేశ్వరా! గుడ్డివాడు మరొక గుడ్డివాడి సాయం తీసుకొని ఏ వస్తువును విశేషంగా తెలుసుకోలేడు కదా! అదే విధంగా విషయాసక్తులై కర్మబంధాలలో చిక్కుకున్నవారు శ్రీహరిని చూడలేరు. కొందరు పుణ్యాత్ములు మాత్రం గొప్ప విష్ణుభక్తుల పాద ధూళి తమ తలమీద ధరించి కర్మలను త్యజించి పూర్ణ చిత్తులు అవుతారు; అంతట వారు వైకుంఠవాసుని వీక్షించగలుగుతారు.

ఇలా పలుకుతున్న పుత్రుడిని ఆ రాక్షసరాజు హిరణ్యకశిపుడు గదిమాడు. ఒక్కసారిగా పుత్ర ప్రేమ పోయింది. ఒళ్ళో కూర్చొబెట్టుకున్న కన్న కొడుకును ఒక్క తోపు తోసేశాడు. తీవ్రమైన కోపంతో కళ్ళల్లోంచి నిప్పులు రాలుతుండగా, మంత్రులతో ఇలా అన్నాడు " వీడు అయిదేండ్ల

వాడు. కన్న తండ్రిని నన్నే ఎదిరిస్తున్నాడు. నన్ను లెక్క చేయకుండా, నదురు బెదురు లేకుండా, నా ఎదుటే శత్రువైన హరిని పొగడుతున్నాడు. "వద్దురా కన్నా!" అని నచ్చజెప్పినా వినటం లేదు. నా శరీరంలో పుట్టిన వ్యాధిలా పుత్రరూపంలో పుట్టుకొని వచ్చాడు. అందుచేత, మీరు ఈ ప్రహ్లాదుడిని తీసుకువెళ్ళి వధించి రండి. మీమీ పరాక్రమాలు ప్రదర్శించండి," అని ఆదేశించాడు. వారు శూలముతో పొడిచారు. పాములచే కరిపించారి. ఏనుగులతో తొక్కించారు. కొండకొమ్ముల మీది నుండి పడదోసిరి. విషము బెట్టిరి. అగ్నిలో త్రోసిరి. సముద్రములో ముంచివేసిరి. అన్నము నీరు పెట్టక మాడ్చిరి. ఎన్నిచేసినను ప్రహ్లాదుడు చావలేదు. హరినామస్మరణ మానలేదు. కొంచెము గూడా భయపడలేదు. ఎన్నిచేసినను చావని కొడుకును చూచి రాక్షసరాజు ఆశ్చర్యపడి, చిన్న పిల్లవాడైనందున ఇట్లు చేయు చున్నాడని తలచి పెద్దైనచో మార గలడని తలచి రాక్షస గురువులను పిలిపించి వీనికి మరలా విద్య బోధించమని ఆజ్ఞాపించెను.

ఆధ్యాత్మిక తత్వమును తెలిసికోవలంటే శరీరమందే బ్రహ్మపదమును సాక్షాత్కారముచేసుకోవాలి. ప్రకృతి సత్వ,రజ,తమో గుణాలు కలిగి వుంటుంది. పది ఇంద్రియములు,మనస్సు,పంచభూతములు అను పదహారు దాని వికారములు. వీటి సముదాయమే దేహము. బుద్ధియే దీనికి ఆలంబనము. జాగ్రత్,స్వప్న,సుషుప్తి బుద్ధి యొక్క ప్రవృత్తులు. ఇవి ఎవరి అనుభవమునకు వచ్చునో అతడే పరమాత్మ. అతడే శ్రీహరి. అతడి ఎడల ప్రేమ కలిగి ఉండుటమే భక్తికి మూలము. గురువును

సేవించు, తనకు దొరికిన పదార్థముతోనే తృప్తి పడడం, సాధు పురుషులతో సాంగత్యము హరి కథలను శ్రద్ధగా వినడం హరిని కీర్తించడం మొదలగు సాధనముల ద్వారా హరిని చేరుకోవచ్చు.



# 8 వ మనోభీష్ట వ్రత పూజ కథ

ప్రహ్లాదుడు తండ్రిగారి ఆదేశము ప్రకారము మరల గురువులవెంట ఆశ్రమానికి వస్తాడు. రాక్షస గురువులు వీనికి మరల విద్యలు బోధించెదమని తిసికొనిపోగా, ప్రహ్లాదుడు గురువులు లేని సమయము చూచి రాక్షసబాలురను ప్రోగుచేసి వారిచేతగూడా హరినామస్మరణ చేయసాగాడు. గురువులు అందోళనపడుచు వచ్చి హిరణ్యకశిపునితో నీకొడుకును మేము చదివించలేము.వీడు మిగిలిన రాక్షసబాలకులను గూడా చెడగోట్టుచున్నాడు అనిచెప్పిరి.

హిరణ్యకశిపుడు పహ్లాదుని పిలిపించి ' ఆచార్యులు చెప్పింది నువ్వు వినటంలేదు. పైగా నీ తోటి విద్యార్థులకు కైవల్యం మీద కాంక్ష పుట్టిస్తున్నావు; నీ వాచాలత్వం చూపించి మన విరోధి విష్ణువును విపరీతంగా పిచ్చిమాటలతో పొగడుతున్నావు; మన రాక్షస వంశ సంప్రదాయాలు అన్నీ బూడిదపాలు చేశావు; నిన్ను చంపి నా వంశానికి మచ్చరాకుండా చేస్తాను.

అన్ని రాజ్యాలను జయించాను. దేవతలు నన్నే పూజిస్తున్నారు. నీవు మాత్రము నా శత్రువును ఆరాధిస్తావా! ఇక నన్ను కాదని నీకు రక్షగా వచ్చేవాడు ఎవడూ లేడని తెలుసుకో.

అలా కోపంగా పలికిన తండ్రితో కొడుకు ప్రహ్లాదుడు ఇలా అన్నాడు. "తండ్రీ,మీరు గొప్పవారు కావచ్చు కాని,శ్రీహరే సమస్తము, సమస్తము ఆయనందే పుడుతున్నాయి.లీనమవుతున్నాయి.ఆయనే నా

రక్ష.ఆయన అవ్యయుడు. అన్ని రూపాలలోనూ అతడు ఉంటాడు. తండ్రీ! మనస్సుకు సమదృష్టి అలవరచుకో. ధర్మమార్గం తప్పిన మనస్సు కంటె పరమ శత్రువు మరొకరు లేరు. మనస్సును విరోధం చేసుకొనక వశం చేసుకో అంతేకాని నువ్వే చిత్తానికి "చిత్తం, చిత్తం" అంటూ దాస్యం చేయకూడదు. మదోన్మత్తమైన రాక్షస భావాన్ని విడిచిపెట్టు. నీకు భయపడి ఎవరూ నీ ఎదుట హితం చెప్పటం లేదు. అందరూ నీ మనస్సుకు నచ్చేవే చెప్తున్నారు తప్ప హితమైనది చెప్పటం లేదు.నువ్వేమో, రాక్షసరాజా! లోకాలు అన్నింటినీ క్షణంలో జయించావు; కానీ నీ లోని మనస్సునూ, ఇంద్రియాలనూ గెలువలేకపోయావు; వాటి ముందు నువ్వు ఓడిపోయావు; కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు అనే ఆరుగురు శత్రువులు నిన్ను బందీ చేశారు; ఆ భయంకరమైన శత్రువులను అరిషడ్వర్గాలు అంటారు; వాటిని జయించి నశింపజేసావంటే జీవకోటి సర్వంలోనూ నీకు విరోధి ఎవ్వరూ ఉండడు. నా విన్నపం మన్నించు. మంచి మనస్సుతో మరొకసారి ఆలోచించు; కర్మ బంధాలను త్రెంచివెయ్యి; భేదభావం లేకుండా చక్కని సమదృష్టి అలవరచుకో; నిరంతరం మనసంతా మాధవునిపై లగ్నం చెయ్యి అని పలికాడు పరమ భక్తశిఖామణి ప్రహ్లాదుడు.

భగవంతుడు సర్వవ్యాపి అని కొడుకు ప్రహ్లాదుడు చెప్పగా, తండ్రి హిరణ్యకశిపుడు ఇలా అంటున్నాడు. ఓరి డింభకా! పద్మాక్షుడు విష్ణుమూర్తి సర్వవ్యాపి అన్నిట ఉంటాడని ఇంత గట్టిగా చెప్తున్నావు. అయితే మరి ఈ స్తంభంలో చూపించగలవా ఆ చక్రం గిక్రం పట్టుకు

తిరిగేవాణ్ణి. నువ్వు చెప్పినట్లు ఈ స్తంభంలో చక్రిని చూపకపోతే, ఎలాగూ నీ తల త్రెంచి నేల మీద పడేస్తాను కదా. అప్పుడు నిన్ను కాపాడటానికి విష్ణువు రాగలడా? అడ్డు పడగలడా?" అలా తండ్రి పెద్దగా గద్దించాడు.

భక్తవత్సలుని పరమ భక్తుడైన ఆ ప్రహ్లాదుడు ఇలా పలికాడు."ఆ విశ్వాత్ముడు విష్ణువు బ్రహ్మ దగ్గర నుండి గడ్డిపరక దాకా సమస్త ప్రపంచంలోనూ నిండి ఉన్నాడు. అటువంటప్పుడు, ఇంత పెద్ద స్తంభంలో ఎందుకు ఉండడు? ఈ స్తంభంలో పరంధాముడు ఉన్నాడు అనటంలో ఎటువంటి అనుమానమూ లేదు. నిస్సందేహంగా ఉన్నాడు. కావాలంటే ఇప్పుడు ప్రత్యక్షంగా కనిపిస్తాడు "అలా అనే సరికి హిరణ్యాక్షుడు ఒక్కసారిగా వికటాట్టహాసం చేసాడు. చివాలున లేచి సింహాసనం మీంచి క్రిందికి ఉరికి వచ్చాడు. ఒరలో ఉన్న ఖడ్గాన్ని లాగి ఝుళిపించి భక్తాగ్రేసరుడైన ప్రహ్లాడుడిని భయపెడుతూ ధిక్కరించి ఇలా గర్జించాడు. "ఒరే! వినరా! మూర్ఖా! అర్భకా! ఎంతో గొప్పగా విష్ణువు విశ్వాత్మకుడు అంటున్నావు. అయితే దీంట్లో ఉన్నాడా?" అంటూ మదోన్మత్తుడు అయి; ఆవేశంతో ఆ రాక్షస రాజు హిరణ్యకశిపుడు అరచేతితో; ఆ స్తంభాన్ని బలంగా చరిచాడు.

అలా శ్రీ నరసింహస్వామి ఆవిర్భావానికి నాంది పడింది.

శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పావననరసింహస్వామి స్వయంభూ పుణ్యక్షేత్రము
పావన నరసింహస్వామి కాలని,రవ్వలకొండ,బనగానపల్లె-518124 కర్నూలు జిల్లా (A.P)

# 9 వ మనోభీష్ట వ్రత పూజ కథ

ప్రహ్లాదుని విష్ణు భక్తి వలన హిరణ్యకశిపుడు మరింత శత్రుత్వం పెంచుకున్నాడు. అతని మనస్సు రోషంతో కుతకుతలాడిపోతున్నది. ఆ రోషాగ్ని జ్వాలలు చెలరేగి అతనిలోని విజ్ఞానము,అణుకువలను కాల్చివేలశాయి. తామస గుణం వల్ల పట్టలేని ఆవేశంతో ప్రహ్లాదునిపై హుంకరించి,'ఈ స్తంభములో చూపించ ' అంటూ తన గధతో బలంగా మోదాడు. అంతే ఆ స్తంభము ఫెళఫెళమని భయంకర ధ్వని చేసింది.సంస్తము లోకం ఒక్కసారి ఉలిక్కిపడింది. స్తంభము చిన్నాభిన్నమైంది. దానిలో నుంచి దేదీప్యమానమైన దివ్య తేజస్సుతో నరసింహదేవుడు ఆవిర్భవించాడు.

స్తంభము నుంచి ఆవిర్భవించిన ఆ ఉగ్రనరసింహున్ని వర్ణించడము ఎవరి తరము. ఆస్వామి అడుగువేస్తుంటే భూమండలము అదరుతున్నది.భూమిని మోసే అష్టదిగ్గజాలు,పర్వతాలు,కూఅర్మరాజు అణగి మణగి పోతున్నారు.ఉగ్రనరసింహుని ఊరువులు ఐరావతము తొండములా బలిష్ఠంగా బలముగా ఉన్నాయి.గంగానదిలో సుళ్ళుతిరుగుతున్న మడుగులా ఆయన నాభి గంభీరంగా వున్నది. శ్రీ నరసింహుడు పిడికిలంత నడుముతో,విశాలమైన అతి కఠినమైన వక్షస్థలముతో, పీతాంభరాలతో ప్రకాశిస్తున్నాడు. వజ్రాయుధములాంటి

గోళ్ళుతో,పర్వత శిఖలా అనిపించే భాహువులు,సాగరానికి చెలియకట్టలలాగ ఉన్నాయి.

మందర పర్వతాన్ని కవ్వంలా చేసి చిలికేటప్పుడు గిరిగిర తిరిగే ఆ గిరి వేగానికి పాలసముద్రంలో పుట్టి ఆకాశం అంతా ఆవరించిన తుంపర్లు వలె ఆ భీకరావతారుని కేసరాలు భాసిల్లుతున్నాయి.శరీరం మీది రోమాలు నిండు పున్నమి రాత్రి ప్రకాశంచే వెన్నెల వలె వెలిగిపోతోంది. ఆ నరసింహుని సింహగర్జనకు అష్టదిగ్గజాలైన కుముదము, సుప్రతీకము, వామనము, ఐరావతము, సార్వభౌమాల చెవులు పగిలిపోతున్నాయి. ఆ నరసింహ మూర్తి తెల్లని దేహం వెండికొండలా ప్రకాశిస్తూ, చూడటానికి శక్యంకాని విశేష కాంతితో వెలుగిపోతోంది. ఆ శరీరకాంతులు శత్రువులైన రాక్షసుల గర్వాంధకారాన్ని చీల్చి వేస్తున్నాయి. ఆ నరకేసరి ఆకారం ప్రహ్లాదునికి సంతోష కారణంగానూ, హిరణ్యకశిపునికి సంతాప కారణంగానూ ఉంది. ఆ నరసింహ రూపుని అంతరంగం కరుణారసంతోనూ, బహిరంగం వీరరసంతోనూ విరాజిల్లుతూ ఉన్నాయి. దివ్యప్రభావ సంపన్నుడైన శ్రీనరసింహావతారుడు ఈ విధంగా సభా స్తంభం మధ్య నుండి ఆవిర్భవించాడు.

పరమాద్భుతమైన శ్రీనరసింహ ఆవిర్భావ దృశ్యం చూసిన హిరణ్యకశిపుడు నిశ్చేష్టుడై ఇలా అనుకున్నాడు.చిన్న పిల్లాడు సాహసంగా పలికిన మాటను నిలబెట్టడానికి, తాను సర్వాత్ముకుడ నని నిరూపించడానికి, విష్ణువు ఇలా నరసింహరూపం ధరించి నన్ను శిక్షించటానికే వచ్చాడు. ఇక శ్రీహరి చేతిలో మరణం తప్పదు

అప్పుడు, గరుత్మంతుడు పాములను పట్టుకుని చీల్చే విధంగా, నృసింహావతారుడు ఆగ్రహంతో వజ్రకఠోరకాయుడూ; అచంచల ఉత్సాహవంతుడూ; మహాబాహుడూ; ఇంద్ర అగ్ని యమాదులకు మిక్కిలి భయం పుట్టించేవాడూ; దానవవంశ శుభంకరుడూ; దుస్సహ పరాక్రమం గలవాడూ అయిన హిరణ్యకశిపుడిని పట్టుకుని బలవంతంగా తన తొడలపై అడ్డంగా పడేసుకొన్నాడు. వాడి రొమ్ము తన వాడి గోళ్ళతో చీల్చాడు.

ఆ విధంగా బ్రహ్మదేవుడు ఇచ్చిన వరాలకు భంగం కలుగకుండా; కేవలం నరరూపం కానీ, మృగరూపం కానీ కానటువంటి నరసింహ రూపంతో; రాత్రి గానీ, పగలు గానీ కానట్టి సంధ్యాసమయంలో; లోపల కానీ, వెలుపల కానీ కానటువంటి సభాభవనపు గడప మీద; ఆకాశం కానీ, భూమీ కానీ కానట్టి తన ఊరు ప్రదేశంలో (ఒళ్ళో); ప్రాణం ఉన్నవీ కానీ, ప్రాణం లేనివి కానీ కాని గోళ్ళతో సంహరించాడు. అలా ఉగ్రనరసింహస్వామి ముల్లోకాలకూ గుండెల్లో గాలంలా తయారైన ఆ రాక్షసరాజు హిరణ్యకశిపుడిని చంపాడు.



# 10 వ మనోభీష్ట వ్రత పూజ కథ

విష్ణువు నాలగవ అవతారము నరసింహావతారము. హిరణ్యకశిపుని చంపిన తర్వాతకూడ స్వామి వారు శాంతించలేదు. దేవతల అభ్యర్థన మేరకు ప్రహ్లాదుడు స్వామిని స్తుతించి శాంతింప చేస్తాడు. ప్రహ్లాదుడిని దీవించి, పట్టాభిషక్తిడినిచేసి శాంతరూపుడైన నరసింహుడు అడవులో విహరిస్తుంటాడు. అక్కడ లక్ష్మీవతారమైన చెంచులక్ష్మిని చూసి మోహించి ప్రేమించి వివాహము చేసుకుంటాడు. అప్పటినుంచి శ్రీ చెంచులక్ష్మీ సమేత పావన నరసింహాస్వామిగా ప్రసిద్ధుడై భక్తుల సేవలను అందుకుంటున్నారు. స్వామి వారిపై భక్తితో వారి లీలామహత్యముతో దేశంలో ఎన్నో నరసింహాలయాలు వెలిసాయి. దైవాన్ని బయట వెదికే ఆస్తికుడు, దైవాన్ని చూడలేని నాస్తికుడితో సమానం. ఎందుకంటే నాస్తికులు వస్తువులను చూసినట్లు దైవాన్ని కూడా తాము కళ్ళతో చూస్తేనే నమ్ముతామని వితండవాదం చేస్తారు ! బాహ్యంగా కళ్ళకు కనిపించడు కనుక దేవుడు లేడని అంటారు. దైవాన్ని బయట దర్శించాలనుకునే ఆస్తికుడి పరిస్థితి కూడా అంతే. తాను దైవాన్ని బయట చూడలేడు. క్షణకాలం చూసినా అది ఇతరులకు చూపలేడు.

కాబట్టి ఆ ఇద్దరూ సమానమే. మనలోని చైతన్యమే మనని కదిలిస్తుంది. మనతో అది పనులు చేయిస్తుంది. చైతన్యమే దైవం. దైవాన్ని ఎన్ని రూపాల్లో కొలిచినా ఆ దైవానికి తొలి ప్రతిరూపానివి నీవే. నీ జీవితమే

భగవంతుని ఉనికి. కేవలం జీవించి ఉన్నందుకే ఆ దైవానికి నమస్కారం చేయటం నిజమైన భక్తి !

ఈ స్వాతిపూజను ఆచరించండి - స్వామివారి కృపాకటాక్షములు పొందండి.



# 11 వ మనోభిష్ట వ్రత పూజ కథ

విశ్వాన్నంతా వ్యాపించి, ఉత్పత్తికి,పెంపుకు,లయములకు ఎవరు కారణభూతులవుతున్నారో,వారిని దేవుడు అని మన వేద ఋషులు చెప్పుతున్నారు.

అయితే దేవుడు మనకెందుకు కనిపించడము లేదు? అనే సందేహం మనందరికి కలుగుతున్నది. దీనికి కారణమైన నిజాన్ని పరిశీలిద్దాము.

భౌతికమైన మన శరీర అవయవాలకు వున్న శక్తి చాలా పరిమితమైనది. మన కాళ్ళతో ఈ మొత్తము విశ్వాన్ని నడచి రాలేము. మన చేతులతో కైలాస పర్వతాన్ని ఎత్తలేము.మన కళ్ళతొ అతి సూక్ష్మమైనదానిని చూడలేము. అలాగే అతి పెద్ద కాంతివంతమైన పదార్థాన్ని కూడ లేవు.

ఆకాశము మన కంటికి కనిపించదు. కాని చూస్తున్నామనే భ్రమలో వున్నాము. కళ్ళు భౌతికమైన పదార్థాలను మాత్రమే చూడగలవు.

ఋషులు,భక్తులు దేవున్ని చూశారు కదా అన్న అనుమానము మనకు వస్తుంది. నిజానికి,వీరు భగవంతున్ని చూడలేదు దర్శించారు.

చూడడానికి,దర్శించాడానికి కొంత వ్యత్యసము వున్నది. మాములు భౌతికమైన కళ్ళతో భౌతికమైనవి చూడగలము. మనోనేత్రము ద్వారా భౌతికము కానివాటిని దర్శించవచ్చును. దేవుడు మనోనేత్రానికి దర్శనమిస్తాడు.

మనోనేత్రముతో భగవంతున్ని దర్శించము ఎలా?

భూలోకములోని సమస్త జీవరాశి నిర్మాణము పంచభూతాల యొక్క శక్తుల సమ్మిళితము. అందువలననే ఈ లోకములోని జీవులన్నీ భూమిని ఆశ్రయించి జీవిస్తున్నాయి.పంచభూతాల తత్వాలు మన శరీరాన్ని ఆవహించి ఉన్నంత వరకు దేవున్ని ధర్శించలేము. పంచభూత తత్త్వాలనూ,వాటి గుణాలనుత్యజించాలి.

ఆకాశానికి శబ్ద గుణం వుంటుంది.వాయువుకు శబ్దము మరియు స్పర్శ గుణాలు ఉంటాయి. అగ్ని శబ్దము స్పర్శ మరియు రూప గుణాలు, జలముకు శబ్ద, స్పర్శ, రూప, రసము (రుచి)లు ఉంటాయి. భూమి కి ఉన్న గుణాలు ఐదు…శబ్ద, స్పర్శ, రూప, రస మరియు గంధాలు. ఈ ఐదు గుణాలూ…పాంచభౌతిక తత్త్వాలు గల మన శరీరానికి ఉన్నాయి కనుకనే మనం భూమిని ఆశ్రయించి జీవిస్తున్నాం.

కేవలం ఒకే ఒక గుణమున్న (శబ్దం) ఆకాశాన్నే మనం చూడలేనప్పుడు… ఏ గుణము లేని ఆ 'నిర్గుణ పరబ్రహ్మ' ఎలా ఈ భౌతిక నేత్రానికి కనిపిస్తాడు ? అలా చూడాలంటే మన మనోనేత్రాన్ని తెరవాలి. దాన్ని తెరవాలంటే…, పాంచభౌతిక తత్త్వాలైన గుణాలను, అనగా…ప్రాపంచిక విషయ వాసనలను త్యజించాలి. అప్పుడు నీవు 'నిర్గుణుడ' వు అవుతావు. అప్పుడు నీవే 'పరమాత్మ' వు అవుతావు. నిన్ను నీలోనే దర్శించుకుంటావు. అదే 'అహం బ్రహ్మాస్మి' !_

దైవాన్ని దర్శించడమంటే మనల్ని మనం తెలుసుకోవడమే . అదే దైవ సాక్షాత్కారం.

# రవ్వలకొండ

## శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మీ సమేత పావన నరసింహస్వామి

# సగుణమంజరి

నిత్యము పారాయణం చేసిన భక్తులందరికి సర్వపాపములు తీరి సర్వాభిష్టాలు సమకూరి సర్వశుభములు చేకూరును.

1. జగతికి మూలమైన ఆది దేవా !
పాలకడలి శేషశయనా! లక్ష్మీ వల్లభా!
భక్త హృదయా! సృష్టి విలాసా!,మహా విష్ణో!
కేశవ! జయజగధీశ హరే!
శ్రీచెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
రవ్వలకొండ మూర్తీవాసా నమో నమ:

2. దయాఘనా ! నిర్మల చైతన్యా! మహాబాహో!
దశావతారా! ఆనంద స్వరూపా! లక్ష్మీహృదయా!
అనంతనాధా! త్రిమూర్తిరూపా! చక్రధారీ!
కేశవ! జయజగధీశ హరే!
శ్రీచెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
రవ్వలకొండ మూర్తీవాసా నమో నమ:

3. చిన్మయ, ఆత్మ స్వరూపా! అనంతలక్ష్మీనాథా!
ప్రళయకాలమున జీవరాశులను దాటించిన
శ్రీమన్నారాయణ వేదరక్షకా!మత్స్యావతారా!

చెలి నీవే,చుట్టము నీవే,ఆత్మ స్వరూపుడవు నీవే

కేశవ! జయజగధీశ హరే!

శ్రీచెంచులక్ష్మి సమేత పావన నరసింహ

రవ్వలకొండ మూర్తీవాసా నమో నమ:

4. క్షీరసాగర మధనం- కూర్మావతారం

మందరగిరికి ఆధారమయి కార్యము సఫలముజేసినావు.

జనించిన త్రిజగన్మోహిని శ్రీమహాలక్ష్మిని ఎదలో నిల్పుకున్నావు

మోహినిపై అమృతమును సురులకు పంచినావు

ధరణీ ధరణ! సుధర్శనా!మధుసూధనా!

కేశవ! జయజగధీశ హరే!

శ్రీచెంచులక్ష్మి సమేత పావన నరసింహ

రవ్వలకొండ మూర్తీవాసా నమో నమ:

5. సాధు పరిరక్షకా! దుష్టశిక్షకా! శ్రీహరీ!

మహా సూకరమై హిరాణ్యాక్షున్ని చంపి,భూమినుద్ధరించి

వేదములు కాపాడిన వరాహవతారా! గరుడవాహకా!

ప్రళయకాలమందు బ్రహ్మస్తుతించిన యజ్ఞవరాహవతారా!

తిరుమలకొండపై వెలసి,శ్రీవేంకటేశ్వరునికి ఆవాసమిచ్చిన

కేశవ! జయజగధీశ హరే!

శ్రీచెంచులక్ష్మి సమేత పావన నరసింహ

రవ్వలకొండ మూర్తీవాసా నమో నమ:

6. ఇంతై ఇంతై వటుండింతై

త్రివిక్రముడవై జగతిని రెండడుగులతో కప్పావు

మూడవ అడుగుతో బలి చక్రవర్తిని పాతాళానికి పంపావు

పాతాళానికి రాజునుచేసి వరాహమై కాపలాకాస్తివి.

శ్రీహరి అవతారా! అధితి పుత్రా వామనా!

కేశవ! జయజగధీశ హరే!

శ్రీచెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

రవ్వలకొండ మూర్తీవాసా నమో నమ:

7. భార్గవరామా!  పరమ శివుడిని మెప్పించావు

పరశువును ఆయుధముగా పొంది

పరశురాముడవై నావు

కార్తవీరుని దుష్కార్యమునకు వాని కుమారుల వధించి

తండ్రిని బతికించి క్షత్రియ జాతిపై ఆగ్రహంతో

అధికార మధాంద క్షత్రియులను

ఇరపై ఒక్కమార్లు దండెత్తి

శిక్షించిన అవతారమూర్తీ పరశురామా!

సీతా స్వయంవరంలో విష్ణుచాపాన్ని రామునికిచ్చి

పరశురామునికి రామునికి భేదము లేదని తెల్పిన

శ్రీహరి అవతారమూర్తీ పరశురామా!

భీష్మ,ద్రోణ,కర్ణుల గురువైన శ్రీదత్తాత్రేయ శిష్యా!

కేశవ! జయజగధీశ హరే!

శ్రీచెంచులక్ష్మి సమేత పావన నరసింహ్
రవ్వలకొండ మూర్తీవాసా నమో నమ:

8. రావణాది రాక్షసులను సంహరించి
జీవితములో ఎన్నో కష్టాలను ఎదుర్కొని
ధర్మపరిపాలనలో ఆదర్శ పురుషుడువైన
రామావతారా శ్రీహరి ! సీతారామా!
మానవుల సంబంధ బాంధవ్యములను
ఆదర్శ జీవనానికి ప్రమాణముగ నిల్పిన రామా!
కేశవ! జయజగధీశ హరే!
శ్రీచెంచులక్ష్మి సమేత పావన నరసింహ్
రవ్వలకొండ మూర్తీవాసా నమో నమ:

9. గీతోపదేశముతో అర్జునునికి సత్యదర్శనముచేసి
భగవద్గీతను లోకానికి ఉపదేశించి జగద్గురువైన
పరిపూర్ణవతారమూర్తీ! శ్రీకృష్ణా! పరంధామా!
దుష్టశిక్షణ,శిష్టరక్షణ చేసిన లీలావతారా!
కేశవ! జయజగధీశ హరే!
శ్రీచెంచులక్ష్మి సమేత పావన నరసింహ్
రవ్వలకొండ మూర్తీవాసా నమో నమ:

10. భక్తుని మాటను నిజం చేయుటకై అవతరించిన మూర్తీ!
సేవకుని (జయవిజయులు) శాపము నుంచి
ముక్తుని చేసిన మూర్తీ!

ఇలా కుదరదు అలాకుదరదు  అని హిరణ్యకశిపుని చంప

ఎన్నో నియంత్రణలువున్నా నరసింహరూపుడై

రాక్షస వధ చేసిన ఉగ్ర నరసింహా

ప్రహ్లాద వరదా శ్రీ నరసింహావతారా!

కేశవ! జయజగధీశ హరే!

శ్రీచెంచులక్ష్మి సమేత పావన నరసింహా

రవ్వలకొండ మూర్తీవాసా నమో నమ:

11. శ్రీమూర్తీ సంకల్పబలము-ధీక్షాఫలమున

కాలజ్ఞాన వీరబ్రహ్మేంద్రుడు నడయాడిన

రవ్వలకొండపై వెలసిన సర్వాంతర్యామి

నిన్ను కొలిచిన చాలు సర్వాభీష్టాలు నెరవేరు

ఈ  సగుణమంజరిని పఠించిన చాలు

నశించు సర్వపాపములు-తీరు కష్టనష్టములు

భక్తులందరికి జరుగు అన్ని శుభాశుభములు

భక్త,పండిత పామర సేవలుగొను శ్రీహరిరూపా!

కేశవ! జయజగధీశ హరే!

శ్రీచెంచులక్ష్మి సమేత పావన నరసింహా

రవ్వలకొండ మూర్తీవాసా నమో నమ:

"రవ్వలకొండ శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి -

సగుణమంజరి" సంపూర్ణం

## శ్రీనరసింహ సగుణమంజరి

## వ్యాఖ్యానము

**1. వ్యాఖ్యానము:**

**హిందూ మత సంప్రదాయంలో త్రిమూర్తులుగా కొలువబడే ముగ్గురు ప్రధాన దేవుళ్ళలో విష్ణువు ఒకడు. బ్రహ్మను సృష్టికర్తగాను, విష్ణువును సృష్టి పాలకునిగాను, శివుని సృష్టి నాశకునిగాను భావిస్తారు. విష్ణువు లేదా శ్రీమన్నారాయణుడు సర్వలోకైకనాధుడు.**

**సృష్టికి మూలము,ఆధారము మరియు ముదటి వాడైన దేవా,పాల సముద్రములో లక్ష్మిదేవిని హృదయములో ధరించి,శేషు(పాము)ను పానుపుగా చేసుకొని,భక్తులహృదయాలలో వుండి వారి సేవలు పొందు సృష్టి విలాసుడైన మహావిష్ణువు అవతారమైన నారసింహా! రవ్వలకొండను వాసము చేసుకొని మూర్తిచే(బాలిశెట్టి పావన నరసింహమూర్తి) మూర్తిపైన శ్రీచెంచులక్ష్మి సమేత పావన నరసింహా నీకు నమస్కరిస్తున్నాము**

**2. వ్యాఖ్యానము:**

**దేవతలలో గొప్ప దయ కల్గి, ప్రశాంతముగా మమ్ములను ఎరుక(చైతన్య) పరచు గొప్ప భుజములు గల్గిన వాడా! పది అవతారములు ధరించిన వాడా! ఆనందకరమైన మంచి రూపము గల్గినవాడా! శ్రీలక్ష్మిదేవిని హృదయమున కల్గి,అనంతమనే పామును పానుపుగా గల్గి, త్రిమూర్తులలో ఒకడవై, సుధర్శనమనే చక్రాన్ని ఆయుధముగా గల్గిన మహావిష్ణువు అవతారమైన నారసింహా! రవ్వలకొండను వాసము చేసుకొని మూర్తిచే(బాలిశెట్టి పావన నరసింహమూర్తి) మూర్తిపైన శ్రీచెంచులక్ష్మి సమేత పావన నరసింహా నీకు నమస్కరిస్తున్నాము**

**3. వ్యాఖ్యానము:**

శ్రీమహా విష్ణువు అవతారములలో మొదటి అవతారము మత్స్యవతారం.ఈ అవతారములో రెండు పనులు చేశాడు. ప్రళయము వచ్చి కొట్టుకుపోతువున్న జీవరాశులను, తాను చేప అవతారము ఎత్తి నావ(పడవ)మాదిరిగా వొడ్డు చేర్చారు.. అలాగే వేదాలను రక్షించారు.

అనంత జ్ఞానము,ఆత్మ స్వరూపుడు,లక్ష్మీనాథుడైన శ్రీ మన్నారాయణుడే ప్రియమైనవాడు,బంధువు,ఆత్మ స్వరూపుడు అయిన మహావిష్ణువు అవతారమైన నారసింహా! రవ్వలకొండను వాసము చేసుకొని మూర్తిచే(బాలిశెట్టి పావన నరసింహమూర్తి) మూర్తిపైన శ్రీచెంచులక్ష్మీ సమేత పావన నరసింహా నీకు నమస్కరిస్తున్నాము

**4. వ్యాఖ్యానము:**

హిందూ ధర్మ పురాణాల లో శ్రీమహావిష్ణువు యొక్క దశావతారాల లో రెండవ అవతారం కూర్మావతారము. కూర్మము అనగా తాబేలు. దేవదానవులు అమృతము కోసము పాలసముద్రాన్ని మథించడానికి మందర పర్వతాన్ని కవ్వంగా నిర్ణయించి, పాలసముద్రంలో వేస్తే అది కాస్తా ఆ బరువుకి పాలసముద్రంలో మునిగిపోతుంటే, విష్ణుమూర్తి కూర్మావతారములో దానిని భరిస్తాడు. ఇది కృతయుగం లో సంభవించిన అవతారం.

అలా దేవదేవుని అండతో సముద్రమథన కార్యం కొనసాగింది. ముందుగా జగములను నాశనము చేయగల హాలాహలము ఉద్భవించింది. దేవతల మొర విని, కరుణించి, పరమశివుడు హాలాహలాన్ని భక్షించి, తన కంఠంలోనే నిలిపాడు. అందుచేత ఆయనను గరళకంఠుడు అనీ, నీలకంఠుడు అనీ అంటారు. తరువాత సుర (మధువు), ఆపై అప్సరసలు, కౌస్తుభము, ఉచ్చైశ్రవము, కల్పవృక్షము, కామధేనువు, ఐరావతం వచ్చాయి. ఆ తరువాత త్రిజన్మోహినియైన శ్రీలక్ష్మీదేవి ఉద్భవించింది. సకలదేవతలు ఆమెను అర్చించి, కీర్తించి, కానుకలు సమర్పించుకొన్నారు. ఆమె శ్రీమహావిష్ణువును వరించింది. చివరకు ధన్వంతరి అమృత కలశాన్ని చేతబట్టుకొని బయటకు వచ్చాడు. తరువాత విష్ణువే మోహినిగా ఆ అమృతం దేవతలకు దక్కేలా చేశాడు.అటువంటి మహావిష్ణువు అవతారమైన నారసింహా!

రవ్వలకొండను వాసము చేసుకొని మూర్తిచే(బాలిశెట్టి పావన నరసింహమూర్తి) మూర్తిపైన శ్రీచెంచులక్ష్మి సమేత పావన నరసింహా నీకు నమస్కరిస్తున్నాము

**5. వ్యాఖ్యానము:**

శ్రీవరాహమూర్తి, వరాహావతారము, వరాహ స్వామి - ఇవన్నీ శ్రీమహావిష్ణువు మూడవ అవతారమును వర్ణించే నామములు. ఈ దశావతారాలలో మూడవ అవతారము వరాహావతారము. మహాలక్ష్మిని సంబోధించే "శ్రీ" పదాన్ని చేర్చి శ్రీవరాహమూర్తి అని ఈ అవతార మూర్తిని స్మరిస్తారు. వరాహావతారం హిరణాక్షుడిని చంపి, భూమిని ఉద్ధరించి, వేదములను కాపాడిన అవతారము.

మహాప్రళయం సంభవించింది. భూమి జలంలో మునిగిపోయింది. బ్రహ్మ చింతాక్రాంతుడై నిఖిల జగత్తును కల్పనచేశాను. స్వాయంభువ మనువు నివసించేందుకు ఆధారభూతమైన భూమి ఇప్పుడు లేకుండా పోయిందే అని భావిస్తూ, సర్వభూతాంతరాత్ముడైన పుండరీకాక్షుని స్మరించసాగాడు. ధ్యాన నిమగ్నుడైన బ్రహ్మ నాసిక (ముక్కు) నుంచి, బొటనవేలు పరిమాణమున్న యజ్ఞవరాహ మూర్తిగా శ్రీహరి విశ్వంభరోద్ధారణకై జన్మించాడు. ఆది వరాహ మూర్తి, యజ్ఞవరాహ మూర్తి, మహా సూకరం అని నామాలు కూడా ఉన్నాయి. తిరుమల కొండలపై మొదట వెలసిన స్వామి వీరే, వీరి అనుమతితోనే వేంకటేశ్వరుడు అక్కడ నివాసము ఏర్పాటుచేసుకున్నారు.

హిరణ్యాక్షుడితో భయంకరంగా యుద్ధం చేసి, చక్రాయుధంతో వానిని సంహరించి, భూమాతని జలము పై నిలిపిన స్వామి, వేదాలను రాక్షసుల బారినుండి రక్షించిన స్వామి.అటువంటి మహావిష్ణువు అవతారమైన నారసింహా! రవ్వలకొండను వాసము చేసుకొని మూర్తిచే(బాలిశెట్టి పావన నరసింహమూర్తి) మూర్తిపైన శ్రీచెంచులక్ష్మి సమేత పావన నరసింహా నీకు నమస్కరిస్తున్నాము

**6.: వ్యాఖ్యానము:** వామనుడు లేదా త్రివిక్రముడు, హిందూ పురాణాల ప్రకారం శ్రీమహావిష్ణువు యొక్క దశావతారాలలో ఐదవ అవతారం. వామనుడు అదితి కి పుత్రునిగా

జన్మించి, బలి చక్రవర్తి దగ్గరనుండి మూడు అడుగుల నేల అడిగి త్రివిక్రముడై మొత్తం జగత్తునంతా రెండు అడుగులతో, మిగిలిన ఒక అడుగుతో బలి చక్రవర్తిని పాతాళానికి పంపించి అక్కడ రాజుని చేసి తానే స్వయంగా వరాహ రూపంలో ఆ రాజ్యానికి కాపలాగా మారతాడు. వామనుడు అనగానే తెలుగు వారికి "ఇంతై ఇంతై వటుండంతై " అన్న పోతన భాగవత పద్యము తెలుగునాట సుపరిచితం.

దేవాసుర యుద్ధంలో ఇంద్రునితో ఓడి పోయిన బలి, రాక్షస గురువైన శుక్రాచార్యుల దయ వలన బ్రతికి, గురూపదేశంతో విశ్వజిత్‌యాగం చేసి బంగారు రథము, మహాశక్తివంతమైన ధనుస్సు, అక్షయతూణీరములు, కవచము, శంఖములు పొందుతాడు. బలగర్వితుడై ఇంద్రుని మదమణిచేందుకు, రాక్షసులనందరినీ ఒకచోటచేర్చి, యుద్ధమునకు సంసిద్ధం చేసి అమరావతిపై దండెత్తుతాడు. ఆ దుర్భర దానవ శంఖా విర్భూత ధ్వనులు నిండి, విభుదేంద్ర వధూగర్భములు పగిలి, లోపలి శిశువులు ఆవురని ఆక్రోశించుచుండ, దేవతలు బృహస్పతి వచనములు విని అమరావతి వీడి పారిపోయారు.

ఛలయసి విక్రమణే బలి మద్భుత వామన
పదనఖ నీరజ నతజన పావన
కేశవ ధృత వామన రూప జయ జగదీశహరే -- జయదేవుని దశావతార స్తోత్రము
ఈ వామనావతార గాథను విన్న వారు, చదివిన వారు సకల శుభాలను పొందుతారు. దైవారాధన సమయంలో ఎవరైతే త్రివిక్రమ పరాక్రమాన్ని స్మరించుకుంటారో వారికి నిత్య సౌఖ్యాలు కలుగుతాయని ప్రతీతి.
అటువంటి మహావిష్ణువు అవతారమైన నారసింహా! రవ్వలకొండను వాసము చేసుకొని మూర్తిచే(బాలిశెట్టి పావన నరసింహమూర్తి) మూర్తిపైన శ్రీచెంచులక్ష్మీ సమేత పావన నరసింహా నీకు నమస్కరిస్తున్నాము

**7. వ్యాఖ్యానము:**

శ్రీమహావిష్ణువు దశావతారములలో పరశురామావతారము ఆరవది. త్రేతాయుగము ఆరంభములో జరిగింది. అధికార బల మదాంధులైన క్షత్రియులను శిక్షించిన అవతారమిది. పరశురాముని భార్గవరాముడు, జామదగ్ని అని కూడా అంటారు.
ఋచీకుని కుమారుడు జమదగ్ని. జమదగ్ని కొడుకు పురుషోత్తమాంశతో జన్మించినవాడు పరశురాముడు. భృగు వంశాను చరితంగా జమదగ్నికి కూడా కోపము మెండు. ఆయన పత్ని రేణుకాదేవి. జమదగ్ని, రేణుకల చిన్న కొడుకు పేరు పరశురాముడు. పరశురాముడు శివుని వద్ద అస్త్రవిద్యలను అభ్యసించి, అజేయ పరాక్రమవంతుడై, ఆయన నుండి అఖండ పరశువు (గండ్ర గొడ్డలి) పొంది, పరశురాముడైనాడు.
హైహయ వంశజుడైన కార్తవీర్యార్జునుడు శాపవశమున చేతులు లేకుండా జన్మించాడు. గొప్ప తపస్సుచేసి, దత్తాత్రేయుని ప్రసన్నము చేసుకొని, వేయి చేతులు పొంది, మహావీరుడైనాడు. ఒకమారు ఆ మహారాజు వేటకై వెళ్ళి, అలసి జమదగ్ని ఆశ్రమానికి చేరుతాడు. ఆ మహర్షి కార్తవీర్యార్జునునికి, ఆయన పరివారానికి పంచభక్ష్యాలతో భోజనం పెడతాడు. ఆ మహర్షి ఆర్భాటం చూసిన కార్తవీర్యార్జునుడు ఆశ్చర్యపడి, దీనికి కారణం అడుగగా జమదగ్ని తన దగ్గర కామధేనువు సంతానానికి చెందిన గోవు వల్ల ఇది సాధ్యపడింది అని తెలిపాడు. ఆ గోవును తనకిమ్మని ఆ మహారాజు కోరతాడు. జమదగ్ని నిరాకరిస్తాడు. కార్తవీర్యార్జునుడు బలవంతంగా ఆ గోవుని తోలుకుపోతాడు. పరశురాముడు ఇంటికి వచ్చి విషయం గ్రహించి మాహిష్మతికి పోయి కార్తవీర్యార్జునునితో యుద్ధంచేసి అతని వెయ్యిచేతులు, తలను తన అఖండ పరశువుతో ఛేదిస్తాడు. ఈ విషయాన్ని తన తండ్రికి విన్నవించగా తండ్రి మందలించి పుణ్యతీర్థాలు సందర్శించి రమ్మంటాడు. ఒక సంవత్సరం పాటు వివిధ పుణ్యక్షేత్రాలు దర్శించి వస్తాడు.

ఒకరోజు పరశురాముడు ఇంట్లోలేని సమయం చూసి, కార్తవీర్యార్జునుని కుమారులు జమదగ్ని తల నరికి మాహిష్మతికి పట్టుకు పోతారు. పరశురాముని తల్లి రేణుక తండ్రి శవంపై పడి రోదిస్తూ 21 మార్లు గుండెలు బాదుకుంటుంది. పరశురాముడు మాహిష్మతికి పోయి

కార్తవీర్యార్జునుని కుమారులులను చంపి జమదగ్ని తలను తెచ్చి మెండానికి అతికించి బ్రతికిస్తాడు.

ఆ తరువాత పరశురాముడు యావత్ క్షత్రియ జాతిపై ఆగ్రహించి వారిపై 21 మార్లు దండెత్తి క్షత్రియవంశాలను నాశనం చేస్తాడు. శ్యమంతక పంచకమనే 5 సరస్సులను క్షత్రియుల రక్తంతో నింపి పరశురాముడు తల్లిదండ్రులకు తర్పణం అర్పిస్తాడు. దశరథునివంటి కొద్దిమంది రాజులు గోవుల మందలలో దాగుకొని తప్పుకొన్నారు. తరువాత పరశురాముడు భూమినంతటినీ కశ్యపునకు దానమిచ్చి తాను తపస్సు చేసుకోవడానికి వెళ్ళిపోయాడు.పరశురాముడు మహా పరాక్రమవంతుడు.

సీతా స్వయంవరంలో శ్రీ రాముడు శివ ధనుస్సును విరచిన తరువాత సీతారాముల కల్యాణం జరిగింది. తన గురువైన శివుని విల్లు విరచినందుకు పరుశురాముడు కోపించి, రామునిపై యుద్ధానికి సిద్ధపడ్డాడు. దశరథుని అభ్యర్ధనలను, రాముని శాంత వచనాలనూ పట్టంచుకొనలేదు. చేతనైతే ఈ విష్ణుచాపాన్ని ఎక్కుపెట్టమని తన ధనస్సును రామునకిచ్చాడు. రాముడు దానిని అవలీలగా ఎక్కుపెట్టాడు. రామచంద్రమూర్తి ఎక్కుపెట్టిన బాణాన్ని ఎక్కడకు విడవాలి అని అడుగగా తన తపోశక్తిపై విడవ మని చెప్పి తాను మహేంద్రగిరిపై తపస్సు చేసికోవడానికి వెళ్ళిపోయాడు. ఆ విధంగా ధనస్సును పరశురాముడు రామునకు అందించినపుడు పరశురామునికీ రామునికీ భేదం లేదని ఇద్దరికీ అవగతమైనది.

మహాభారతంలో పరశురాముడు ముగ్గురు వీరులకు గురువైనాడు. గంగాదేవి అభ్యర్ధనపై భీష్మునకు అస్త్రవిద్యలు బోధించాడు. తరువాత అంబను వివాహంచేసుకొనమని చెప్పగా ఆజన్మబ్రహ్మచర్యవ్రతుడైనందున భీష్ముడు అందుకు తిరస్కరించాడు. ఇద్దరికీ జరిగిన మహాయుద్ధంలో ఎవరూ వెనుకకు తగ్గలేదు. దేవతల అభ్యర్ధనమేరకు యద్ధం నిలుపబడింది. కర్ణుడు తాను బ్రాహ్మణుడనని చెప్పి పరశురాముని వద్ద శిష్యునిగా చేరాడు. తరువాత కర్ణుని అబద్ధాన్ని తెలిసికొన్న పరశురాముడు యుద్ధకాలంలో విద్యలు గుర్తుకు రావని శపించాడు.

ద్రోణాచార్యుడు కూడా పరశురాముని వద్ద దివ్యాస్త్రాలను గ్రహించాడు. అర్జునుడు కూడా మహేంద్ర పర్వతంపై పరశురాముని దర్శించుకొన్నాడు.

అటువంటి మహావిష్ణువు అవతారమైన నారసింహా! రవ్వలకొండను వాసము చేసుకొని మూర్తిచే(బాలిశెట్టి పావన నరసింహమూర్తి) మూర్తిపైన శ్రీచెంచులక్ష్మీ సమేత పావన నరసింహా నీకు నమస్కరిస్తున్నాము

## 8. వ్యాఖ్యానము:

రామావతారము త్రేతాయుగములోని విష్ణు అవతారము. రాముడు హిందూ దేవతలలో ప్రముఖుడు. అతను పురాతన భారతదేశమును వాస్తవముగ పరిపాలించిన రాజుగా నేటి చరిత్రకారులు భావించుచున్నారు. రాముడు తన జీవితమునందు ఎన్ని కష్టములు ఎదుర్కొనెను ధర్మమును తప్పకుండెను. ఆ కారణము చేత రాముడిని ఆదర్శ పురుషునిగా వ్యవహరిస్తారు.

సీతారాముల జీవితం రామాయణంగా ప్రసిద్ధి చెందిన కథ. దీనిని "సీతాయాశ్చరితం మహత్" అని వాల్మీకి అన్నాడు. 24,000 శ్లోకములతో కూడిన రామాయణము భారతదేశము, హిందూ ధర్మముల చరిత్ర, సంస్కృతి, నడవడిక, నమ్మకములు, ఆచారములపై అనితరమైన ప్రభావము కలిగియున్నది. రామాయణములో శ్రీ సీతారాముల పవిత్ర చరిత్ర వర్ణింపబడింది. తండ్రీకొడుకులు, భార్యాభర్తలు, అన్నదమ్ములు, యజమాని-సేవకులు, మిత్రులు, రాజు-ప్రజలు, భగవంతుడు-భక్తుడు - వీరందరి మధ్య గల సంబంధబాంధవ్యములు, ప్రవర్తనా విధానములు రామాయణములో చెప్పబడినవి. చాలా మంది అభిప్రాయములో రామాయణములోని పాత్రలు ఆదర్శజీవనమునకు ప్రమాణముగా స్వీకరింపవచ్చును.

అటువంటి మహావిష్ణువు అవతారమైన నారసింహా! రవ్వలకొండను వాసము చేసుకొని మూర్తిచే(బాలిశెట్టి పావన నరసింహమూర్తి) మూర్తిపైన శ్రీచెంచులక్ష్మీ సమేత పావన నరసింహా నీకు నమస్కరిస్తున్నాము

## 9. వ్యాఖ్యానము:

శ్రీకృష్ణుడు, హిందూమతంలో అర్చింపబడే ఒక దేవుడు. విష్ణువు యొక్క పది అవతారాలలోఎనిమిదవ అవతారము. హిందూ పురాణాలలోను, తాత్త్విక గ్రంథాలలోను, జనబాహుళ్యంలోని గాథలలోను, సాహిత్యంలోను, ఆచార పూజా సంప్రదాయాలలోను కృష్ణుని అనేక విధాలుగా భావిస్తుంటారు, చిత్రీకరిస్తుంటారు. చిలిపి బాలునిగాను, పశువులకాపరిగాను, రాధా గోపికా మనోహరునిగాను, రుక్మిణీ సత్యభామాది అష్టమహిషుల ప్రభువుగాను, గోపికల మనసు దోచుకున్నవాదిగాను యాదవరాజుగాను, అర్జునుని సారథియైన పాండవ పక్షపాతిగాను, భగవద్గీతా ప్రబోధకునిగాను, తత్త్వోపదేశకునిగాను, దేవదేవునిగాను, చారిత్రిక రాజనీతిజ్ఞునిగాను ఇలా బహువిధాలుగా శ్రీకృష్ణుని రూపం, వ్యక్తిత్వం, దైవత్వం చిత్రీకరింపబడినాయి. మహాభారతం, హరివంశం, భాగవతం, విష్ణుపురాణం - ఈ గ్రంథాలు కృష్ణుని జీవితాన్ని, తత్త్వాన్ని తెలిసికోవడానికి హిందువులకు ముఖ్యమైన ధార్మిక గ్రంథాలు.

శ్రీమహా విష్ణువు తన సృష్టి లోని జీవులకు బాధలు హెచ్చినప్పుడు, లోకంలో పాపం హద్దు మీరినప్పుడు, దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడం కోసం జీవుల రూపంలో అవతరించి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేస్తూ ఉంటాడు. ఈవిధంగా అవతరించడాన్ని లీలావతారం అంటారు.

శ్రీకృష్ణుడు నారాయణుడి అవతారాల్లో పరిపూర్ణావతారంగ కొలవబడుతున్నాడు. గీతోపదేశం ద్వారా అర్జునుడికి సత్యదర్శనం చేసి, కురుక్షేత్ర మహాసంగ్రామాన్ని ముందుకు నడిపించాడు. ఆ విధంగా భగవద్గీతను లోకానికి ఉపదేశించి శ్రీకృష్ణుడు జగద్గురువు అయ్యాడు.

అటువంటి మహావిష్ణువు అవతారమైన నారసింహా! రవ్వలకొండను వాసము చేసుకొని మూర్తిచే(బాలిశెట్టి పావన నరసింహమూర్తి) మూర్తిపైన శ్రీచెంచులక్ష్మీ సమేత పావన నరసింహా నీకు నమస్కరిస్తున్నాము

## 10. వ్యాఖ్యానము:

శ్రీనారసింహుడు, నరసింహావతారము, నృసింహావతారము, నరహరి, నరసింహమూర్తి, నరసింహుడు ఇవన్నీ శ్రీమహావిష్ణువు నాల్గవ అవతారమును వర్ణించే నామములు. హిందూ పురాణాల ప్రకారం త్రిమూర్తులలో విష్ణువు లోకపాలకుడు. సాధుపరిరక్షణకొఱకు,

దుష్టశిక్షణ కొఱకు ఆయన ఎన్నో అవతారాలలో యుగయుగాన అవతరిస్తాడు. అలాంటి అవతారాలలో 21 ముఖ్య అవతారాలను ఏకవింశతి అవతారములు అంటారు. వానిలో అతిముఖ్యమైన 10 అవతారాలను దశావతారాలు అంటారు. ఈ దశావతారాలలో నాలుగవ అవతారము నారసింహావతారము. మహాలక్ష్మిని సంబోధించే "శ్రీ" పదాన్ని చేర్చి శ్రీనారసింహుడని ఈ అవతార మూర్తిని స్మరిస్తారు.

జయ విజయులు వైకుంఠంలో ద్వారపాలకులు. విష్ణుసేవా తత్పరులు. ఒకమారు సనకసనందనాది మునులు నారాయణ దర్శనార్థమై వైకుంఠమునకు రాగా అది తగు సమయము కాదని ద్వారపాలకులు వారిని అడ్డగించారు. అందుకు మునులు కోపించి, విష్ణులోకానికి దూరమయ్యెదరని శపించారు. అప్పుడు వారు శ్రీ మహా విష్ణువును శరణు వేడగా, మహర్షుల శాపమునకు తిరుగులేదు. కానీ మీరు నా భక్తులైనందువలన మీకు కొంత శాప విమోచన కలిగిస్తాను. మీరు నా భక్తులుగా 7 జన్మలు గానీ, విరోధులుగా 3 జన్మలుగానీ భూలోకమున జన్మించిన పిమ్మట మరల వైకుంఠానికి వస్తారని ఉపశమనాన్నిచ్చారు. అప్పుడు వారు మీకు దూరంగా 7 జన్మలు ఉండలేమని, విరోధులుగా 3 జన్మలు ఎత్తుతామని పలికెను.

ఆ జయవిజయులే కృతయుగంలో హిరణ్యాక్ష హిరణ్యకశిపులుగాను, త్రేతాయుగంలో రావణ కుంభకర్ణులుగాను, ద్వాపరయుగంలో శిశుపాల దంతవక్త్రులుగాను జన్మించారు. ప్రతి జన్మలోను విష్ణువు అవతారంచేత వధులై అనంతరం శాపవిముక్తి పొందారు.

కశ్యప ప్రజాపతి భార్యయైన దితి గర్భాన హిరణ్యాక్ష, హిరణ్యకశిపులనే మహావీరులు జన్మించారు. హిరణ్యాక్షుడు బలగర్వితుడై దేవతలను యుద్ధంలో ఓడిస్తూ అందరినీ భయభీతులను చేశాడు. పాతాళాంతర్గతయైన భూదేవిని శ్రీవరాహమూర్తి అవతారంలో ఉద్ధరిస్తున్న శ్రీమహావిష్ణువును యుద్ధానికి కవ్వించాడు. అప్పుడు జరిగిన భీకరమైన యుద్ధంలో హిరణ్యాక్షుడు మరణించాడు.

సోదరుని మరణానికి చింతిస్తూనే హిరణ్యకశిపుడు తల్లిదండ్రులను, బంధువులను ఓదార్చాడు. అనంతరం రాజ్యపాలనాభారాన్ని మంత్రులకు అప్పగించి తాను మందరగిరికి

పోయి ఘోరమైన తపసు ఆచరించాడు. అతని తపస్సు ఉగ్రతకు లోకాలు కంపించాయి. అతని శరీరం కేవలం ఎముకల గూడయ్యింది. బ్రహ్మ ప్రత్యక్షమై తన కమండల జల ప్రోక్షణతో అతని శరీరాన్ని నవయౌవనంగా, వజ్ర సదృశంగా చేశాడు. వరం కోరుకొమ్మన్నాడు. హిరణ్యకశిపుడు విధాతకు మ్రొక్కి, తనకు గాలిలోగాని, ఆకాశంలోగాని, భూమిపైగాని, నీటిలోగాని, అగ్నిలోగాని, రాత్రి గాని, పగలు గాని,దేవదానవమనుష్యులచేగాని, జంతువులచేగాని, ఆయుధములచేగాని, ఇంటగాని, బయటగాని మరణముండరాదని కోరాడు. అలాగే బ్రహ్మ వరాన్ని అనుగ్రహించాడు.

ఇంక వరగర్వంతో హిరణ్య కశిపుడు విజృంభించాడు. దేవతలను జయించాడు. ఇంద్రసింహాసనాన్ని ఆక్రమించాడు.పంచభూతాలను నిర్బంధించాడు. తపసులను భంగ పరచాడు. సాధులను హింసింపసాగాడు. దేవతలు విష్ణువుతో మొరపెట్టుకొనగా విష్ణువు - "కన్న కొడుకునకు ఆపన్నత తలపెట్టిననాడు హిరణ్యకశిపుని పట్టి వధింతును. మీకు భద్రమగును" - అని వారికి అభయమిచ్చాడు.
విష్ణువు ప్రతి అవతారానికీ ఒక ప్రత్యేకత ఉంది. అలాగే నరసింహావతారములో కొన్ని ప్రత్యేకతలను గమనించవచ్చును.

భక్తుని (ప్రహల్లాధుడు) మాటను నిజం చేయడానికి అవతరించిన మూర్తి. అలాగే సేవకుని (జయ విజయులు) శాపాన్నించి ముక్తుని చేసిన మూర్తి.
సర్వాంతర్యామిత్వం (అన్ని చోట్లా ఉండటం) అన్న భగవద్విభూతి స్పష్టంగా ఈ అవతారంలో తెలుపబడింది.
హిరణ్యకశిపుని చంపడానికి ఇలా కుదరదు, అలా కుదరదు అని ఎన్నో నియంత్రణలు ఉన్నా, మరొక ఉపాయం సాధ్యమయ్యింది. చివరకు రాక్షస వధ తప్పలేదు.
భగవంతుడు సగం మనిషి, సగం మృగం ఆకారం ఈ అవతారంలో మాత్రమే దాల్చాడు.
తెలుగునాట నృసింహాలయాలు మిక్కిలిగా ఉన్నాయి. ముఖ్యంగా యాదగిరిగుట్ట, మంగళగిరి, ధర్మపురి (కరీంనగర్ జిల్లా మండలం), సింహాచలం, అహోబిలం అలాగే

కర్నూలుజిల్లా,బనగానపల్లె లోని రవ్వలకొండపై వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవాలయము వంటి ఆలయాలు ప్రసిద్ధం. వెంకటేశ్వర స్వామి, నరసింహ స్వామి (ఇద్దరూ ఒకరే) తెలుగునాట ఎన్నో ఇండ్లలో కులదైవాలు.
అటువంటి మహావిష్ణువు అవతారమైన  నారసింహా! రవ్వలకొండను వాసము చేసుకొని మూర్తిచే(బాలిశెట్టి పావన నరసింహమూర్తి) మూర్తిపైన  శ్రీచెంచులక్ష్మి సమేత పావన నరసింహా నీకు నమస్కరిస్తున్నాము

## 11. వ్యాఖ్యానము:

కర్నూలు జిల్లా,బనగానపల్లె పట్టణ సమీపములో గల రవ్వలకొండపై శ్రీ బాలిశెట్టి పావన నరసింహమూర్తి సంకల్పబలముతో మరియు భక్తులు,సేవకులు,స్నేహితులు మొదలగు ఎందరో మహానుబావుల సహకారంతో గుడినిర్మాణము జరిగింది. శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి మూర్తి పతిష్ట వైభవముగా జరిగింది. ఇక్కడ ప్రతి స్వాతికి స్వామివారికి ప్రత్యేక పూజలు మరియు అన్నవితరణ నిర్వహిస్తున్నారు.
ఈ రవ్వలకొండ ఎంతో పవిత్రమైనది. ఈ కొండపైననే శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి ఆవులు కాచుకుంటూ కాలజ్ఞానము రాశారు.
శ్రీ మహావిష్ణువు అవతారాలను స్తుతిస్తూ యాపర్లలక్ష్మీనారాయ రెడ్డి గారు "శ్రీనరసింహ సగుణమంజరి"ని రూపొందించడం జరిగింది.
ఈ "శ్రీనరసింహ సగుణమంజరి" విన్న నిత్యము పారాయణం చేసిన భక్తులందరికి సర్వపాపములు తీరి సర్వాభిష్టాలు సమకూరి సర్వశుభములు చేకూరును.
పండిత,పామర,భక్త సేవలు పొందు మహావిష్ణువు అవతారమైన  నారసింహా! రవ్వలకొండను వాసము చేసుకొని మూర్తిచే(బాలిశెట్టి పావన నరసింహమూర్తి) మూర్తిపైన  శ్రీచెంచులక్ష్మి సమేత పావన నరసింహా నీకు నమస్కరిస్తున్నాము

## శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మీ సమేత పావన నరసింహస్వామి

## ప్రత్యేక నీరాజనం (మంగళ హారతి)

1. రవ్వలకొండ శ్రీనరసింహునికి జయమంగళం
మా తండ్రీ శ్రీ నరహరికి శుభమంగళం
మా అమ్మ చెంచులక్ష్మీకి నిత్యమంగళం
నిత్యం కొలిచే దైవం శ్రీ నరసింహస్వామికి
మంగళం జయమంగళం మంగళం శుభమంగళం

2. ఉగ్రనరసింహునిగ అవతరించితివి
హిరణ్యకశిపున్ని తుదముట్టించితివి
ప్రహ్లాదున్ని బ్రోచితివి భక్తుల మనసు దోసితివి
నిత్యం కొలిచే దైవం శ్రీ నరసింహస్వామికి
మంగళం జయమంగళం మంగళం శుభమంగళం

3. రవ్వలకొండ శ్రీనరసింహునికి జయమంగళం
మా తండ్రీ శ్రీ నరహరికి శుభమంగళం
మా అమ్మ చెంచులక్ష్మీకి నిత్యమంగళం
నిత్యం కొలిచే దైవం శ్రీ నరసింహస్వామికి
మంగళం జయమంగళం మంగళం శుభమంగళం

4. చెంచులక్ష్మిని చేపట్టితివి

చెంచులక్ష్మిసమేతుడవైతివి

రవ్వలకొండపై కొలువైతివి

నిత్యం కొలిచే దైవం శ్రీ నరసింహస్వామికి

మంగళం జయమంగళం మంగళం శుభమంగళం

5. రవ్వలకొండ శ్రీనరసింహునికి జయమంగళం

మా తండ్రీ శ్రీ నరహరికి శుభమంగళం

మా అమ్మ చెంచులక్ష్మికి నిత్యమంగళం

నిత్యం కొలిచే దైవం శ్రీ నరసింహస్వామికి

మంగళం జయమంగళం మంగళం శుభమంగళం

6. అర్చన చేద్దాము

మనసు అర్పన చేద్దాము

స్వామికి మదిలో కోవెల కడదాం

నిత్యం కొలిచే దైవం శ్రీ నరసింహస్వామికి

మంగళం జయమంగళం మంగళం శుభమంగళం

7. రవ్వలకొండ శ్రీనరసింహునికి జయమంగళం

మా తండ్రీ శ్రీ నరహరికి శుభమంగళం

మా అమ్మ చెంచులక్ష్మికి నిత్యమంగళం

నిత్యం కొలిచే దైవం శ్రీ నరసింహస్వామికి

మంగళం జయమంగళం మంగళం శుభమంగళం

8 స్వామిని పూజించే చేతులే చేతులు

శ్రీమూర్తిని దర్శించే కన్నులే కన్నులు

శ్రీహరి కథలు విన్న చెవులే చెవులు

నిత్యం కొలిచే దైవం శ్రీ నరసింహస్వామికి

మంగళం జయమంగళం మంగళం శుభమంగళం

9 రవ్వలకొండ శ్రీనరసింహునికి జయమంగళం

మా తండ్రీ శ్రీ నరహరికి శుభమంగళం

మా అమ్మ చెంచులక్ష్మికి నిత్యమంగళం

నిత్యం కొలిచే దైవం శ్రీ నరసింహస్వామికి

మంగళం జయమంగళం మంగళం శుభమంగళం



# శ్రీ పావన నరసింహ స్వామి విశిష్ట నామావళి

| | |
|---|---|
| 1 | శ్రీ మూర్తీ నరసింహ్ |
| 2 | శ్రీ మూర్తాయా నరసింహ్ |
| 3 | శ్రీ పరమాత్మ నరసింహ్ |
| 4 | శ్రీ పరమత్మాయా నరసింహ్ |
| 5 | శ్రీ సర్వాత్మ నరసింహ్ |
| 6 | శ్రీ సర్వాత్మాయా నరసింహ్ |
| 7 | శ్రీ పావన నరసింహ్ |
| 8 | శ్రీ పావనాయా నరసింహ్ |
| 9 | రవ్వలకొండ వాసా నరసింహ్ |
| 10 | విశిష్ట నామ నరసింహ్ |
| 11 | శ్రీ వీరబ్రహ్మేంద్ర నరసింహ్ |
| 12 | శ్రీ వీరబ్రహ్మేంద్రాయ నరసింహ్ |
| 13 | శ్రీ అచ్చమాంబ నరసింహ్ |
| 14 | శ్రీ అచ్చమాంబాయ నరసింహ్ |
| 15 | శ్రీ యాగంటీశ్వర నరసింహ్ |
| 16 | శ్రీ యాగంటీశ్వరాయ నరసింహ్ |
| 17 | శ్రీ చౌడేశ్వరి నరసింహ్ |
| 18 | శ్రీ చౌడేశ్వరాయ నరసింహ్ |
| 19 | రవ్వలకొండ వాసా నరసింహ్ |
| 20 | విశిష్ట నామ నరసింహ్ |

| | |
|---|---|
| 21 | శ్రీ విష్ణు నరసింహ్ |
| 22 | శ్రీ విష్ణాయా నరసింహ్ |
| 23 | శ్రీ ప్రహ్లాద నరసింహ్ |
| 24 | శ్రీ ప్రహ్లాదాయ నరసింహ్ |
| 25 | శ్రీ మహానంద నరసింహ్ |
| 26 | శ్రీ మహానందాయా నరసింహ్ |
| 27 | శ్రీ హరి నరసింహ్ |
| 28 | శ్రీ హరాయ నరసింహ్ |
| 29 | రవ్వలకొండ వాసా నరసింహ్ |
| 30 | విశిష్ట నామ నరసింహ్ |
| 31 | శ్రీ కరాళ నరసింహ్ |
| 32 | శ్రీ కరాళాయ నరసింహ్ |
| 33 | శ్రీ అభయంకర నరసింహ్ |
| 34 | శ్రీ అభయంకరాయ నరసింహ్ |
| 35 | శ్రీ మాదవ నరసింహ్ |
| 36 | శ్రీ మాదవాయ నరసింహ్ |
| 37 | శ్రీ వరప్రద నరసింహ్ |
| 38 | శ్రీ వరప్రదాయ నరసింహ్ |
| 39 | రవ్వలకొండ వాసా నరసింహ్ |
| 40 | విశిష్ట నామ నరసింహ్ |

| | |
|---|---|
| 41 | శ్రీ మహారూప నరసింహా |
| 42 | శ్రీ మహాయా నరసింహా |
| 43 | శ్రీ విశ్వరూపా నరసింహా |
| 44 | శ్రీ విశ్వయా నరసింహా |
| 45 | శ్రీ సుందర రూప నరసింహా |
| 46 | శ్రీ సుందరాయా నరసింహా |
| 47 | శ్రీ మంగళరూప నరసింహా |
| 48 | శ్రీ మంగళకరాయ నరసింహా |
| 49 | రవ్వలకొండ వాసా నరసింహా |
| 50 | విశిష్ట నామ నరసింహా |
| 51 | శ్రీ ఉగ్రరూప నరసింహా |
| 52 | శ్రీ ఉగ్రాయా నరసింహా |
| 53 | శ్రీ మనోహర రూప నరసింహా |
| 54 | శ్రీ మనోహరాయా నరసింహా |
| 55 | శ్రీ మహాసింహ నరసింహా |
| 56 | శ్రీ మహాసింహాయా నరసింహా |
| 57 | శ్రీ మానుష్య రూప నరసింహా |
| 58 | శ్రీ మానుష్యాయా నరసింహా |
| 59 | రవ్వలకొండ వాసా నరసింహా |
| 60 | విశిష్ట నామ నరసింహా |

| | |
|---|---|
| 61 | శ్రీ మత్స్యావతార నరసింహా |
| 62 | శ్రీ మత్స్యాయా నరసింహా |
| 63 | శ్రీ కూర్మావతార నరసింహా |
| 64 | శ్రీ కుర్మాయా నరసింహా |
| 65 | శ్రీ వరాహావతార నరసింహా |
| 66 | శ్రీ వరాహాయా నరసింహా |
| 67 | శ్రీ నరసింహావతార నరసింహా |
| 68 | శ్రీ నరసింహాయా నరసింహా |
| 69 | రవ్వలకొండ వాసా నరసింహా |
| 70 | విశిష్ట నామ నరసింహా |
| 71 | శ్రీ వామనావతార నరసింహా |
| 72 | శ్రీ వామనాయా నరసింహా |
| 73 | శ్రీ పరశురామావతార నరసింహా |
| 74 | శ్రీ పరశురామాయా నరసింహా |
| 75 | శ్రీ రామావతార నరసింహా |
| 76 | శ్రీ రామాయా నరసింహా |
| 77 | శ్రీ కృష్ణావతార నరసింహా |
| 78 | శ్రీ కృష్ణాయా నరసింహా |
| 79 | రవ్వలకొండ వాసా నరసింహా |
| 80 | విశిష్ట నామ నరసింహా |

| | | | | |
|---|---|---|---|---|
| 81 | శ్రీ అహోబిల నరసింహ్ | | 101 | శ్రీ కరంజ నరసింహ్ |
| 82 | శ్రీ అహోబిలయా నరసింహ్ | | 102 | శ్రీ కరంజాయా నరసింహ్ |
| 83 | శ్రీ క్రోధ  నరసింహ్ | | 103 | శ్రీ కదిరి నరసింహ్ |
| 84 | శ్రీ క్రోధయా నరసింహ్ | | 104 | శ్రీ లక్ష్మి నరసింహ్ |
| 85 | శ్రీ జ్వాలా నరసింహ్ | | 105 | శ్రీ పెన్నహోబిళం నరసింహ్ |
| 86 | శ్రీ జ్వాలాయా నరసింహ్ | | 106 | శ్రీ లక్ష్మి నరసింహ్ |
| 87 | శ్రీ మాలోల నరసింహ్ | | 107 | శ్రీ యాదగిరిగుట్ట నరసింహ్ |
| 88 | శ్రీ మాలోలయా నరసింహ్ | | 108 | శ్రీ లక్ష్మి నరసింహ్ |
| 89 | రవ్వలకొండ వాసా  నరసింహ్ | | 109 | శ్రీ ధర్మపురి నరసింహ్ |
| 90 | విశిష్ట నామ నరసింహ్ | | 110 | శ్రీ లక్ష్మి నరసింహ్ |
| 91 | శ్రీ యోగానంద నరసింహ్ | | 111 | రవ్వలకొండ వాసా  నరసింహ్ |
| 92 | శ్రీ యోగానందయా నరసింహ్ | | 112 | విశిష్ట నామ నరసింహ్ |
| 93 | శ్రీ  చత్రవట నరసింహ్ | | 113 | శ్రీ అంతర్వేది నరసింహ్ |
| 94 | శ్రీ చత్రవటాయా నరసింహ్ | | 114 | శ్రీ లక్ష్మి నరసింహ్ |
| 95 | శ్రీ పవన నరసింహ్ | | 115 | శ్రీ పెనుశిల నరసింహ్ |
| 96 | శ్రీ పవనాయా నరసింహ్ | | 116 | శ్రీ లక్ష్మి నరసింహ్ |
| 97 | శ్రీ భార్గవ నరసింహ్ | | 117 | శ్రీ చీరాల నరసింహ్ |
| 98 | శ్రీ భార్గవాయా నరసింహ్ | | 118 | శ్రీ లక్ష్మి నరసింహ్ |
| 99 | రవ్వలకొండ వాసా నరసింహ్ | | 119 | శ్రీ దాళ వాటం నరసింహ్ |
| 100 | విశిష్ట నామ నరసింహ్ | | 120 | శ్రీ లక్ష్మి నరసింహ్ |

| | |
|---|---|
| 121 | శ్రీ వేదాద్రి నరసింహ్ |
| 122 | శ్రీ లక్ష్మి నరసింహ్ |
| 123 | శ్రీ పాండురంగ నరసింహ్ |
| 124 | శ్రీ పాండురంగాయా నరసింహ్ |
| 125 | శ్రీ త్రివిక్రమ నరసింహ్ |
| 126 | శ్రీ త్రివిక్రమాయా నరసింహ్ |
| 127 | శ్రీ వల్లభ నరసింహ్ |
| 128 | శ్రీ వల్లభాయా నరసింహ్ |
| 129 | రవ్వలకొండ వాసా  నరసింహ్ |
| 130 | విశిష్ట నామ నరసింహ్ |
| 131 | శ్రీ అనంత నరసింహ్ |
| 132 | శ్రీ అనంతయా నరసింహ్ |
| 133 | శ్రీ పురుష నరసింహ్ |
| 134 | శ్రీ పురుషాయా నరసింహ్ |
| 135 | శ్రీ జగన్నాథ నరసింహ్ |
| 136 | శ్రీ జగన్నాథాయ నరసింహ్ |
| 137 | శ్రీ లోక నాయక నరసింహ్ |
| 138 | శ్రీ లోకాయా నరసింహ్ |
| 139 | రవ్వలకొండ వాసా  నరసింహ్ |
| 140 | విశిష్ట నామ నరసింహ్ |

| | |
|---|---|
| 141 | శ్రీ వైకుంఠ పుర నరసింహ్ |
| 142 | శ్రీ వైకుంఠాయా నరసింహ్ |
| 143 | శ్రీ చక్రధారి నరసింహ్ |
| 144 | శ్రీ చక్రాయా నరసింహ్ |
| 145 | శ్రీ లక్ష్మి వల్లభ నరసింహ్ |
| 146 | శ్రీ లక్ష్మి వల్లభాయా నరసింహ్ |
| 147 | శ్రీ వెంకట రమణ నరసింహ్ |
| 148 | శ్రీ వెంకటాయా నరసింహ్ |
| 149 | రవ్వలకొండ వాసా  నరసింహ్ |
| 150 | విశిష్ట నామ నరసింహ్ |
| 151 | శ్రీ పరంతప నరసింహ్ |
| 152 | శ్రీ పరంతపాయా నరసింహ్ |
| 153 | శ్రీ పద్మనాభ నరసింహ్ |
| 154 | శ్రీ పద్మనాభాయా నరసింహ్ |
| 155 | శ్రీ గోపాల నరసింహ్ |
| 156 | శ్రీ గోపాలాయా నరసింహ్ |
| 157 | శ్రీ త్రిమూర్తి రూపా నరసింహ్ |
| 158 | శ్రీ త్రిమూర్తాయా నరసింహ్ |
| 159 | రవ్వలకొండ వాసా  నరసింహ్ |
| 160 | విశిష్ట నామ నరసింహ్ |

| | |
|---|---|
| 161 | **శ్రీ** శరణాగతవత్సల నరసింహ్ |
| 162 | శ్రీ శరణాగతవత్సలాయా నరసింహ్ |
| 163 | **శ్రీ** శిష్ట రక్షక నరసింహ్ |
| 164 | శ్రీ శిష్టాయా నరసింహ్ |
| 165 | **శ్రీ** దురిత దూర నరసింహ్ |
| 166 | శ్రీ దురిత దురాయా నరసింహ్ |
| 167 | **శ్రీ** అఖండ నరసింహ్ |
| 168 | శ్రీ అఖండాయా నరసింహ్ |
| 169 | **రవ్వలకొండ** వాసా నరసింహ్ |
| 170 | విశిష్ట నామ నరసింహ్ |
| 171 | **శ్రీ** కాలజ్ఞాన నరసింహ్ |
| 172 | శ్రీ కాలజ్ఞానాయా నరసింహ్ |
| 173 | **శ్రీ** శైలమల్లన్న నరసింహ్ |
| 174 | **శ్రీ** శైలాయా నరసింహ్ |
| 175 | **శ్రీ** విశ్వంభర నరసింహ్ |
| 176 | **శ్రీ** విశ్వంభరాయా నరసింహ్ |
| 177 | **శ్రీ** క్షీర సాగర నరసింహ్ |
| 178 | **శ్రీ** క్షీరాయా నరసింహ్ |
| 179 | **రవ్వలకొండ** వాసా నరసింహ్ |
| 180 | **విశిష్ట** నామ నరసింహ్ |

| | |
|---|---|
| 181 | **శ్రీ** కామధేను నరసింహ్ |
| 182 | **శ్రీ** కామధేనాయా నరసింహ్ |
| 183 | **శ్రీ** సురభి నరసింహ్ |
| 184 | శ్రీ సురభాయా నరసింహ్ |
| 185 | **శ్రీ** అఘున్య(ఆవు) నరసింహ్ |
| 186 | **శ్రీ** అఘున్యాయా నరసింహ్ |
| 187 | **శ్రీ** పుణ్యతీర్థ నరసింహ్ |
| 188 | **శ్రీ** పుణ్యతీర్థాయా నరసింహ్ |
| 189 | **రవ్వలకొండ** వాసా నరసింహ్ |
| 190 | విశిష్ట నామ నరసింహ్ |
| 191 | **శ్రీ** గోవర్ధనధారి నరసింహ్ |
| 192 | **శ్రీ** గోవర్ధనాయా నరసింహ్ |
| 193 | **శ్రీ** వేదాంత నరసింహ్ |
| 194 | **శ్రీ** వేదాంతాయా నరసింహ్ |
| 195 | **శ్రీ** నారాయణ నరసింహ్ |
| 196 | **శ్రీ** నారాయాణాయా నరసింహ్ |
| 197 | **శ్రీ** భాస్కర నరసింహ్ |
| 198 | **శ్రీ** భాస్కరాయా నరసింహ్ |
| 199 | **రవ్వలకొండ** వాసా నరసింహ్ |
| 200 | **విశిష్ట** నామ నరసింహ్ |

| | | | | |
|---|---|---|---|---|
| 241 | శ్రీ కంభగిరి నరసింహ్ | | 261 | శ్రీ గోవింద నరసింహ్ |
| 242 | శ్రీ కంభాయా నరసింహ్ | | 262 | శ్రీ గోవిందాయా నరసింహ్ |
| 243 | శ్రీ మోక్షప్రద నరసింహ్ | | 263 | శ్రీ ధర్మాత్మా నరసింహ్ |
| 244 | శ్రీ మోక్షప్రదాయా నరసింహ్ | | 264 | శ్రీ ధర్మాత్మాయా నరసింహ్ |
| 245 | శ్రీ గధాయుధ నరసింహ్ | | 265 | శ్రీ నరహరి నరసింహ్ |
| 246 | శ్రీ గధాయుధాయా నరసింహ్ | | 266 | శ్రీ నరహరాయా నరసింహ్ |
| 247 | శ్రీ బుద్ధావతార నరసింహ్ | | 267 | శ్రీ శంకర నరసింహ్ |
| 248 | శ్రీ బుద్ధాయా నరసింహ్ | | 268 | శ్రీ శంకరాయా |
| 249 | రవ్వలకొండ వాసా నరసింహ్ | | 269 | రవ్వలకొండ వాసా నరసింహ్ |
| 250 | విశిష్ట నామ నరసింహ్ | | 270 | విశిష్ట నామ నరసింహ్ |
| 251 | శ్రీ నిరాకార నరసింహ్ | | 271 | శ్రీ మహ తేజా నరసింహ్ |
| 252 | శ్రీ నిరాకారాయ నరసింహ్ | | 272 | శ్రీ మహ్ తేజాయా నరసింహ్ |
| 253 | శ్రీ శాంతి స్వరూప నరసింహ్ | | 273 | శ్రీ శిఖర నరసింహ్ |
| 254 | శ్రీ శాంతాయా నరసింహ్ | | 274 | శ్రీ శిఖరాయా నరసింహ్ |
| 255 | శ్రీ అమృతమయి నరసింహ్ | | 275 | శ్రీ విసిష్టామృతా నరసింహ్ |
| 256 | శ్రీ అమృతాయా నరసింహ్ | | 276 | శ్రీ విసిష్టాయా నరసింహ్ |
| 257 | శ్రీ శోభిత నరసింహ్ | | 277 | శ్రీ చెంచులక్ష్మీ సమేత నరసింహ్ |
| 258 | శ్రీ శోభితాయా నరసింహ్ | | 278 | శ్రీ చెంచులక్ష్మీ పావనాయా నరసింహ్ |
| 259 | రవ్వలకొండ వాసా నరసింహ్ | | 279 | రవ్వలకొండ వాసా నరసింహ్ |
| 260 | విశిష్ట నామ నరసింహ్ | | 280 | విశిష్ట నామ నరసింహ్ |

# శ్రీ పావన నరసింహ- విశిష్టాష్టకం

భానుముక్కల గ్రామ వరాద్భూతం  రవ్వలకొండ వాసినం

జుర్రేరు నదీ సమీపం  హరీం  నమో పావన నరసింహం  నమామ్యహం

చెంచులక్ష్మీ సమేతం భక్తజన మనోభీష్టం మహా మూర్తీం

వీర బ్రహ్మేంద్ర గోరక్షితం హరీం నమో పావన నరసింహం నమామ్యహం

కాలజ్ఞాన విరచిత స్థానం మహోన్నత శక్తి రూపం

మంగళకర స్థానం హరీం నమో పావన నరసింహం నమామ్యహం

హిరణ్య కశిపాంతం పూజితం అహోబిల నవనారసింహం

ప్రహ్లాద వరదం హరీం నమో పావన నరసింహం నమామ్యహం

మూర్తీయాది భక్తానాం అనుగ్రహ ప్రాప్త సేవనం

మహోన్నత బావనం హరీం నమో పావన నరసింహం నమామ్యహం

శుభాశుభం సుదర్శనం అనంతప్రాప్తిం ఎర్రమల వాసినం

మనోహర రూపం హరీం నమో పావన నరసింహం నమామ్యహం

అనంతరూపం విశ్వధర్శనం అచింతం మహాభాగ్యం

శ్రీవరాహలక్ష్మీం హరీం నమో పావన నరసింహం నమామ్యహం

మంగళం శుభమంగళం రవ్వలకొండ మూర్తీ దర్శనం

మహిమాన్వితం హరీం నమో పావన నరసింహం నమామ్యహం

# శ్రీపావన నరసింహ విశిష్టామృతము

శ్రీవినాయక-పార్వతీ తనయా! "విశిష్ట" అను నామమున
“శ్రీ పావన నరసింహ విశిష్టామృతము “ రాయను సంకల్పించి కలం పట్టితిని. గజాననా! విఘ్నములు మాపి రచన సాఫీగా సాగు లాగున అనుగ్రహించు తండ్రీ!

1.భారతదేశం ఎంతో గొప్పది. దీనిని దేవభూమి అని అంటారు. ఈ దేశం ఇంత గొప్పగా ఉండడానికి ఇక్కడి సంస్కృతి సంప్రదాయాలే కారణం. ప్రపంచంలోని సుమారు రెండు వందల ముప్పై దేశాలలో కేవలం భారతదేశంలోనే దేవతలు పుట్టారు. అలాగే మనం బాగుండటం కోసం ఎంతో మంది ఋషులు, మహర్షులు, మహాను భావులు వారి తపఃశక్తిని సర్వస్వాన్ని త్యాగం చేసి హిందూ ధర్మాన్ని మనకందించారు. ఇంత గొప్ప దేశంలో నేను పుట్టడం ఎన్నో జన్మల పుణ్యఫలం, నేను కూడా ఈ దేశ సంస్కృతులకు వారసునిగా వాటిని కాపాడుకోవడం నా కనీస బాధ్యత, తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

2. ధర్మానికి హాని కలిగినప్పుడు, దుష్టులను రూపు మాపి సత్పురుషులను పరిరక్షించుటకు, భక్తుల మాట నిలబెట్టుటకు అవతరించిన నరహరీ!, నిన్ను స్తుతించు నా యీ భాగ్యమునకు, నా యీ చిన్న ప్రయత్నమునకు సహాయముచేయి తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

3. పశుపక్షిమనుష్యాది రూపాలను ఎత్తటం అవతారం అంటారు. మంచి వాళ్లను రక్షించి, చెడ్డవాళ్లను శిక్షించడానికి, ధర్మరక్షణకు దేవుడు వివిద పశుపక్షిమనుష్యాది రూపాలలో భూమిపైన అవతరించునని మా నమ్మకం. అటువంటి మా నమ్మకానికి ప్రతీకవు నీవు తండ్రీ!.

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

4. భౌతిక రూపముతో భూమిపై అవతరించి,దుష్టశిక్షణ చేసి భక్తుల ఆపదలు తొలగించడం భగవంతుని కల్పన. అటువంటి నమ్మకానికి, అవతార కల్పనకు మూలాధారము నీవు. నీ అవతార విశేష విశిష్టను వేనోళ్ళ పొగడ బలము యివ్వు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

5. దేవతలు మాత్రమే అవతారమెత్తేవారు. ఇప్పుడు స్వార్థం, ద్వేషము, అసూయలతో మానవులు అనేక అవతారాలు దాల్చి విశ్వవినాశానికి పూనుకుంటున్నారు. శ్రీమన్నారాయణ అవతార మూర్తి లోకపాలకా! యీ జగతిని రక్షించి కాపాడు తండ్రీ!..

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

6 అన్ని జీవరాశులలో మానవజన్మ ఉన్నతమైనది. అందుకే దేవతలు సైతము యీ రూపము దాల్చుటకు యిష్టపడుతారు. అటువంటి ఉన్నతజన్మ నాకు లభించినందుకు నేను చేసుకున్న పుణ్యఫలం. పుట్టినందుకు ఈ జన్మకు సార్థకత చేకూర్చి నీ సేవలో తరించు భాగ్యము అనుగ్రహించు తండ్రీ!

**రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా**

**నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల**

**7. ప్రస్తుత నవజీవన విధానములో ఎవరికి ఎవరో అర్థము కావడంలేదు. విచ్చలవిడి స్వేచ్ఛాయుతం, తెలిసి చేస్తున్నారో, తెలియక చేస్తున్నారో వారికే అవగతము కావడం లేదు. అటువంటి వారిని ఉద్ధరించూ తండ్రీ!**

**రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా**

**నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల**

**8. ఏమి చదువుతున్నారో లేక ఏమి చదివారో వారికే తెలియదు. ఏమి చేయాలొకూడ వారికి తెలియదు పెద్దపెద్ద చదువులు చదివామన్న అహంబావము తప్ప అందులో జ్ఞానము శూన్యము.వీరి అజ్ఞానాన్ని బాపి సరైన మార్గములో నడిపించు తండ్రీ!**

**రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా**

**నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల**

**9. త్రిమూర్తులలో ఒకడైన విష్ణువు లోకపాలకుడు. సాధు పరిరక్షణకొఱకు, దుష్టశిక్షణ కొఱకు ఆయన ఎన్నో అవతారాలలో యుగయుగాన అవతరించాడు. ఆ అవతారాలలో ముఖ్యమైన అవతారమూర్తీ! నృసింహా! మాకు సదా నీవే రక్ష మరియు ఆధారము తండ్రీ!**

**రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా**

**నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల**

**10. బ్రహ్మ దేవుని వద్ద నుంచి వేదాలను కాజేసి సముద్రములో దాచిన సోమకాసురున్ని సంహరించి వేదాలను కాపాడితివి. సత్యవ్రతుని కీర్తనలకు సంతోషించి,అతనికి సాంఖ్యయోగ క్రీయను, పురాణ సంహితను ఉపదేసించిన**

శ్రీమత్స్యావతారమూర్తీ! నీకు వందనము. శ్రీవేదనారాయణస్వామిగా వేదపురిలో వెలసిన మూర్తివాసా! తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

11. "దేవతలు శక్తిహీనులు" కమ్మని దేవేంద్రుని ప్రవర్తనకు దూర్వాస మహర్షి కోపించి శపించాడు. దానవులచేతిలో పరాజయం పొందుతున్న దేవతలు విష్ణువును వేడుకున్నారు. "సకల ఔషధులకు నిలయమైన పాలకడలిని చిలికి అమృతాన్ని సాధించండి" అని విష్ణువు చేప్పిన ఉపాయము ప్రకారము, మందర పర్వతం కవ్వంగా, వాసుకి త్రాడుగా క్షీరసముద్ర మథనం మొదలయ్యింది. కాని మందరగిరి బరువుకి మునిగిపోకుండ శ్రీ మహా విష్ణు! కూర్మావతారమును ధరించిన తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

12. జీవుని మోక్ష రహస్యాన్ని తెలియజేసే బ్రహ్మవిద్య, విద్యలలో ఉత్తమమైనది మరియు నిగూడమైనది. జగత్తుకు తల్లివి, తండ్రివి, కర్మఫల ప్రదాతవు నీవే. సర్వాన్నీ భరించేవాడివి, ఆశ్రయాన్ని, బీజాన్ని, శరణునొసగేవాడివి, సాక్షివి,సృష్టి స్థితి లయ కారకుడవు, సత్స్వరూపుడవు, అమృతుడవు నీవే. మూడులు ఇది తెలియక వ్యర్థమైన ఆశలతో, నిష్ప్రయోజనమైన కర్మలతో నశిస్తున్నారు. అందువలన నేను నిన్ను సదా కీర్తిస్తూ జ్ఞానయోగము ద్వారా ఆరాదిస్తాను. అనన్య చింతనతో నిన్ను ఉపాసించుతున్నాను. నా యోగక్షేమాలన్నీ నీవే వహించాలి తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

13. సత్వ గుణం వలన జ్ఞానము, రజోగుణం వలన లోభము, తమోగుణం వలన మూఢత్వము కలుగుతాయి. దేనినీ ద్వేషింప కుండా, కాంక్షించకుండా, సమత్వంతో నిర్మల మనస్కుడైనవాడు అమృతత్వాన్ని పొందుతాడు. భగవంతుని అచంచల భక్తి విశ్వాసాలతో ఆరాధించేవాడు గుణాతీతుడై బ్రహ్మ పదాన్ని పొందడానికి అర్హుడౌవుతాడని బోధచేసిన పరమాత్మ స్వరూపా! తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

14. సూర్యుడు తన కిరణములను విశ్వమంతా వ్యాపింపచేస్తున్నట్లే, దేవాది దేవా! సర్వవ్యాపియై నీ ఉనికిని ప్రదర్శింప చేస్తూ వున్నావు. సకల జీవులు, బ్రహ్మ మొదలుకుని చాలా చిన్న ప్రాణియైన చీమ వరకు నీలోనే వున్నాయన్న సత్యాన్ని తెలుసుకొన లేకున్నాము. అటువంటి మా మూడత్వము మాపి అనుగ్రహించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

15. పిల్లలు వారు చేయాల్సిన పనులకు పెద్దలు ఆక్షేపణ చేస్తే వ్యతిరేకిస్తున్నారు.ఇవన్నీ ఈర్ష,కామ, లోభము వలన కలిగే ఫలితాలు. ఇలా ఎన్నో జరగకూడనివి జరుగుతూ ఉంటాయి. ఇది నిజం. అందువలన వాళ్ళు ఏం చేయడానికైనా సిద్ధంగా ఉంటారు. తాము అనుకున్న దానికి విరుద్ధంగా జరిగినప్పుడు విచక్షణా రహితులు అవుతారు. ప్రపంచమంతా ఈ వాంఛల

సుడిగుండంలో పడి కొట్టుకుంటూ ఉంది. సర్వాత్మా! వారిని ఆధ్యాత్మికత పట్ల కాస్త మొగ్గు చూపునట్లు మార్పు తీసుకురా! తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

16. ఒక సామాన్యుడు తన ఆశలను తీర్చుకోడానికి ఎన్నో తప్పుదార్లు ఎంచుకుంటున్నాడు. తమ బుద్ధిని,ఇంద్రియాలను సంతృప్తి పరచు కోడానికి ఏకంగా భగవంతుని అవతారము ఎత్తి, తన గారడితో జనాన్ని మోసము చేస్తున్నాడు. దయామయా! వీరి మోసములో పడకుండ చూడు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

17. ఆది వరాహా! బ్రహ్మ స్తుతించిన యజ్ఞవరాహా! మహా సూకరా! హిరణ్యాక్షుణుడిని చంపి,భూమిని ఉద్ధరించి,వేదములు కాపాడిన వేదవరాహమూర్తీ!ఓ కేశవా! అజ్ఞానం వలన జన్మించిన నన్ను నాహృదయంలో ఉన్న సంశయాన్ని ఆత్మజ్ఞానమనే ఖడ్గంతో ఛేదించు,యోగాన్ని అనుగ్రహించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

18. శ్రవణం కీర్తనం విష్ణోః

స్మరణం పాద సేవనం

అర్చనం వందనం దాస్యం

సఖ్యమాత్మ నివేదనం

ఈ నవవిద భక్తిమార్గాలైన శ్రవణ భక్తి, కీర్తనా భక్తి, స్మరణ భక్తి , పాదసేవన భక్తి , అర్చన భక్తి , వందన భక్తి,దాస్య భక్తి, సఖ్య భక్తి మరియు ఆత్మ నివేదన భక్తిలలో ఏదో ఒక భక్తిమార్గముతో నిన్ను సేవించేలా అనుగ్రహించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

19. శ్రవణ భక్తి : సత్పురుషుల వాక్యాలు, సంద్గ్రంథాలు విన్న మానవుడు మంచివాడుగా మారడానికి వీలవుతుంది. ఇది జ్ఞానానికి మార్గం చూపుతుంది. దీనివలన మానవులకు భగవంతుని పట్ల విశ్వాసం పెరుగుతుంది. పరీక్షిత్తు శ్రవణ భక్తి నాశ్రయించి మోక్షాన్ని పొందాడు. అటువంటి శ్రవణ భక్తి నాకు ప్రసాదించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

20. కీర్తనా భక్తి : భగవంతుని గుణ విలాసాదులను కీర్తించుట కీర్తనా భక్తి. భగవంతుని సాక్షాత్కరింప చేసుకోడానికి కీర్తన భక్తి ఉత్తమమైనది. వాల్మీకి, నారదుడు, తుంబురుడు, ప్రహ్లాదుడు, ఆళ్వారులు, నయనార్లు, రామదాసు మొదలైన వారు కీర్తన భక్తితో పరమపదం పొందారు. అటువంటి శ్రవణ భక్తిలో నాకు అణువంతైనా ప్రసాదించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

21. స్మరణ భక్తి : భగవంతుని లీలలను మనస్సులో నిలుపుకొని స్మరించుట స్మరణ భక్తి. ఇది నామస్మరణం, రూపస్మరణం, స్వరూపస్మరణం అని మూడు విధాలు. మునులు, ప్రహ్లాదుడు, ధ్రువుడు, తులసీదాసు త్యాగరాజు మొదలైన

వారు స్మరణ భక్తితో ధన్యులైనారు. ఆవిదముగా అణుక్షణం నిన్ను తలచుకునేలా ప్రసాదించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

22. పాదసేవన భక్తి : భగవంతుని సర్వావయవాలలో ప్రాముఖ్యం వహించినవి పాదాలు. వీటిని సేవించడం భక్తులు భగవంతుని పవిత్రసేవతో సమానం. భరతుడు, గుహుడు మొదలైన వారు ఈ పాదసేవ ద్వారా ముక్తులైనారు. స్వామీ! దయామయా! కనీసము యీ సేవైనా చేసుకునే భాగ్యము కల్గించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

23. అర్చన భక్తి : ప్రతిరోజు తులసి పుష్పాదులు, ఇతర సుగంధ ద్రవ్యాలను సమర్పించి అర్చారూపంలో దేవుని పూజించడం అర్చనా భక్తి. మానవులు తాము నమ్ముకున్న భగవంతుని అర్చనా మూర్తులను ప్రతిష్ఠించుకొని పూజాద్రవ్యాలతో ధూప దీప నైవేద్యాలతో దేవతలను అర్చించడం ప్రస్తుత సమాజంలో ఎంతో ప్రాచుర్యంలో ఉంది.అలాంటి అర్చనతో నిత్యము నిన్ను పూజించేలా అనుగ్రహించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

24. వందన భక్తి : వందనం అనగా నమస్కారం. తన యందు మనస్సు నుంచి భక్తులై పూజింపుమని, నమస్కరింపుమని కృష్ణ పరమాత్మ భగవద్గీతలో ఉద్భోధించాడు. ఎన్ని యాగాలు చేసినా, శాస్త్రాలు చదివినా భగవంతుని

నమస్కరించని వాడు ఆ ఫలితాన్ని పొందలేడు. అటువంటి వందన భక్తితో నిత్యము కొలిచెదను తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

25. దాస్య భక్తి : ప్రతి మానవుడు తనకు ఇష్టమైన దేవునకు ఎల్లప్పుడు సేవకుడై, దాసుడై భక్తి శ్రద్ధలతో పూజించాలి. కులశేఖర అళ్వారు దాస్య భక్తికి అత్యంత ప్రాధాన్యమిచ్చారు. హనుమంతుడు, లక్ష్మణుడు మొదలైన వారు దాస్య భక్తి నాశ్రయించి ముక్తిని పొందారు. అటు సేవాభక్తిని యివ్వు,దాసుడనై నిన్ను సేవించుకుంటాను తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

26. సఖ్య భక్తి : సఖ్యం అనగా స్నేహం. స్నేహం కలగని మంచిలేదు. భగవంతునితో సఖ్యమేర్పరచుకున్న వారు ధన్యులు. అర్జునుడు, సుగ్రీవుడు మొదలైన వారు సఖ్య భక్తితో స్వామికి ప్రీతిపాత్రులైనారు. స్వామి దశావతారా! సఖ్య భక్తి అర్హత నాకు ఒసగుము తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

27. ఆత్మ నివేదన భక్తి లేదా ప్రపత్తి : ఆత్మనివేదన మనగా భగవంతుడు తప్ప అన్యులెవరూ లేరని శరణాగతి కోరడం. భక్తి మార్గాలన్నిటికన్నా ఆత్మనివేదన మోక్షమార్గానికి సులభమైన మార్గం. ఈ మార్గాన ద్రౌపతి, గజేంద్రాదులు ముక్తులైనారు. లోకనాయకా! శ్రీహరి అవతారమూర్తీ! ఆత్మ నివేదన భక్తిమార్గము చూపు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

28. హిందూ సంప్రదాయ దేవతార్చనలో మంగళ హారతి యివ్వడం ఒక ముఖ్యమైన భాగం. సాధారణంగా ఈ హారతి ఇస్తున్నప్పుడు అక్కడ ఉన్న పెద్దవారు ఆయా దేవతల మంగళ హారతి పాటని పాడతారు.స్వామీ! అటువంటి ప్రత్యేక మంగళహారతి పాట నీ కొరకు పాడుటకు సిద్దము చేశాను. ప్రతి రోజు ఉదయము సాయంత్రము యీ మంగళహారతి పాట యిచ్చేందుకు శక్తిని యివ్వు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

29. భగవంతుని పూజలో చేసే అనేక ఉపచారాలలో హారతి ఒకటి. దీనినే నీరాజనం అని కూడా అంటారు. దీపం లేదా దీపాలు లేదా కర్పూరం వెలిగించి పూజా విగ్రహానికి ముందు త్రిప్పడం హారతిలో ప్రధాన విషయం. ఇందుకు అనుబంధంగా సంగీతం వాయిస్తారు. పాటలు, శ్లోకాలు, మంత్రాలు చదువుతారు. దీనిని "హారతి" లేదా "ఆరతి" అంటారు. హారతి సమయంలో భక్తులు పాట లేదా భజనలో పాలు పంచుకొంటారు. అనంతరం హారతిని కళ్ళకద్దుకొంటారు. నరహరీ! ప్రత్యేక హారతి పాటతో నిత్యము మంగళహారతి యిస్తాము తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

30. స్వామీ! నిన్ను రాతిమూర్తిగా బావించడం లేదు.కదలక మెదలక గుడిలో రాతి బొమ్మలావున్నావని నేను అనుకోవడంలేదు.సాక్షాత్తు వైకుంఠపురము

**నుంచి కదిలి వచ్చిన నీ ఆత్మ ఆవహించిన దేవాంస దివ్యావతార మూర్తిగా భావించి పూజిస్తున్నాను. నా ఆత్మవు, పరమాత్మవు నీవే తండ్రీ!**

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

**31. అవినీతి పరులు వేరు,భక్తులు వేరు.కొందరు భక్తులమని చెప్పుకుంటూనే అవినీతి, అక్రమార్జనకు పాల్పడుతున్నారు. సచ్ఛీలత, సదాచారము పాటించడంలేదు. ఇహం,పరం దేనికదే విడివిడిగా పొందవచ్చునన్న అభిప్రాయముతో వున్నారు. స్వామీ చెంచులక్ష్మీ సమేతా! పావన నరసింహా! నాలో అటువంటి గుణాలు, అభిప్రాయాలు లేకుండా చూడు తండ్రీ!**

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

**32. "స్వకర్మణా తమభ్యర్చసిద్ధింవిందతి మానవ:"**

**మనం నారాయణార్పణ బుద్ధితో కర్మలను ఆచరిస్తే అది ఉపచారం.**

**నేను, నేను అనే అహంభావంతో చేస్తే అది అపచారం,**

**కనుక కర్తృత్వ భావనను తొలగించి నా ద్వారా జరిగే ఈ కర్మలను కర్త, ప్రేరకుడు ఆ నారాయణుడేయని గ్రహించేలా దీవించు.**

**అల్పమైన ఫలాలకు పరిమితము చెందక అంత:కరణ శుద్ధికై కర్మలను విధిగా ఆచరించేలా అనుగ్రహించు తండ్రీ!.**

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

**33. కత్తితో శతృవును గెలవగలము**

**ఆలోచనతో మనసును మాత్రమే గెలవగలము**

అనుభవముతో ఆశయాన్ని గెలవగలము

పుస్తకముతో ప్రపంచాన్ని గెలవవచ్చును.

కాని భక్తితో,సేవతో భగవంతున్ని పొందవచ్చును. అటువంటి భక్తి,నిన్ను సేవచేసుకునే భాగ్యము అనుగ్రహించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మి సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

34.! ఓ పావనా! నిన్ను నేను చెంచులక్ష్మీ సమేతా! లక్ష్మిరమణా, సంపద ప్రదాతా,చిన్మయ రూపా, నరసింహా! నారాయణా! అని అన్ని సమయములందు విడువక స్తోత్రము చేయుచు ఉందును. దానికి ఫలముగా నీవు నా హృదయము నందు ఎల్లవేళలా కొలువుతీరుము దయానిధీ!నా పాపములను నశింపజేసి నాకు ముక్తిని ప్రసాదించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మి సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

35. నిజ జీవితంలో మనిషికి కావాల్సింది భరోసా... నేను ఉన్నాను అనే భరోసా...ఒక మాట సాయం...ఏమి కాదు నేను ఉన్నా అనే చిన్న మాట.ఆ మాట చెప్పి చూడు..మనిషికి ఎంత బలం వస్తుందో..ఆ బలంతో ఆ మనిషి ఏదైనా చేయగలడు. భగవంతుని సేవతోపాటు,నా తోటివారికి ఎంతోకొంత సహాయపడి,మెరుగైన సమాజాన్ని నిర్మించుటలో నేనూ కూడా పాలుపంచుకునేలా దీవించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మి సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

36. జీవితములో సమస్యలు ఎదురైనపుడు,మనం ఒకరి ఓదార్పు కొరకు వెదుకుతాము.కాని జ్ఞానులు మాత్రము సమస్యకు సమాదానము అంతరంగమునుంచే కనుగొని అంతర్ముఖులౌతారు. ఓ భహవంతుడా! నా హృదయం నీతో అనుసంధానం అయి, అది ఆనందంతో ఉండునట్టి, యిటువంటి జ్ఞానాన్ని ప్రసాదించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

37. జ్ఞానముతో అంతర్ముఖులై మెలిగినప్పుడు బాహ్యప్రపంచము సుందరంగా,ఒక కొత్త శోభను కలిగి ఉన్నట్లుగా కనిపిస్తుంది.ఈ రెండిటికి సంబందము తెలియక జీవనము చాలా కష్టతరంగా బావిస్తున్నాము. బాహ్యాన్ని, అంతరాన్ని విశ్వాసము అనే ముడితో ఏకం చేసి కష్టాలనుండి బయటపడే చలించని దైర్యాన్ని,నశించని విశ్వాసాన్ని ప్రసాదించు.నా సంరక్షణ భారం నీదే,నీ మార్గదర్శకత్వం నాకు ఆసరా కావాలి తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

38. మన ధర్మం యొక్క గొప్పదనాన్ని పాశ్చాత్య దేశాల్లోని తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలకి నేర్పుతున్నారు. కాని మనదేశములోని వారు మన ధర్మం యొక్క గొప్పదనం తెలుసుకో లేకపోతున్నారు. ఇతరులు మన ధర్మాన్ని తెలుసుకుంటున్నందుకు సంతోషపడాలా లేదా మనవారు మన ధర్మాన్ని విస్మరిస్తున్నందుకు బాదపడాలో తెలియడము లేదు స్వామీ!మన ధర్మాన్ని కాపాడే భాద్యత నీదే తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

39. భక్తి, జ్ఞానం, యోగం అనేవి మనకు అంతో ఇంతో తెలుసు. కాని ముక్తి అనే గమ్యం చేరడానికి అవి ఎలా ఉపయోగపడతాయో పూర్తిగా తెలియదు. అయితే మనం కొన్నింటిమీద ఆసక్తి కలిగి చేస్తూ ఉంటాము. ఆసక్తి లేనప్పుడు దేనికైనా దూరంగా ఉంటాము. కొందరైతే వారి కుటుంబంలో పెద్దల ద్వారా వారసత్వంగా గాని, సంప్రదాయంగా గాని ఆచరిస్తూ ఉంటారు. స్వామీ! నాకు గురుపై భక్తి,జ్ఞానమార్గం బోధించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మి సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

40. మౌనం మనస్సుని శుద్ధి చేస్తుంది. స్నానం దేహాన్ని శుద్ధి చేస్తుంది. ధ్యానం బుద్ధిని శుద్ధి చేస్తుంది. ప్రార్థన ఆత్మను శుద్ధి చేస్తుంది. దానం సంపాదనను శుద్ధి చేస్తుంది. ఉపవాసం ఆరోగ్యాన్నీ శుద్ధి చేస్తుంది. అలాగే క్షమాపణ సంబంధాలను శుద్ధి చేస్తుంది.ఈ గుణాలు పెంపొందించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మి సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

41. మనిషిలో అహం తగ్గిన రోజు ఆప్యాయత అంటే అర్థం అవుతుంది. గర్వం పోయిన రోజు ఎదుటివారిని ఎలా గౌరవించాలో తెలుస్తుంది. నేనే నాకేంటి అనుకుంటే చివరకు ఒక్కడిగానే ఉండాల్సివస్తుంది. గౌరవమర్యాదలు ఇచ్చిపుచ్చుకుంటూ అందరితో కలిసి ఆనందంగా జీవించడమే మంచి జీవితం. నాలోని అహం,గర్వం తొలగించి ఆనంద జీవితాన్ని అందించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మి సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

42. జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు. చాలానే చూడాల్సివస్తుంది. వాటన్నింటినీ ఎదుర్కొనే ధైర్యం ఉన్నప్పుడే జీవితం అర్థవంతంగా ఉంటుంది. ఏ క్షణంలో అయితే మన పట్ల మనం నమ్మకాన్ని కోల్పోతామో ఆ క్షణం నుండే మనం చచ్చిన శవంతో సమానం.స్వామీ! లక్ష్మీవల్లభా! నాలోని ధైర్యాన్ని, నమ్మకాన్ని కోల్పోకుండా చూడు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

43. మనిషి జీవితంలో చక్ర భ్రమణం అనేది ఒక భాగంగా చేరి ఉంది. మనం గమనిస్తే కృతయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం, కలియుగం... దీన్ని 'యుగచక్రం' అంటారు. వర్షకాలం, చలికాలం, ఎండకాలం... దీన్ని 'రుతుచక్రం' అంటారు. రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు... దీన్ని 'కాల చక్రం' అంటారు. బాల్యం, కౌమారం, యౌవనం, వార్ధక్యం... దీన్ని 'జీవిత చక్రం' అంటారు. ఇలా సృష్టి, స్థితి, లయ కారకుడవైన పరమాత్మా! నీ నిర్దేశానుసారం యీ 'చక్ర భ్రమణం' నిరంతరంగా సాగిపోయేల చూడు తండ్రీ!.

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

44. మనిషి జీవిత ప్రయాణం గమ్యం వైపు సాగాలి. కోరిక గమ్యాన్ని నిర్దేసిస్తుంది.ధనం,సుఖం,కీర్తి... యీ మూడు కోరికను ప్రేరేపిస్తాయి. అయితే ఎంత ధనం సంపాదించాలి,ఎంత సుఖపడాలి,ఎంత కీర్తి మూటకట్టుకోవాలి? అన్న విషయములో సరైన అవగాహన లేక జీవితం నాశనము చేసుకుంటున్నాము. బాల్యం అమాయకంగాను, కౌమారం జిజ్ఞాసతోను,యౌవనం ఆశలతోనే గడిచిపోయింది. అసలు సమస్య

వార్ధక్యములోనే మొదలవుతున్నది. అటువంటి సమస్యలు మా జీవితంలో తలెత్తకుండ చూడు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

45. ప్రాణంకోసం కాకుండ ప్రాణము శాశ్వతం కాదు అనే పరిపక్వ స్థితిని చేరడమే ఆత్మజ్ఞాన దర్శనం.అలాంటి పరిపక్వ స్థితిని చేరుకున్నవారు చక్రభ్రమణంలో తనను తెలుసుకుంటూ, కోరికలకు, ఆశలకు అతీతంగా జీవించ గలుగుతారు. నిగ్రహం, నిర్మోహం, నిరాపేక్షత అనే త్రిలక్షణాలను త్రికరణ శుద్ధిగా ఆచరించ గలుగుతారు. స్వామి నీవే నా గురువు,అంతర్యామివీ! నిన్ను చేరుకునే, అలౌకిక ఆనందం సిద్ధించే ఆత్మజ్ఞానము సిద్ధింపజేయుము తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

46. ప్రాపంచికం, పారమార్ధికం వేరు వేరు కాదు, రెండింటి మేళవింపే జీవితం'. మానసిక కాలుష్యాన్ని తొలగించుకోడమే ఆధ్యాత్మిక సాధన. స్వామీ నరహరీ! ప్రహ్లాదవరదా! ఆధ్యాత్మిక సదనకు మంచి ఆరోగ్యముతోపాటు మనస్సు, మనుగడ కూడా చక్కగా వుండేలా కాపాడు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

47. ధ్యానం, సేవ అనేవి రెండు శక్తివంతమైన సాధనములు. ధ్యానం లేని సేవ, సేవ లేని ధ్యానం పూర్ణజ్ఞానసిద్ధిని కల్గించలేవు. సేవ, ధ్యానం రెండు కూడా మనోశుద్ధి ప్రక్రియలు, పాపనాశన సాధనములు.సేవ స్థూలంగా మనస్సుని శుద్ధి చేస్తే, ధ్యానం సూక్ష్మంగా మనస్సును శుద్ధి చేస్తుంది. సేవ చేస్తేగాని ధ్యానం

చేసే శక్తి కలగదు, ధ్యానం చేస్తేగాని సేవ పవిత్రంగా జరగదు. చక్కగా ధ్యానం చేస్తే, చేసే సేవ పవిత్రంగా వుంటుంది. చక్కగా సేవ చేస్తే చేసే ధ్యానం నిశ్చలంగా వుంటుంది. ప్రశాంతంగా వుంటుంది.

సింహరూపా! నీకు సేవ,ధ్యానము చేసుకునే భాగ్యాన్ని యివ్వు. నాలోని అహంకారాన్ని ప్రాలద్రోలే చిత్తశుద్ధిని ప్రసాదించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

48. "ధ్యానం " మనలో వున్న ఆత్మశక్తిని పెంచి సమస్యలను ఎదుర్కోగలిగే సామర్ధ్యాన్నీ, మరి బుద్ధికుశలతతో మన సమస్యలను సావధానంగా ఎదుర్కోగలిగే స్థిరచిత్తాన్ని ఇస్తుంది. తద్వారా మేము మాకు అందుబాటులో వున్న భౌతికపరమైన వనరులతో పాటుగా మా ఆత్మకు వున్నటువంటి అనంత దైవ శక్తులను కూడా కూడగలుపుకుని ..మా సమస్యను మరింత సమర్ధవంతంగా ఎదుర్కోగలిగే అవగాహన కల్గించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

49. ఆత్మజ్ఞానం లేనివాళ్ళకు " జీవితం " అంటే ఒక దుర్భరమైన ..భీభత్సమైన యుద్ధంలా కనిపిస్తుంది, మరి అదే జీవితం ఒకానొక ఆత్మజ్ఞానికి " తన ఆత్మోన్నతి కోసం ఆడే ఒక మహాక్రీడ " లా అనిపిస్తుంది. ఎప్పుడైతే మనం పూర్తిగా ప్రాపంచికంలో పడిపోయి ఆత్మజ్ఞాన లోపంతో కూడి " జీవితం అన్నది ఒక ఆట మాత్రమే " అన్న సంగతి మరచిపోతామో .. ఇక అప్పుడు మనకు ఎదురయ్యే సమస్యలూ సవాళ్ళు మనకంటే పెద్దవిగా మారి .. భూతాల్లా

మనల్ని భయపెడతాయి. అదే మనం సరియైన ఆధ్యాత్మిక బాటలో పయనిస్తూ ఆత్మజ్ఞానప్రకాశకుల్లా మారి సమస్యల పట్ల సరియైన అవగాహనతో మెలగితే .. ఇక సమస్యలు అన్నీ మనకంటే చిన్న చిన్నగా మారిపోయి మరి వాటి పరిష్కారాలు సులభతరం అయిపోతాయి. ఇలా జరగాలంటే నీ తోడు నీ దీవెన కావాలి తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మి సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

50. కర్మ చేసేందుకు నాకు అధికారము యిచ్చావు. కాని ఫలితము పట్ల నాకు అదికారం ఏలా? తక్కువ పని చేసి ఎక్కువ ఫలితాన్ని కోరడం అత్యాశ,ఎక్కువ పనిచేసి తక్కువ ఆశించడం ఆత్మవంచన అవుతుంది. పనిచేశాక వచ్చే పూర్తి ఫలాన్ని తిరస్కరించకుండ అహంబావమునకు లోను కాకుండా నా మనసును నియంత్రించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మి సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

51. వర్తమానం పారే నది అనుకుంటే .ఒక గట్టు భూతకాలమైతే,రెండవ వొడ్డు భవిష్యత్తు కాలము వంటిది. ఒక గట్టు నుంచి రెండవ గట్టు చేరుకోవాలంటే నదిని ఈదవలసిందే. అలాగే నిన్నటి ఆనుభవముతో రేపటి భవిష్యత్తుకు రూపమివ్వాలంటే కష్టపడి పని పనిచేయాలి. పనిని ధ్యానములా, దైవకార్యములా భావించి, శ్రద్ధాభక్తులతో దైవప్రార్థనలా చేస్తే దొరికేది ఆనందము. ఆ ఆనందమనే అంతర్యామిని దక్కేలా దీవించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మి సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

52. ఆత్మ జ్ఞానము తెలిసిన గురువును పట్టుకుంటే రుణాను బందాలేకాదు జన్మరాహిత్యమే జరుగుతుంది. ఈ జన్మలోనే మోక్షం లబిస్తూంది...మోక్షమంటే చనిపోయిన తర్వాత మోక్షం వస్తుందనీ చాలా మంది అనుకుంటారు. కాని అదికాదు మోక్షం అంటే బ్రతికుండగానే ఆత్మ జ్ఞానాన్ని పొందటం...దైవం ఏఏరూపాలలో ఉన్నాడు. ఎక్కడ ఉన్నాడు. ఏం చేస్తున్నాడు. ఈ సృష్టి ఏమిటి. ఎలా తయారైయింది. నేనెవరిని. ఎక్కడనుండి వచ్చాను మల్లీ ఎక్కడికి వెలతాను. అసలు మాయ అంటే ఏమిటి???? ఇలా ఎన్నో సృష్టి రహస్యలు బ్రతికుండగానే తెలిసిపోతాయి ఇదే మోక్షం. అటువంటి గురువుగా నాకు లభించి మరు జన్మలేకుండ మోక్షాని పొందేమార్గాన్ని ఉపదేశించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

53. 'ధర్మో రక్షతి రక్షితః' అను సూక్తి అందరికీ తెలిసినదే. మనం ధర్మాన్ని రక్షిస్తే... ఆ ధర్మం మనలను రక్షిస్తుంది... అని దాని అర్థం. రక్షించడం అంటే.. కత్తి, కర్ర పట్టుకుని దానికి కాపలా కాయడం కాదు. ఆచరించదగినది ధర్మం.

'ఆలస్యం అమృతం విషం' అనే సూక్తితో పాటు 'నిదానమే ప్రధానం' అనే మరొక సూక్తి కూడా ఉంది. ఇలాంటి పరస్పర విరుద్ధమైన ధర్మాలు మనకు ఎన్నో ఉన్నాయి. వీటిని ఎలా ఆచరించాలి అనే విషయంలోనే సందేహాలు కలుగుతాయి. అప్పుడే ఆ ధర్మాన్ని సూక్ష్మంగా పరిశీలించాలి.

మంచి పని చేసే విషయంలో ఆలస్యం పనికిరాదు. అప్పుడు 'ఆలస్యం అమృతం విషం' అనే సూక్తిని పాటించాలి. చెడు పని చేసే విషయంలో 'నిదానమే

ప్రదానం’ అనే సూక్తిని పాటించాలి. అదే దర్మసూక్ష్మం. ఈ సూక్ష్మాన్ని గ్రహించగలిగినవాడే ధర్మాన్ని రక్షిస్తాడు. ధర్మం చేత రక్షింపబడతాడు. ధర్మసూక్ష్మాన్ని గ్రహించేశక్తిని మరియు ధర్మాన్ని కాపాడే విజ్ఞతను నాకు ప్రసాదించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

54. ‘నువ్వు తిన్నది నేలపాలు, ఇతరులకు పెట్టింది నీ పాలు’ అని లోకోక్తి. ఎంత కోటీశ్వరుడయిన అందరు తినే ఆహారమే తింటాడు.కాని బంగారము తినలేడు. ఒకరికి ఇవ్వకుండా, తాను అనుభవించకుండా ఉంటే అది తుదకు దొంగలపాలే!

అస్థిరమైనది- ధనం! డబ్బు అంతటి నిలకడ లేనిది మరొకటి లేదు. సంపదకు ప్రతీక ‘లక్ష్మి’. లక్ష్మీదేవికి ‘చంచల’ అని పేరు. అది ఎక్కడ దాచినా దాగదు. దొంగలపాలు కావచ్చు. అగ్నికి ఆహుతి కావచ్చు. తుదకు ప్రభుత్వమే ప్రజోపయోగార్థం లాక్కోవచ్చు.

‘న్యాయార్జిత విత్తం’ కొబ్బరికాయలో నీరులా వచ్చి చేరుతుంది. అది ఆరోగ్యకరం, రుచికరం. అధర్మ సంపాదన ఓటికుండలో నీరు వంటిది. అది ఏనాటికైనా నేలపాలు కాక తప్పదు. న్యాయార్జితమువైపు నన్ను మరల్చు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

55. పాత్రతనెరిగి దానం చేయాలి. అపాత్రదానం అపాయకరం. అసలు దానం పుచ్చుకోవడాన్నే తప్పుపడతాయి ధర్మశాస్త్రాలు. 'అపరిగ్రహణం' అనేది ఒక ఉత్తమ వ్రతం. ఎవరినీ యాచించి ధనం తీసుకోకపోవడమే ఈ వ్రత లక్షణం. ఒకవేళ తీసుకోవలసి వస్తే, ముందుగా దాత చేతిలో ఏదైనా పెట్టి, తరవాతే పుచ్చుకోవాలంటారు. భార్యామణి బలవంతంపై, కుచేలుడు శ్రీకృష్ణుణ్ని అర్థించడానికి వెళ్ళాడు. తీరా అక్కడికి వెళ్ళిన తరవాత నోరు పెగలలేదు. తీసుకెళ్ళిన అటుకుల్ని ఇస్తే కృష్ణుడు ఆప్యాయంగా భుజించాడు. కుచేలుడు తానుగా యాచించలేదు.ఓ పరమాత్మా! నీ దయ ప్రసరిస్తే ఎవరికి ఏ సమయంలో ఏది లభించాలో అది లభించకుండా ఉంటుందా! తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

56. ప్రస్తుత కాలంలో బతుకులు జీవన ప్రధానంగా సాగుతున్నాయి. ఏదో ఒక విధంగా అధికంగా సంపాదించడమే ఎక్కువమంది బుర్రల్లో సదా సాగే ఆలోచన.డబ్బుకు యిచ్చిన ప్రాధాన్యత,వాడు ఎటువంటి వాడైన సరే సంపదలువుంటేచాలు వాడికి యెక్కడలేని మర్యాదలు యిస్తారు. ప్రజలు జీవనానికి ఇస్తున్న ప్రాధాన్యం కర్తవ్యానికి ఇవ్వడంలేదు. న్యాయార్జిత సంపాదన ధ్యేయంగా ఉండునట్లు కర్తవ్యాన్ని భోదించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

57. దానం అయిదు రకాలు- ధర్మం, అర్థం, భయం, కామం, కారుణ్యం. వీటివల్ల దాతకు ఇహలోకంలో కీర్తి, పరలోకంలో ఉత్తమగతీ కలుగుతాయి. అసూయ

లేకుండా ఇస్తే అది ధర్మదానం. యాచకులు ప్రశంసిస్తూ ఉండగా ఇస్తే అది అర్థదానం. దానం ఇవ్వకపోతే ఏం చేస్తారో అనే భయంతో ఇచ్చేది భయదానం. ఇష్టమైన వ్యక్తికి ఇస్తే కామ దానం. పేదవాడికి జాలితో ఇచ్చేది కారుణ్య దానం. వీటిలో ఏ రకమైన దానమైనా అది పుణ్యాన్ని, కీర్తిని ప్రసాదిస్తుంది. అటువంటి దానబుద్ధిని కలిగించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

58. 'దానంతో, తపస్సుతో స్వర్గానికి వెళ్ళవచ్చు గదా! ఈ రెండింటిలో ఏది ఉత్తమమైనది?' అని ధర్మరాజు భీష్ముణ్ని ప్రశ్నించాడు. దానికి భీష్ముడి జవాబు- 'తపస్సు ప్రభావం వల్ల పవిత్ర హృదయులైన రాజులు ఉత్తమ గతులు పొందుతారు. ధర్మపరాయణులైన రాజులు దాన పుణ్యాసక్తులై నిస్సందేహంగా ఉత్తమ లోకాలకు వెళ్లారు. మార్గాలు వేరైనా ఫలితం ఒకటే! అయితే ఈ రెండో మార్గంలో వెళ్లాలంటే ధనం పుష్కలంగా ఉండాలి! దానధర్మాలు ఆచరించుటకు ఉత్తమ సంపదను యివ్వు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా
నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

59. పుట్టినప్పటి నుంచి చచ్చేదాకా సాగే ప్రయాణమే నేను. ప్రాణశక్తి అయిన ఊపిరే నేను. ఊపిరి ఉన్నంత కాలం నేను అనే బావన ఉంటుంది. పుట్టుక చావుల మధ్యకాలంలో సాగే జీవన స్రవంతిలో ఈ నేను ఎన్నో ఎన్నో పోగడలు పోతుంది,విన్యాసాలు చేస్తుంది. నాది అనే బావన నేనులోంచి పుడుతుంది. ఆ నాది లోనుంచి నా వాళ్ళు,నా భార్య,నా పిల్లలు,నా కుటుంభం,నా ఆస్తి, నా

గొప్ప,నా కీర్తి, నా ప్రజ్ఞ, యిలా అనేవీ పుట్టుకొస్తాయి. చివరికి ఈ నేను భూమండలాన్ని,ఆకాశహద్దును కూడా దాటి విశ్వరూపమై అహం అనే మాయపొర కమ్మి నేనే సర్వంతర్యామినీ అని విర్రవీగుతుంది.పగలు,పంతాలు,ప్రతికారాలతో జీవితాలను నాశనముచేస్తారు. అటువంటి అహంతో కూడిన జీవితము నాకు వద్దు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

60. అంతా నేనే అనుకునా ఆ నేను ఎప్పుడో ఒకప్పుడు సర్వబంధనాలు వదిలి మరుభూమిలో చితిమంటల మధ్య బూడిద కావలసిందే.ఆ నేను లెకుండానే రోజులు మారుతాయి. ఊపిరితో మొదలైన నేను ఊపిరితోనే ఆగిపోతుంది, అందుకే ప్రాణము పోకముందే నేను గురించి తెలుసుకోమని భగవద్గీత అంటున్నది. నేను గురించి సంపూర్ణముగా తెలుసుకోడమే వైరాగ్యము. అంతేకాని అన్ని వదలుకోడము నైరాగ్యము కాదు.తామరాకుపై నీటి బొట్టులా, దేనిపై మోహం లేకుండ జీవించడమే వైరాగ్య స్థితి. దేవా! ఆనంద స్వరూపా! నాకా వైరాగ్య స్థితిని అనిగ్రహించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

61. స్వర్గ నరకాలు యిక్కడే వున్నాయి. మనలోనే ఉన్నాయి. నరకం అంటే ఆత్మదృష్టి నశించి,మనిషి భాహ్యాదృష్టితో జీవించడం. అంతర్ముఖుడై నిత్యసత్యమైన ఆత్మదృష్టిని పొందగలగడమే- స్వర్గం. ఈ జీవన సత్యాన్ని తెలియచేసేదే వేదాంతం.

నిజాయతీగా, నిస్వార్థంగా, సద్వర్తనతో, సచ్ఛీలతతో భగవత్ ధ్యానంతో జీవించమనేదే వేదాంతసారం.

'అహం బ్రహ్మాస్మి' - అంటే- 'అన్నీ నేనే' అనే స్థితి నుంచి 'త్వమేవాహమ్' ... అంటే- 'నువ్వే నేను' అని భగవంతుడి పట్ల చిత్తాన్ని నిలుపుకోగల తాదాత్మ్య స్థితిని నాకు కలుగజేసి నా యీ మానవ జన్మకు సార్థకత సిద్ధింపజేయి తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

62. జనన మరణ చక్రంలో అనేకసార్లు పడి పరిభ్రమిస్తున్నమానవుడు ముక్తి పొందాలంటే అందుకు తనశక్తి మాత్రమే చాలదు. పరమాత్మ అనుగ్రహశక్తి పరిపూర్ణంగా కావాలి.ఓ పరమాత్మా! ఆ అనుగ్రహంకై ఈ సంసార బంధాల నుండి, ఇంద్రియభోగలాలసల నుండి విముక్తి కల్గించమని ప్రార్థిస్తున్నాను. ఈ భవసాగరంలో పడిన నన్ను రక్షించమని పరితపిస్తూ రక్షించేంతవరకు వేడుకుంటున్నాను. పరమాత్మా! గజేంద్రుడిలా నీవు పలికేంతవరకు నీ ప్రార్థన ఆపను తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మీ సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

63. ఈ జన్మల పరంపరలో పడి అలసిపోతున్నాను, ఈ భవసాగరంలో ఈదలేను, ఈ జనన మరణ చక్రభ్రమణం నుండి నను రక్షింపుము, ఈ వాసనాబంధాలను తీసివేయి, వీటి అన్నింటనందు విముక్తి కల్గింమమని (సమస్త ప్రపంచ దృశ్య సంసార భావనా పరిత్యాగమే విముక్తి)

వేడుకుంటున్నాను, కోరిక, కర్మ, అహం సమర్పణ చేస్తూ శరణాగతి చేస్తున్నాను. సుదర్శనచక్రమనే జ్ఞానముతో నా అజ్ఞాన అహంభావనను సంహరించి పిదప ఆత్మసాక్షాత్కారం కలిగించు తండ్రీ!.

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మి సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల

64. ముక్తి మరణాంతరం వచ్చేది కాదు, బ్రతికుండగానే సాధించాల్సిన స్థితి. "గజేంద్ర మోక్షం" కథ దీనిని తెలియజేస్తున్నది.

'తస్మాత్ భావా భావౌ పరిత్యజ పరమాత్మ ధ్యానేన ముక్తో భవతి'

సమస్తమును త్యజించగా చివరకు ఆత్మ ఒక్కటే మిగిలివుంటుంది. అదియే ముక్తి. అదియే మోక్షం

అటువంటి మోక్షస్థితి నిన్ను స్తుతించినందరికీ అనుగ్రహించు తండ్రీ!

రవ్వలకొండ స్థిరవాసా చెంచులక్ష్మి సమేత పావన నరసింహా

నీ ముంగిట సిద్ధముగా నుంటిమి విశిష్టామృతము గ్రోల



### శ్రీ పావన నరసింహ స్వామి విశిష్ట స్తుతి మాల

## త్రికరణ శుద్ధిగ శ్రీనరసింహున్ని కొలవండి

త్రికరణ శుద్ధిగ శ్రీనరసింహున్ని కొలవండి

సకల సంపదలు పొందండి

ఏకాగ్రతో శ్రీపావనుని వేడండి

ఎక్కడలేని ఆనందము పొందండి

శ్రీస్వామి పదములు నిష్టగ పట్టండి

కష్టములన్నీ తీర్చుకొండి

శ్రీస్వామిని దయజూపమని దృష్టినిల్పి వేడండి

అష్టైశ్వర్యములు సిద్ధించుకొండి

శ్రీనరసింహునిని సర్వవేళల కొలవండి

వేదన మటుమాయము చేసుకొండి

శ్రీస్వామిని నిత్యము ఆరాధించండి

అన్ని శుభములు పొందండి

శ్రద్ధను జూపి శ్రీస్వామిని శరణు వేడండి

ముదములు మదిని నింపుకొండి

శ్రీస్వామి పదకమలము ప్రార్థించి పట్టండి
శ్రీచెంచులక్ష్మీసమేత పావనుని కృపని పొందండి

శ్రీచెంచులక్ష్మీసమేతున్ని కొలవండి
భవ,దు:ఖ దైన్యములు తీర్చుకొండి
శ్రీచెంచులక్ష్మీ పతిని స్తుతిచేయండి
ఇల్లు పొంగిపొర్లే సిరులు పొందండి

రవ్వలకొండ శ్రీనరసింహున్ని దర్శించండి
దారిద్ర తాపములు తీర్చుకొండి
శ్రీస్వామి సేవలో నిత్యం తరించండి
సిరి,సంతోషము,సౌభాగ్యములు పొందండి

## రవ్వలకొండవాస శ్రీపావన నరసింహ

నీ మూర్తి సేవచేయ నీ ముంగిట నిలిచాను
ఈ భాగ్యము ఈ మూర్తికి కలుగచేయి నా తండ్రి
రవ్వలకొండవాస శ్రీపావన నరసింహ

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక
ఆనంద శ్రీపావన ప్రహ్లాద వరదా
నవనీత హృదయ నృసింహరూపా

జగమేలు నా తండ్రి పావన నరసింహ

ఎన్నో జన్మల పుణ్యఫలమో నాస్వామీ
నీ మూర్తి వెలయించు భాగ్యము నిచ్చి
రవ్వలకొండను మరో పుణ్యక్షేత్రం చేసి
నీ చరణాల పట్టేభాగ్యము నిఛ్చిన దేవా

తల్లివి నీవే తండ్రివి నీవే  రవ్వలకొండ నిలయా
నా సర్వము నీవే ఏ కోరిక నిను కోరను
నా జీనితము నీకే అర్పితం పావన నరసింహా
నీ ధర్శనము కలగజేయి నా తండ్రి
<u>అజ్ఞానపు అందకారములో నీ బిడ్డలమున్నాము</u>
అజ్ఞానపు అందకారములో నీ బిడ్డలమున్నాము
అనుగ్రహించు తండ్రీ జ్ఞాన తేజస్సును
చావు పుట్టుకలు మాయా మోసాలు
మరపించు స్వామీ మోక్షానికి మార్గాన్ని సుమగమం చేయి
క్షణమైన నిరీక్షించలేము క్షీరసాగరసాయి
గడియైనా గడవదు నిను తలచక దుష్ట సంహార
కనులు మూసిన నీవే పద్మలోచనా
మెలకవలోనూ నీ తలపే నరసింహా
ఇదే తపస్సు దురితదూర నరసింహ
ప్రతి అడుగు నీ కోసమే వైకుంఠదామ

నిదర్శనాలు ఎన్నో ఎన్నో లెక్కకట్టగలమా
అదరము బెదరము మనోవాంచ సిద్ధిసంకల్పా
ఆపదలు భయాలు దరిచేరవు తండ్రీ
నీ భరోసా మాకు అండడండగ వుండగ
శ్రీ నరసింహా నమోనమ: నమోనమ:

## స్వాగతం సుస్వాగతం

పద్యము: జుర్రేరు పుణ్య నదీ తీరాన
మూర్తియే భగీరథుడై
తేజోమయ భక్త జన రక్షకుడు
శ్రీ చెంచులక్ష్మీసమేత పావనరసింహస్వామి
మూర్తిని ప్రతిష్ఠింపజేసి, భక్తజన హృదయుడై
జ్ఞాన గంగను ప్రవహింపజేసే
స్వాగతం సుస్వాగతం
పరమ పావన స్వాగతం
పరమాత్మ పరందామ స్వాగతం
స్వాగతం సుస్వాగతం
స్వాగతం సుస్వాగతం

సర్వంతర్యామి సర్వేశ్వరా

మందర పర్వతాన్ని మూపున మోసి
అమరులకు అమృతాన్ని పంచి
విశ్వశాంతిని కాపాడిన శ్రీహరి అవతార
స్వాగతం సుస్వాగతం
పరమ పావన స్వాగతం
పరమాత్మ పరందామ స్వాగతం
స్వాగతం సుస్వాగతం
స్వాగతం సుస్వాగతం

భరతజాతి భాగ్యోదయ
సర్వజగతి సర్వోదయ
విశ్వాంబర స్వాగతం
సర్వేశ్వర సుస్వాగతం
పరమ పావన స్వాగతం
పరమాత్మ పరందామ స్వాగతం
స్వాగతం సుస్వాగతం
స్వాగతం సుస్వాగతం

జ్ఞాననేత్రదాత ఆత్మ స్వరూప
నవజీవనదాత సర్వాత్మ స్వరూప
సర్వశక్తిదాత ఆనంద స్వరూప
దివ్యశక్తి ప్రధాత పావన

ముక్తిదాత స్వాగతం

స్వాగతం సుస్వాగతం

పరమ పావన స్వాగతం

పరమాత్మ పరందామ స్వాగతం

స్వాగతం సుస్వాగతం

స్వాగతం సుస్వాగతం

సర్వాత్మ పరమపద భాగ్యవిధాత

మమ్ము అలరించే మాతపితవు

పరందాముడ పరమ పావన స్వాగతము

పరమాత్మ పరందామ స్వాగతం

స్వాగతం సుస్వాగతం

స్వాగతం సుస్వాగతం

## నరసింహస్వామి భక్తులకు విన్నపము

శ్రీ నరసింహ స్వామి సగుణ మంజరి మరియు స్వాతి మనోభీష్ట పూజ ఆచరించు వారి గోత్రనామాలు మరియు మీ సంకల్పాన్ని ప్రతి స్వాతిరోజు స్వామివారికి వినిపించుటకు ఆలయ కమిటీ నిర్ణయించినది. కావున ఎవరైతే పై రెండు పూజలు ఆచరిస్తున్నారో వారు ఈ క్రింది లింకు ద్వారా మీ వివరాలను పంపగలరు.

https://www.cognitoforms.com/SriSriSriChenchuLakshmiSamethaPavanaNarasimhaSwamyTemple/Form

# అహో రవ్వలకొండ శ్రీనరసింహ

అహో రవ్వలకొండ శ్రీనరసింహ శ్రీచెంచులక్ష్మిసమేతా

బ్రహ్మగారు నడయాడిన చోట వెలసిన పావన నరసింహ

మమ్ముల ధన్యుల చేశావయ్యా

పల్లవి: కొండపై నీమూర్తి ప్రతిష్టించినారు నీభక్తులందరూ

రవ్వలకొండకే అందాలు తెచ్చినారు

చరణం: కనుచూపు కరువైనవారికి చూపునొసగినావు

సంతానములేని వారికి వంశాన్నిచ్చావు

ఎందరో భక్తుల మనోభీష్టాలు తీర్చావు స్వామీ

ఒకవైపు జలజలపారే కాలువ ఆ వైపే జుర్రేరు

మరోవైపు బ్రహ్మముగారు కాలజ్ఞానము రాసిన గవి

ప్రక్కనే లింగమూర్తి మఠమూ ఆ ప్రక్కనే క్రిష్ణమందిరము

వరాలజల్లు కురిపించు రవ్వలకొండకు వచ్చాము

కష్టాలు తీరలేదని కలతపడవలదు

నమ్ముకో నిను తప్పక దరిచేర్చును స్వామీ

రవ్వలకొండపై చెంచులక్ష్మి సమేతుడై

పావన నరసింహుడు మూర్తి ప్రతిష్టుడు కాగా

ప్రతి స్వాతికి ప్రత్యేక పూజలంచుకొను స్వామీ
భక్తుల మనోరూపము పుట్టశిలలో చూపలేదా స్వామీ

కాలము మారిన సృష్టి తలక్రిదుల్లైన నీవే
నిత్యమై సత్యమై నిలిచి వుందువు
ఇది నిజము పావన నరసింహస్వామీ

## నరహరి నిన్ను ఒక్కసారి దర్శించాలయ్యా

నరహరి నిన్ను ఒక్కసారి దర్శించాలయ్యా
ఎదచాటు వెతలు విన్నవించాలయ్యా
నరహరి నిన్ను ఒక్కసారి దర్శించాలయ్యా
నా ఎదచాటు వెతలు విన్నవించాలయ్యా
తల్లిదండ్రి సర్వము నీవేనయ్యా
మనసారా ఒక్కసారి పిలవాలయ్యా
నరహరి నిన్ను ఒక్కసారి దర్శించాలయ్యా
నా ఎదచాటు వెతలు విన్నవించాలయ్యా
నన్ను వదిలివెల్లింది మా అమ్మ నీకోసం
నీకు సేవచేసే మహాభాగ్యం నాకు యిచ్చింది
నన్ను వదిలివెల్లింది మా అమ్మ నీకోసం
నీకు సేవచేసే మహాభాగ్యం నాకు యిచ్చింది
నీకథలెన్నో చెప్పింది నీ దగ్గరకు చేర్చింది
నా కన్నీరు తుడిచేవని నీ తోడు నాకు యిచ్చింది

నాతో  మౌనంగా వుంటే ఎట్లయ్యా
నన్ను మరచి రవ్వలకొండపై శిలవైతే ఎట్లయ్యా
నాతో  మౌనంగా వుంటే ఎట్లయ్యా
నన్ను మరచి రవ్వలకొండపై శిలవైతే ఎట్లయ్యా
నరహరి నిన్ను ఒక్కసారి దర్శించాలయ్యా
ఎదచాటు వెతలు విన్నవించాలయ్యా
నరహరి నిన్ను ఒక్కసారి దర్శించాలయ్యా
నా ఎదచాటు వెతలు  విన్నవించాలయ్యా
నీనామము ప్రతిక్షణం ధ్యానిస్తు వున్నాను
నీకోరకు మరల జన్మించాలని వుందయ్యా
నీనామము ప్రతిక్షణం ధ్యానిస్తు వున్నాను
నీకోరకు మరల జన్మించాలని వుందయ్యా
నన్ను కరుణించే దేవుడవు నీవేనయ్యా
వెతలు తీర్చే నరహరివి నీవయ్యా
నన్ను మరచి రవ్వలకొండపై శిలవైతే ఎట్లయ్యా
నాతో  మౌనంగా వుంటే ఎట్లయ్యా
నన్ను మరచి రవ్వలకొండపై శిలవైతే ఎట్లయ్యా
నాతో  మౌనంగా వుంటే ఎట్లయ్యా
తల్లిదండ్రి సర్వము నీవయ్యా
మనసారా ఒక్కసారి పిలవాలయ్యా
నరహరి నిన్ను ఒక్కసారి దర్శించాలయ్యా

ఎదచాటు వెతలు  విన్నవించాలయ్యా

నరహరి నిన్ను ఒక్కసారి దర్శించాలయ్యా

నా ఎదచాటు వెతలు  విన్నవించాలయ్యా

## స్వాతి వేడుకలు చూద్దాము

వచనము: అందరూ రండి. స్వాతి వచ్చేసింది. స్వామివారిని సేవిద్దాము.ప్రత్యేక వేడుకలు చేద్దాము. రండి రండి

రారాండోయి రారాండోయి

స్వాతి వేడుకలు చూద్దాము

స్వామివారిని సేవిద్దాము

అమ్మవారి దీవెనలు పొందుదాం

ఆడుదాం పాడుదాము రారండోయి

తెలతెల వారుతోంది

మేలుకొలుపు పాడుదాం

చెంచులక్ష్మి సమేతున్ని

పావన నరసింహస్వామిని

కంటినిండ ఆశలతో కొలుద్దాం

రారాండోయి రారాండోయి

స్వాతి వేడుకలు చూద్దాము

స్వామివారిని సేవిద్దాము

అమ్మవారి దీవెనలు పొందుదాం

ఆడుదాం పాడుదాము రారండోయి

వారు వీరని తేడాలొద్దు
అందరము ఒకటే సైన్యమై
రవ్వలకొండపైకి నడుద్దాం
ఒకేమాటగా ఒకటే పరివారమై
నరసింహనాయకున్ని కొలుద్దాం
రారాండోయి రారాండోయి
స్వాతి వేడుకలు చూద్దాము
స్వామివారిని సేవిద్దాము
అమ్మవారి దీవెనలు పొందుదాం
ఆడుదాం పాడుదాము రారండోయి
కనువిందైన యీ చలువ పందిరిలో
కలిసిమెలిసి ఆడుదాము పాడుదాము
స్వాతివేడుకలు ఘనంగా చేద్దాం
స్వామివారి దీవెనలు పొందుదాం
ఆడుదాం పాడుదాం రారండోయి
రారాండోయి రారాండోయి
స్వాతి వేడుకలు చూద్దాము
స్వామివారిని సేవిద్దాము
అమ్మవారి దీవెనలు పొందుదాం
ఆడుదాం పాడుదాము రారండోయి

# దివ్య మంత్రం

నీ నామము ఓ దివ్య మంత్రం
నరసింహ నీ దివ్య నామమంత్రం
పరమ పుణ్యదామము అదే మోక్షమార్గం

కొండలు కోనలే నీనెలవులు మా స్వామి
నీ చరణాలే మాకు నెలవు మా తండ్రీ
నీ నామ స్మరణం తీర్చు మా ఇక్కట్లు మాస్వామీ
నీ పాదసేవనం తీర్చు రోగబంధములు మా తండ్రీ
నీ దాసులము మేము మా స్వామీ
భక్తవరుల దాసులకు దాసుడవు మా తండ్రీ
శరణం శరణం నమో నారాయణ
నీ నామము ఓ దివ్య మంత్రం
నరసింహ నీ దివ్య నామమంత్రం
పరమ పుణ్యదామము అదే మోక్షమార్గం

విధ్యను నేర్చితిమి నిన్ను కీర్తించను నా స్వామీ
మా జన్మ చేయుమయ్యా పావనము మా తండ్రీ
భోగభాగ్యములు మాకొద్దు నరసింహా
ముక్తిని ప్రసాదించు చెంచులక్ష్మీసమేత

చిత్తశుద్ధిగా నీ సేవచేయు భాగ్యం నివ్వు మా స్వామీ

నీ నామము ఓ దివ్య మంత్రం

నరసింహ నీ దివ్య నామమంత్రం

పరమ పుణ్యదామము అదే మోక్షమార్గం

నదుల మునగలేము చల్లటీ స్నానముచేయ మా స్వామీ

నడవలేను తీర్థయాత్రలు చేయ మా తండ్రీ

ధనములేదు ధానధర్మములు చేయ మా స్వామీ

మనస్సు నిలవదు తపస్సు చేయ మా తండ్రీ

చేతకాదు కష్టములుకోర్చ మా స్వామీ

నిత్యం చేయగలము నీ దివ్యనామ స్మరణ మా తండ్రీ

నీ నామము ఓ దివ్య మంత్రం

నరసింహ నీ దివ్య నామమంత్రం

పరమ పుణ్యదామము అదే మోక్షమార్గం

## నమ్ముకో గమ్యాన్ని చేరుకో

చింతలేలరా దిక్కులేనివాడిలా

దక్కని బంధాల కోసం

ఉన్నాడురా శ్రీ పావనుడు

నమ్ముకో గమ్యాన్ని చేరుకో

తలదించుకోక తప్పదురా

నిన్ను వొద్దనుకున్న నీవారంతా

భవిష్యత్తంతా నీదేనురా

శ్రీనరసింహుడు నీ అండవుండగా

నమ్ముకో గమ్యాన్ని చేరుకో

నీటిని పారబోసినట్లుగా మాటలు తూలితే

తీసికోగలమా తిరిగి వెనక్కి

ఆచి తూచి మాట్లాడు దైవము నీవెంటేరా

శ్రీనరహరి నీ వెన్నుదన్నురా

నమ్ముకో గమ్యాన్ని చేరుకో

పుట్టుగుడ్డి తనాన్ని నయము చేయవచ్చురా

అహంకారముతో కళ్ళుపొరలు గమ్మినతనాన్ని

నయము చేయలేమురా

మంచివాడికే చెడ్డవాడంటుందీ లోకంరా

నటనచేసేవాడికే జేజేలు పలుకునురా యీ లోకం

అన్నిటికి ఆ దైవమే సమాదానమిచ్చురా

నమ్ముకో గమ్యాన్ని చేరుకో

ప్రతి శనివారము మరియు స్వాతి నక్షత్రము రోజు శ్రీనరసింహ సగుణమంజరి పారాయణము చేయండి.

ప్రతి స్వాతికి రవ్వలకొండ శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి స్వాతి మనోభీష్ట పూజ ఆచరించండి.

సమర్పణ: బాలిశెట్టి నరసింహామూర్తి,ఆలయ కార్యనిర్వాహకులు&అర్చకులు 9951773665

# సమస్తము ఆయనేనురా

కాలువ గట్టున కొండవుందిరా
కొండమీద గుడి వుందిరా
గుడిలోన నరహరి మూర్తిరా
కొండపైకి వచ్చావా తిరిగి వెళ్ళవురా

భక్తుల కోర్కెలు తీర్చె కల్పతరువు
వరాలజల్లు కురుపించే శ్రీహరి అవతారం
భోగభాగ్యల పంట పండించ వచ్చాడురా
సిరిసంపదలు నీ ఇంట నింపేనురా

ఎక్కడెక్కడో తిరగుకురా
రవ్వలకొండ నరహరిని వీడకురా
రెక్కలు కట్టుకుని రివ్వున వాలునురా
నిన్ను చుట్టిన సమస్యలు ప్రాలద్రోలేనురా

అనంత పద్మనాభుడాయనేనురా
తిరుమలగిరి వెంకన్నాయనేనురా
పట్టిన వారికి కొంగు బంగారమాయనేనురా
సమస్తము ఆయనేనురా

# శత్రుక్షయ సూర్యమంత్రం

మహాండావిర్భావం బ్రహ్మముఖితం ఓంకార జననం

త్రిగుణ స్థితిం-వేదం పరమ తేజం ఆదిత్యమయం

పరమాత్మ జ్ఞానశక్తి వీక్షణం-మహాజ్యోతి ఉద్భవం

మహాతేజో నివహం -సకల సురానీకం సూర్యం

అధర్వణ వేదాంతార్గతం ఆయుర్వేద ఆధారభూతం

చంద్రకిరణ కాంతి ప్రసాదితం- సంతాన ప్రదాత దివాకరం

మహోగ్ర కిరణాంశ- చరా చరప్రాణా! భాస్కరం

సమస్త జీవరాశి ప్రాణదాతం కర్మసాక్షి చండకిరణం

శత్రుక్షయ సూర్యమంత్రం- ఆయురారోగ్య ఐశ్వర్య ప్రాప్తం

నిత్య పఠనం - నివారణం సర్వగ్రహ పీడనం

మనోవ్యాధి నివారణం - రవ్వలకొండ స్వామి అర్చనం

సర్వశుభం- శ్రీ నృసింహ సూర్యగ్రహ విశిష్టా మణిపూసం

## మనోవికాస చంద్ర మంత్రం

**మాతృప్రీతిం బుద్ధి మతిం జలాధిపతిం చంద్రనాథం**

**వనితా ముఖసౌందర్యరాజం సుఖసౌఖ్య బలాధిపతిం**

**చంద్రభ్రమణం ఆటుపోటు సంభవకారణ భూతం**

**పంచగవ్య స్నానం చంద్రగ్రహ దోష నివారణం**

**ధాన్యదానం దుర్గాఉపాసం చంద్రారాధనం నివారణం**

**గ్రహదోషం**

**గజముక్తా ముత్యమాలాధారణం- సకలభోగభాగ్యం సంభవం**

**గ్రహణసమయే నృసింహ మంత్రజపం సర్వశుభఫలప్రదాయం**

**నరసింహ స్వామి దర్శనం మానసికవ్యాది నివారణం**

**సోమవారం సగుణమంజరి పారాయణం-సఫలం మనోభీష్టం**

**నిత్య పఠనం - నివారణం సర్వగ్రహ పీడనం**

**మనోవ్యాధి నివారణం - రవ్వలకొండ స్వామి అర్చనం**

**సర్వశుభం- శ్రీ నృసింహ్ చంద్రగ్రహ విశిష్టా మణిపూసం**

# కుజదోష (అంగారక) మంత్రం

ఉగ్రస్వభావం అధిపతిం కూమారస్వామిం

అంగారక ప్రభావితం అధికం బంధుప్రీతిం

సోదర చిహ్నం కుజం  ప్రభావేనా ఆవేశం అదికం

ఆయుధం శూలం రూపం మంగళప్రదం భూధేవి పుత్రం

దక్షిణదిశ గ్రహాధిపతిం అరుణ వస్త్రధారణం

ఉష్ణ-అశ్రుముఖ-వ్యాల-రుధిరాననం

తమోగుణ దక్షిణాముఖా మంగళదేవా నమామి

నరసింహ మనోభీష్ట పూజాం కుజదోష నివారణం

నారాయణ పుత్రం అంగారకం నమామి

నిత్య పఠనం - నివారణం సర్వగ్రహ పీడనం

మనోవ్యాధి నివారణం - రవ్వలకొండ స్వామి అర్చనం

సర్వశుభం- శ్రీ నృసింహా చంద్రగ్రహ విశిష్టా మణిపూసం

# భూతత్వ-శుభకర బుధ గ్రహ మంత్రం

తారా చంద్రా ప్రేమాంకుర పుత్రం బుధం

స్వభావేనా శుభకరం, తత్వం భూతత్వం

బ్రహ్మ వరసేనా గ్రహదేవం అదిదేవం విష్ణుం

అభిషేక ఆచరణం సర్వపాపహరణం

సూర్యమిత్రం శుక్రమిత్రం నమామి బుధం

ప్రీతిపాత్రం నృసింహాభిషేకం లభయతే శుభం

బుధవారే నరసింహస్వామీ ధర్శనం సర్వారీష్టం నివారణం

ఆశ్లేష, మూల, రేవతి నక్షత్రాధిపతిం బుధం నమామి

నిత్య పఠనం - నివారణం సర్వగ్రహ పీడనం

మనోవ్యాధి నివారణం - రవ్వలకొండ స్వామి అర్చనం

సర్వశుభం- శ్రీ నృసింహా బుధగ్రహ విశిష్టా మణిప్రాసం

# జ్ఞాన స్వరూప గురు గ్రహ మంత్రం

బృహస్పతి నామాం సర్వ దేవానాం గురుదేవం

స్థూలకాయం పీతవర్ణం అంగీరసపుత్రం గురువుం

వాచస్పతిం దేవేజ్యునామా ఆంగీరసం జీవం

సూర్యమిత్రం కుజమిత్రం గురుదేవం నమామి

జ్ఞానస్వరూపం బ్రహ్మ అధిదేవం శుభగురువుం

శనిం  శుక్రం సమగ్రహం శత్రుం బుధదేవం

సమస్తజ్ఞానార్జితం శుభనామాం గురుదేవం నమామి

గ్రహ పీడన నివారణం నరసింహసేవనం సర్వశుభం

నిత్య పఠనం - నివారణం సర్వగ్రహ పీడనం

మనోవ్యాధి నివారణం - రవ్వలకొండ స్వామి అర్చనం

సర్వశుభం- శ్రీ నృసింహ్ గురుగ్రహ విశిష్టా మణిపూసం